ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 27.09.2024 | సంపుటి : 11 | సంచిక : 77 | పేజీలు : 12 | వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# భాజపా బీసీ అస్త్రం!!



## అధికారంలోకి రావాలనే ఎత్తులతో బీసీ బాణంగా ఆర్ కృష్ణయ్య

- నాలుగేళ్లు ఉండగానే రాజ్యసభకు రాజీనామా వెనుక సారాంశమిదే..?
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కసరత్తు
- బీసీ వర్గాలను మచ్చిక చేసుకునేలా బీజేపీ మంత్రాంగం
- బీఆర్ఎస్‌కు దీటుగా ప్రత్యామ్నాయమయ్యేందుకు 'కాషాయ' పావులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఏ నినాదమూ లేకుండా తెలంగాణలో చతికిలపడ్డ భాజపాకు కొత్త నినాదం అవసరమైంది. తెలంగాణ నినాదంతో అధికారంలోకొచ్చిన కేసీఆర్ పంథానే అవలంబించాలని భాజపా భావిస్తోంది. కొత్త ఉద్యమాలకు వెనుదన్ను అందించే తెలంగాణ ప్రాంతం గతంలో నక్సల్బైట్, సాయుధ పోరాట ఉద్యమాలకు ఊపిరులూదింది. అదే తరహాలో నాలుగేళ్లు రాజ్యసభ మిగిలుండగానే కృష్ణయ్యతో ముందస్తు రాజీనామా చేయించి బీసీల నినాదాన్ని తెరపైకి తెచ్చింది. ఈ నేప థ్యంలో బీసీలను ఏకంచేసి అధికారంలోకి రావాలనే కొత్త ఎత్తులు వేస్తున్నట్టు రాజకీయవర్గాల్లోనూ చర్చ జోరందుకోవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిగా మారింది.

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో గెలుపొందినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ దీటుగా బీజేపీ ప్రత్యామ్నాయం కాలేదని ఆ పార్టీ వర్గాలే భావిస్తున్నాయి. ఏవో కొత్త నినాదాలు, కొత్త ఆకర్షణ లేకుండా ఓటర్లను ఆకర్షించడం సాధ్యం కాదని బీజేపీ బలంగా నమ్ముతోంది. ఎలాగూ బ్రాహ్మణ్ బనియా సామాజిక వర్గ ఓటర్లను సొంతం చేసుకున్న బీజేపీ.. రెడ్డి, వెల్మ, అగ్రవర్ణాల ఓటర్లను మాత్రం ఏమాత్రం ఆకట్టుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బీసీ వర్గాల్లో మున్నూరుకాపు నుంచి ఇద్దరు ఎంపీలు బండి సంజయ్ కరీంనగర్ నుంచి, అరవింద్ నిజామాబాద్ స్థానం నుంచి ఉండగా.. అందులో బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో ఉన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల ఎంపీగా గెలుపొందారు. అయితే, మైనార్టీ ఓటర్లపై పూర్తిగా ఆశలు వదులుకున్న బీజేపీకి ఏదొక బలమైన సామాజికవర్గం మద్దతు దొరికితే తప్ప తెలంగాణలో బలపడే అవకాశమే లేదు. ఈ క్రమంలో బీసీ అస్త్రాన్ని ప్రయోగించాలనే వ్యూహంతో బీసీ ఉద్యమంతో సుదీర్ఘ కాల అనుబంధం ఉన్న ఆర్ కృష్ణయ్యను బాణంగా మలుచుకోవాలని సరికొత్త ఎత్తుగడకు తెరలేపినట్టు స్పష్టమవుతోంది.

**అనుకూలాంశం :**
ఏడు పదుల వయసులో ఉన్న కృష్ణయ్య యాభై ఏండ్లుగా బీసీ ఉద్యమంలో ఉన్నారు. రాష్ట్రంలో రిజర్వేషన్ అనుకూల ఉద్యమ సమయంలో బీసీ ఉద్యమానికి ఐకాన్‌గా ఆర్ కృష్ణయ్య ఉన్నాడనేది అతిశయోక్తి కాదు. విపి సింగ్ హయాంలో బీసీ రిజర్వేషన్ పెంపుదలకు మండల్ కమిషన్‌కు అనుకూలంగా ఉద్యమించారు. అప్పుడు విద్యార్థి లోకం రెండు పాయలుగా చీలింది. నవ సంఘర్షణ సమితి పేరుతో రిజర్వేషన్ వ్యతిరేకులు, సమ సంఘర్షణ పేర రిజర్వేషన్ అనుకూలురు ఉద్యమించారు. నాడు ఆర్ కృష్ణయ్య నాయకత్వం వహించారు. చట్టసభల్లోనూ బీసీ రిజర్వేషన్ అంశంపైనా అడపాదడపా మాట్లాడుతూనే ఉండటం ఆయనకు సానుకూలాంశం.

**ప్రతికూల అంశాలు :**
విద్యార్థి రిజర్వేషన్ ఉద్యమం తర్వాత నిర్దిష్టంగా ఏ ఉద్యమానికీ ఆర్ కృష్ణయ్య నాయకత్వం వహించిన చరిత్ర లేదు. గత చరిత్ర మినహా వర్తమాన రాజకీయాల్లో ఆయన పాత్ర అంతంత మాత్రమే. కీలకాంశంగా చూసినప్పుడు తెలంగాణ భావోద్వేగాల సమయంలో తెలంగాణ వ్యతిరేకిగా ముద్రవేసుకున్నారు. 2006 కరీంనగర్ ఉప ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాలని బహిరంగ సభల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏజెంటుగా మాట్లాడారు. దీంతో తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంగా మారింది. అప్పటి ప్రముఖ దినపత్రికలో ఆర్ కృష్ణయ్య బాడుగ నేత అంటూ ప్రచురించిన వార్త సంచలనంగా మారి వివాదాస్పదమైంది. ఇది ఆయనకు అత్యంత ప్రతికూలాంశం.



## మూసీ పరీవాహకంలో
# అధికారుల సర్వే
### అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం

- ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక
- ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు

**హైదరాబాద్,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసా నగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరీవాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు

మిగతా 2లో..



## అధికారులు తప్పచేస్తే
# 'కాళేశ్వరం' గతే..!

- నాణ్యత విషయంలో రాజీపడరాదు
- 700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు
- ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
- గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ

మిగతా 2లో..

## నెల రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు
### సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు'అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

# ఉపాధి కల్పన రంగాన్ని ధ్వంసం చేసిన మోడీ

- హర్యానాలో క్లీన్‌స్వీప్ చేస్తాం..
- ఎన్నికల ప్రచారం రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



**ఛండీగఢ్,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధాని మోదీ పక్కా ప్రణాళిక ప్రకారం ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. దేశంలో ఉద్యోగాల కొరతకు మోదీ కారణం కాదా? అని ప్రశ్నించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చండీగఢ్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ ప్రజలను విభజించి పాలిస్తున్నారనీ, ఒకరిని చూసి మరొకరు అసహ్యించుకునేలా తయారు చేశారని మండిపడ్డారు. హరియాణాలో భాజపా కుప్పకూలడం ఖాయమని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తుపాను రాబోతోంది. అందులో భాజపా కొట్టుకుపోవడం పక్కా. రాష్టాన్ని ఆ పార్టీ సర్వనాశనం

# రిజర్వేషన్ల రద్దు భాజపా లక్ష్యం
### మాజీ మంత్రి పి.చిదంబరం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసేందుకు కాషాయ పార్టీ వెనకాడదని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిందంబరం వ్యాఖ్యానించారు. ఎప్పటికైనా బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, కేంద్రంలో భాజపా సర్కార్‌పై .చిందంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని.. భాజపా మూడో సారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై అడిగిన ప్రశ్నకు చిదంబరం స్పందించారు. రాజ్యాంగాన్ని భాజపా కచ్చితంగా సవరిస్తుంది. అందుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించారు. డిజిటల్ లావాదేవీలు భారత్ సాధించిన పురోగతిని ఉద్దేశిస్తూ మోదీ సర్కార్‌ను చిదంబరం అభినందించారు. నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయి. ఇది అభినందించదగిన విషయం. అయితే.. జర్మనీ, యూరప్‌లలో పూర్తిగా నగదురహిత సమాజం ఏర్పడ లేదు. ఇక్కడ కూడా అంతే. పెద్దనోట్ల రద్దు ప్రకటన నాటికి చెలామణిలో ఉన్న నగదు రూ.16-17 లక్షల కోట్లు. నేడు అది రూ. 34 లక్షల కోట్లకు చేరింది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో డిజిటల్ పేమెంట్‌కు బదులు.. ప్రజలు నగదు కోరుకుంటున్నారు. దాన్ని వారినుంచి దూరం చేయలేం అని పేర్కొన్నారు.



## ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడితే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు : కేటీఆర్

# నదిలో మునిగి 43 మంది మృతి
### బీహార్‌లో లోకల్ పండగలో విషాదం



**పాట్నా,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** బీహార్‌లో జీవితపుత్రిక పండగ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పవిత్ర స్నానాల పేరుతో నదులు, చెరువుల్లో మునిగి 43 మంది మృతి చెందారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. మృతుల్లో 37 మంది చిన్నారులు ఉన్నారు. ఈ సంఘటనలు బుధవారం 15 జిల్లాల్లో జరిగాయి. ఇప్పటివరకు మొత్తం 43 మృతదేహాలను వెలికి తీయగలిగామని, ఇంకా గాలింపు జరుగుతోందని డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం వెల్లడించింది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల వంతున ఎక్స్‌గ్రే షియో ప్రకటించారు. అప్పుడే ఎని మిది కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ జరిగింది. తూర్పు, పశ్చిమ చంపారన్, నలందా, ఔరంగాబాద్, కైమూరు, బక్సర్, సివాన్, రోహతాస్, సరన్, పాట్నా, వైశాలి, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, గోపాల్ గంజ్, అర్వాల్ జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి.

# గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. బిల్కిస్ బానో కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీర్పు నుంచి తొలగించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో దోషులుగా తేలిన 11 మంది దోషుల శిక్షాకాలం ముగియకముందే దానిని మాఫీచేసి (రెమిషన్ ఇచ్చి) వారిని గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని తప్పుబడుతూ సుప్రీం కోర్టు గతేడాది కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వం దోషులతో కుమ్మక్కైనట్లుందని వ్యాఖ్యానించింది. తీర్పులో ఈ వ్యాఖ్యలను తొలగించాలంటూ గుజరాత్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రభుత్వతీరును మరోసారి ఎండగడుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల దారుణ హత్య కేసులో 11 మంది దోషుల విడుదల చెల్లదంటూ జనవరిలో సుప్రీం తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, రెండు వారాల్లోగా దోషులను మళ్లీ జైల్లో పెట్టాలని ఆదేశించింది. " లేని అధికారాన్ని గుజరాత్ ప్రభుత్వం వాడుకుంది. అది చట్ట ఉల్లంఘనే. ఆ ప్రాతిపదికన చూసినా రెమిషన్ ఉత్తర్వుల్ని కొట్టివేయాల్సిందే. సుప్రీంకోర్టు తీర్పును ఉపయోగించుకుని, చట్టాన్ని ధిక్కరించి, దోషులకు శిక్ష తగ్గించారని చెప్పడానికి ఇదో తిరుగులేని ఉదాహరణ. విచక్షణాధికారాన్ని గుజరాత్ దుర్వినియోగం చేసింది" అని అప్పట్లో సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

## 21 మంది విద్యార్థులపై లైంగిక దాడి
### హాస్టల్ వార్డెన్‌కు మరణ శిక్ష విధింపు
2
## కేటీఆర్‌కు లీగల్ నోటీసులు
### అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలు

# ప్రధాని పుణె పర్యటన రద్దు

- ముంబైకి రెడ్ అలర్ట్
- మహారాష్ట్రలో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం



**ముంబై,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** మహారాష్ట్రలో వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ముంబయి సహా పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైన వేళ శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో ప్రధాని మోడి పుణె పర్యటన రద్దయింది. ఇప్పటికే మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ఇచ్చింది. ప్రధాని ఈ రోజు పూణెళికు చేరుకుని అక్కడ రూ. 22 వేల 900 కోట్ల విలువైన పథకాలను ప్రారంభించి, శంకుస్థాపన చేయాల్సింది. దీంతో పాటు పుణె వాసులకు మెట్రో సర్వీస్

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, సెప్టెంబర్26 (జనంసాక్షి) : హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులైతే నీకు ఓటేశారు.. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కొంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం.. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూ దందాలను తప్పకుండా బయటపెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 5న పిఎం కిసాన్ నిధుల విడుదల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. పీఎం కిసాన్ 18వ విడత నిధులను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు గురు వారం ప్రకటి ంచింది. ఈ పథకం ద్వారా కేంద్రం ఏటా ఒక్కో రైతుకు రూ. 6 వేల చొప్పున సాయమంది స్తోంది. 2018 డిసెంబర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించింది. డీబీటీ ద్వారా డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమవుతున్నాయి. ప్రతి నాలుగు నెలలకొకసారి రూ. 2 వేలచొప్పున మూడు వాయిదాలలో డబ్బు ఇస్తున్నారు. పీఎం కిసాన్ యోజన 16వ విడతలో 93 మిలియన్ల మంది రైతులు ఒక్కొక్కరు రూ.2 వేల వరకు లబ్దిపొందారు. పీఎం కిసాన్‌కు అర్హత పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అంటున్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ 3 నెలలు పొడిగింపు

**హైదరాబాద్,సెప్టెంబర్26(జనంసాక్షి) :** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.



ఏఈఈలకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## అధికారులు తప్పచేస్తే 'కాళ్వేశ్వరం' గతే..!

ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

## ఉపాధి కల్పన రంగాన్ని ధ్వంసం చేసిన మోడీ

చేసింది. అందుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఉంటున్న హరియాణా వాసులను కలిశాను. డల్లాస్, టెక్సాస్‌లో ఒక్కో గదిలో 15 నుంచి 20 మంది ఉన్నారు. ఇక్కడికెలా వచ్చారని అడిగితే.. హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు. ఎలాగైన బతుకుసాగించాలన్న ఉద్దేశంతో ప్రమాదకర స్థితిలో కజకిస్థాన్, తుర్కియే, దక్షిణ అమెరికా దేశాలు దాటి వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కొందరు తమ వ్యవసాయ భూమిని విక్రయించి, ఆ డబ్బులతో అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉంటే యువతకు ఇలాంటి గతి పట్టేదా? ప్రజల తలరాతలు మారాంటే.. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ అన్నారు.

## ప్రధాని పుణె పర్యటన రద్దు

ప్రారంభం కావల్సి ఉంది. స్వర్‌గేట్‌ను డిస్టిక్ట్ కోర్ట్‌ను కలిపే భూగర్భ మెట్రోను ప్రధాని మోడి ప్రారంభించాలని ప్లాన్ చేసుకున్నారు. దీంతో పాటు భిడే వాడాలో మరిన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించాల్సి ఉంది. పీఎం మోడీ పర్యటన కోసం, పూణెలి పరిపాలన నుండి ఒక ఉత్తర్వు జారీ చేయబడింది. నది వైపు ప్రాంతం, భిడే వంతెనను పార్కింగ్ కోసం సేకరించారు. దీని కారణంగా ప్రజలు భారీ ట్రాఫిక్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పుణెలో ప్రధానమంత్రి మోడీ పర్యటన రద్దయింది. ఇకపోతే ముంబైలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వానతో ముంబై అతలాకుతలం అయ్యింది. బుధవారం నుంచి గురువారం తెల్లవారుజాము వరకు వర్షం దంచికొట్టింది. ఈ నేపథ్యంలో గురువారం పుణె, ముంబైలోని విద్యాసంస్థలకు సెలవు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ముంబైలోని పలు లోతట్టు ప్రాంతాలను భారీ వరదలు ముంచెత్తాయి. రోడ్లు రహదారులు జలయమయ్యాయి. దీంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.
భారీ వర్షాల కారణంగా ముంబ్రా బైపాస్ వద్ద రాత్రి 11.30 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్‌కు జామ్ అయ్యింది. అగ్నిమాపక అధికారి స్వప్నిల్ సర్నోబత్ మాట్లాడుతూ.. దాదాపు 3 గంటలపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని, ఈ సమయంలో ట్రాఫిక్ విభాగం కూడా ట్రాఫిక్‌ను ఒకవైపు నుంచి నియంత్రించిందని, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని.. రోడ్డుపై రాళ్లను జేసీబీతో తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేసినట్లు తెలిపారు. ఇక, పలు చోట్ల రైలు పట్టాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో సబర్బన్ రైళ్లను నిలిపివేశారు. అలాగే, పలు విమానాల దారి మళ్లించారు. రానున్న మరికొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముంబైకి ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

## మూసీ పరివాహకంలో అధికారుల సర్వే

చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఆపరేషన్ మూసీ పనులు జోరందుకున్నాయి. మూసీ ప్రక్షాళనపై రాష్ట్ర సర్కార్ స్పీడ్ పెంచింది. మూసీ వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించిన వెంటనే సుందరీకరణ పనులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా మూసీ నిర్వాసితుల గుర్తింపు కోసం సర్వే కొనసాగుతోంది. పునరావాసం తర్వాతే ఇళ్ళు కూల్చివేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నదిని ఆక్రమణ నుంచి విడిపించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. మూసి రివర్ బెడ్‌లో 2,166 ఇళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే అత్యధికంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. మరోవైపు మూసీ నివాసితుల ప్రాంతాల్లో ఉదయం నుంచి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మూసీ బాధితుల వివరాలు సేకరించడానికి అధికారులు రంగంలోకి దిగగా.. నివాసులు అడ్డుకుంటున్నారు. గురువారం ఉదయం మూసీ రివర్ బెడ్‌లో 25 ప్రత్యేక సర్వే బృందాలు చేరుకున్నాయి. ఒక్కో టీమ్‌లో తహసీల్దార్‌తో పాటు ఐదుగురు ఆఫీసర్లు ఉన్నారు. రివర్ బెడ్‌లో మొత్తం 2,166 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. బఫర్ జోన్‌లో నిర్మాణాలకు ఇళ్ళతో పాటు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే పలు ప్రాంతాల్లో సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. దీంతో మూసీ నివాసితుల సర్వే అధికారులకు సవాల్‌గా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను అధికారులు మార్క్ చేస్తున్నారు. మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.

# కేటీఆర్‌కు లీగల్ నోటీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయనకు లీగల్ నోటీసులు అందాయి. తెలంగాణ ప్రభుత్వం శోధ కంపెనీకి ఇచ్చిన అమృత్ పథకం టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సుజన్ రెడ్డి ఈ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు. తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత కొంత కాలంగా.. తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ వెంటనే విచారణ చేపట్టి.. నిజాలను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధీనంలో ఉన్న పురపాలక శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారనేది ఆయన ప్రధాన ఆరోపణ. రేవంత్ కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కేటాయించారని కేటీఆర్ అన్నారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8 వేల 888 కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేతలతో పాటు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండించారు. ఈ అంశంపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, సృజన్... రేవంత్ రెడ్డికి సొంత బావమరిది కాదని, తనకు అల్లుడని చెప్పారు. సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదని వివరించారు.

# 21 మంది విద్యార్థులపై లైంగిక దాడి

**గువాహటి,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్నాళ్లక్రితం వెలుగు చూసిన అత్యాచార కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. దాదాపు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణ శిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల వ్యవహారం 2022లో వెలుగు చూసింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఓ తండ్రి ఫిర్యాదు చేశారు. మరికొందరు బాధితులు కూడా ఇటువంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై అతడు లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. బాధితుల్లో ఆరుగురు బాలురు (ఆరేళ్ల నుంచి 14ఏళ్ల వయసున్న) కూడా ఉన్నట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది జులైలో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కీలక విషయాలు వెల్లడయ్యాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు. ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధితులు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని తేలింది. వార్డెన్ ఆగడాల గురించి ఓ మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ.. పై అధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడైంది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా.. మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది.

# సిరిసిల్లలో అవినీతిని బయటపెడతాం

- బతుకమ్మ చీరలకు రూ.197 కోట్లు బకాయిలు
- కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల,సెప్టెంబర్26 (జనంసాక్షి)**
తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నలకు తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీ పై కోపంతో ఏ పథకాలు ఆపడం లేదు, నేతన్నలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాల్లో జరిగిన అవకతవకలన్ని త్వరలోనే బయటకు తీస్తాం.. నువ్వు సమాధానం చెప్పాల్సి ఉంటుందని అన్నారు. నేతన్నలకి బకాయిలు పెట్టిన మీరు వారికి సారీ చెప్పాల్సింది పోయి.. నేతన్నలపై ఇంకా రాజకీయం చేస్తావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయి.. నేతన్నల పై మొసలి కన్నీరు కారుస్తున్నాడని విమర్శించారు. బతుకమ్మ చీరాలను సూరత్ నుండి తెప్పించి కోట్లు సంపాదించి ఎవరు..? బతుకమ్మ చీరలకు రూ.197 కోట్లు బకాయిలు పెట్టింది నీవు కదా అని నిలదీశారు. బతుకమ్మ చీరలపై ఇంకా రాజకీయం చేస్తావా అన్ని ÷ర్ అయ్యారు. సీఎం రేవంత్ మొగోడు కాబట్టే మిమ్మల్ని గద్దె దించాడని.. ఇకనైనా దురాంకారం, పొగరు మాటలు బంద్ చేయ్ చేయాలని కేటీఆర్‌కు సూచించారు. బీఆర్ఎస్‌లో మిగిలేది నలుగురేనని.. పదేళ్ల ఆ పార్టీకి అధికారం కలేనని అన్నారు. లోక సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలువలేదు.. మళ్ళీ ఉపఎన్నికలు అంటున్నావ్, బై ఎలక్షన్స్ వస్తే బీఆర్ఎస్ నామారూపాలు లేకుండా పోతుందని విరుచుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ స్కీమ్?లు అన్నీ స్కాం లేనని విమర్శలు గుప్పించారు. తెలంగాణను రూ.7లక్షల కోట్ల అప్పుల పాలు చేసిపోయిన.. మేము ప్రజా పాలన చేస్తున్నామని పేర్కొన్నారు. హైడ్రాతో ప్రజల సంపాదన కాపాడే ప్రయత్నం చేస్తున్నామని.. కబ్జాలకు గురైన నాళాలు, చెరువులు కాపాడుతున్నామని స్పష్టం చేశారు.

## చెరువులో విలాస భవనం

### బాబులతో కూల్చేత

**సంగారెడ్డి,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర గ్రామం కుతుబ్‌శాయి పేట్ గ్రామంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని గుర్తించారు. కొందరు వ్యక్తులు చెరువులోనే బహుళ అంతస్తుల భవనం కట్టడంతో చర్యలు తీసుకున్నారు. బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు. ఈక్రమంలో బాంబులు పేలి శిథిలాలు ఎగిరిపడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి 12 సంవత్సరాల క్రితం మల్కాపురం పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ భవనాన్ని నిర్మించారు. నీళ్లలో అడుగుపెట్టకుండా లోనికి వెళ్లడానికి కొంత దూరం నుంచే మెట్లు కట్టారు. యజమాని కుటుంబ సభ్యులు వారాంతాల్లో వచ్చి ఇక్కడ సేదతీరుతూ ఉండేవారు.


# సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి

- వాకింగ్ చేస్తూ. కిందపడి హఠాన్మరణం
- సంతాపం తెలిపిని ఇరు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

**హైదరాబాద్,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** సీనియర్ జర్నలిస్ట్,ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతి చెందారు. గురువారం ఉద యం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆదినారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుమారు 25 ఏళ్లుగా ఈటీవీలో ఆయన పనిచేస్తున్నారు.ఆదినారాయణ మృతిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. ఆదినారాయణ అకాల మరణం దిగ్భ్రాంతి కలిగించిం దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదినారాయణ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ మృతిపట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కష్టపడి పనిచేశారన్నారు. నిజాయతీ పరుడైన జర్నలిస్ట్‌గా సమాజంలో మార్పునకు ఎల్లప్పుడూ కృషి చేశారని కొనియాడారు. ఆదినారాయణ కుటుంబసభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో అనుభవం కలిగిన జర్నలిస్ట్ ఆదినారాయణ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఈటీవీ తెలంగాణ బ్యూరో చీఫ్ బాధ్యతల్లో ఉన్న ఆయనకు వర్తమాన రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎంతో అవగాహన ఉందని కొనియాడారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన కోలుకుంటారని ఆశించానని.. ఇంతలో మరణవార్త వినాల్సి వచ్చిందన్నారు. ఆదినారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బాధాతప్త హృదయంతో ఆయనకు నివాళు లర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా ఈటీవీలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నిబద్ధత గల జర్నలిస్ట్‌ను కోల్పోయాం. ఆదినారాయణ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని లోకేశ్ పేర్కొన్నారు. బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆదినారాయణ మఅతి పట్ల మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సంతాపం తెలిపారు. చిన్న వయస్సులోనే ఆయన మరణించడం చాలా బాధాకరమని కేటీఆర్ అన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధించిందని హరీశ్ రావు తెలిపారు. ఆదినారాయణ మరణం పట్ల మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిగ్భాంతి వ్యక్తం చేశారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రసాభాస

**దుబ్బాక,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా దుబ్బాకలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్ర మానికి మంత్రి కొండా సురేఖ, భాజ పా ఎంపీ రఘునందన్‌రావు, భారాస ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డితో పాటు నియో జకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. మంత్రి




తో పాటు శ్రీనివాస్‌రెడ్డి వేదికపైకి వెళ్లారు. ఆయన వేదికపై ఉండొద్దని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రొటోకాల్ పాటించాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్, భారాస కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. రసాభాస మధ్యే మంత్రి కొండా సురేఖ చెక్కులను పంపిణీ చేశారు.



## చాకలి ఐలమ్మకు సిఎం ఘన నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు రాష్ట్రం యావత్తూ ఘనంగా నివాళి అర్పించింది. పార్టీలకు అతీతంగా పలువురు ఆమెను స్మరించుకున్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆమె చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాటాన్ని స్మరించుకున్నారు.

## దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

### పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

## పరుగులు పెడుతున్న బంగారం ధరలు

### రూ.78 వేల మార్కును చేరుకున్న రేటు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్26 (జనంసాక్షి) :** దేశీయంగా పసిడి ధర మళ్లీ పరుగుల పెడుతోంది. సామాన్యులకు అందనంతగా ధరలు ఆకాశాన్ఇన తాకుతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి (24 క్యారెట్లు) ధర గురువారం మరో రూ.400 పెరిగి రూ.78 వేల మార్కును చేరుకుంది. అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ నెలకొనడం, దేశీయంగానూ వర్తకుల నుంచి కొనుగోళ్లు కొనసాగుతుండడం పసిడి ధరలకు రెక్కలు రావడానికి కారణాలుగా మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. బుధవారం రూ.77,850 వద్ద ముగిసిన బంగారం ఇవాళ మరో రూ.400 పెరిగి తాజా గరిష్ఠమైన రూ.78,250 మార్కును దాటినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరోవైపు వెండికీ పసిడితో సమానంగా డిమాండ్ కొనసాగుతోంది. కిలో వెండి తాజాగా మరో వెయ్యి రూపాయలు పెరిగి రూ.94వేల మార్కు చేరుకోవడం గమనార్హం. అంతర్జాతీయ కమొడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ఔన్సు 2701 డాలర్లు పలుకుతోంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లూ వడ్డీ రేట్లు పెంచుకుంటూ వచ్చిన కేంద్ర బ్యాంకులు... ఇప్పుడు వృద్ధికి ఊతం ఇచ్చేందుకు వడ్డీ రేట్లను తగ్గించేందుకు ముందుకొస్తున్నాయి.

# ప్రత్యామ్నాయం, పునరావాసం తర్వాతనే ఇండ్లు కూల్చాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఎలాంటి ప్రత్యామ్నాయం, పునరావాసం కల్పించకుండానే హైదరాబాదు మూసీ నది పరిసర ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న పేదల ఇండ్లు, గుడిసెలను హైడ్రా అధికారులు వెంటనే తొలగించేందుకు పూనుకోవడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. ముందుగా పునరావాసం కల్పించిన తర్వాతనే ఇండ్లను కూల్చే పనిని చేపట్టాలని, మూసీ అభివృద్ధి పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో హైదరాబాదులోని చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎఫ్‌టిఎల్ జోన్‌లో దశాబ్దాలుగా వున్న 2వేలకు పైగా పేదల ఇండ్లు కూల్చడానికి హైడ్రా ప్రస్తుతం సర్వే చేసి మార్కింగ్ చేస్తున్నదని, ఈ పేదలంతా కూలీ పని, చిన్నచిన్న షాపుల్లో ఇతర పనులు చేసుకుంటున్న పేద బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలే ఎక్కువగా వున్నాయి. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల గుడిసెలు వేసుకున్న వారు కొందరైతే, స్థలాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు చేసుకుని, ఇంటి నిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ తీసుకుని ఇండ్లు కట్టుకున్నవారు కొందరున్నారని, అందువల్ల వీరు నివాసం వుంటున్న సమీప ప్రాంతాల్లో ఇండ్లను కేటాయించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం వీరికి హైదరాబాదు నగర శివార్లలో డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వడం వల్ల రోజువారీ పనిచేసుకుంటున్న పేదలు వెళ్లడం ఆచరణలో సాధ్యం కాదని, ప్రత్యామ్నాయం కల్పించకుండా ఇండ్ల తొలగింపునకు పూనుకోరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నలగొండ బ్యూరో, సెప్టెంబర్ 26, (జనంసాక్షి) :** రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర ని రోడ్డు భవనాలు సినిమాట్రోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని తమ కెరీర్లను నిర్మించుకోవాలని అన్నారు.గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీర్లకు శాఖపరమైన అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న 5 రోజుల ఒరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించిన మంత్రి నూతన ఇంజనీర్లకు మార్గనిర్దేశనం చేశారు.గత పదేండ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులు పడ్డట్టే.. ఆర్ అండ్ బీ శాఖ సైతం నియామకాలు జరగక, ఇంజనీర్లు లేక పనులను పర్యవేక్షించే పరిస్థితిలేక ధైన్యంగా కాలం వెల్లదీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పది మండలాలకు ఒక్క ఇంజనీర్ అందుబాటులోలేని దుర్భర పరిస్థితులను ఆర్ అండ్ బీ శాఖ చూసిందని ఆయన అన్నారు.అందుకే టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లలో ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏ ఈ ఈ లను ఫీల్డ్ లోకి పంపించేందుకే ఒరియెంటేషన్ తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో..ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకం. కొందరు పాలకులు,అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారింది. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూసాం..దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని నేను సలహా ఇస్తున్నా. విశ్వేశ్వరయ్య వంటి ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికలు ఇవ్వాల్టికి కూడా మనల్ని రక్షిస్తున్నాయనీ చెప్పారు.ఒకరోజు విశ్వేశ్వరయ్య పని నిమిత్తం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ట్రెయిన్ లో వెళుతుంటారనీ,ట్రెయిన్ కొద్దిదూరం ప్రయాణించిన తర్వాత విశ్వేశ్వరయ్య చైన్ లాగి ట్రెయిన్ ను ఆపేస్తాడు.. ట్రెయిన్ లో ఉన్న బ్రిటీషర్లంతా విశ్వేశ్వరయ్య ఎందుకు ట్రెయిన్ ఆపారో అర్థంకాక చూస్తుంటారు.. ఇంతలో ట్రెయిన్ సిబ్బంది వచ్చి..విశ్వేశ్వరయ్యను పట్టుకొని చైన్ ఎందుకు లాగారని ప్రశ్నిస్తారు.. అందుకు విశ్వేశ్వరయ్య కొద్ది దూరంలో నాకు రైలు పట్టాలు విరిగినట్లు అనుమానంగా ఉంది. ట్రెయిన్ నడుస్తున్నప్పుడు శబ్ధం మారిందని వివరిస్తారు. ట్రెయిన్ సిబ్బంది కొంత దూరం పట్టాలను పరిశీలించి నిజంగానే పట్టాలు విరిగినట్టు గుర్తించారని, అప్పుడు విశ్వేశ్వరయ్యను అందరూ అభినందిస్తారు. మీరంతా విశ్వేశ్వరయ్యలా అత్యంత శ్రద్ధతో భక్తితో విధులు నిర్వహించాలని నా సూచన అన్నారు.కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉంది.మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటన సాగుతుందనీ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందనీ. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ఆర్ ఆర్ తో పాటు,టిమ్స్ హాస్పిటల్ భవనాలు,జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయనీ పేర్కొన్నారు.మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో ఒక ఇంజనీర్ గా నా సలహా ... మీరు నిర్మించేంది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదు.. అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని కోరుకుంటున్న. అప్పుడు మాత్రమే మీరు నాణ్యమైన నిర్మాణాలను చేపడతారని నేను విశ్వసిస్తున్నాననీ పేర్కొన్నారు. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదు.. రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యగ్నంగా చూడాలని నేను కోరుకుంటున్నాననీ చెప్పారు. రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము.గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది.గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే... మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీ ని పటిష్టం చేస్తున్నాం ఉన్నారు. నేను 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.మీకు కూడా ఏదైన సమస్య ఉంటే నాకు చెప్పండి వెంటనే పరిష్కరిస్తా.మీరు, మేం అంతా ఒక కుటుంబంలా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిద్దాం. రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం..పదేండ్లు విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మిద్దాం అన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- పాత పెన్షన్ విధానం అమలు చేయాలి
- ఉద్యోగుల జీతభత్యాలను ఈ కుబేర్ ద్వారా కాకుండా జిల్లా ట్రెజరీ ద్వారా బిల్లులను చెల్లించాలి
- టి ఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం రోజు జరిగిన కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘ కార్యవర్గ సమావేశం లో పలు అంశాలను చర్చించి సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 1వ తేదీన ఉద్యోగులు జీతం ఇవ్వడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రధానమైన బాధ్యత ఉద్యోగుల మీద పెట్టి, సంక్షేమ పథకాలకు సత్ఫలితాలను కలిగించే విధంగా ఉద్యోగుల కష్టపడుతున్నారని వారు తెలిపారన్నారు. జూలై మాసంలో కురిసిన వర్షాలకు ప్రకృతి వైపరీత్యంతో అల్లాడిపోయిన నిర్వాసితులకు రాష్ట్ర సంఘం ద్వారా 130 కోట్లు ఇవ్వడంపై తెలంగాణ ఉద్యోగులందరికీ టీఎన్జీవోల సంఘం తరఫున ప్రతి ఉద్యోగికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రోజు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులకు ఉన్నటువంటి కొన్ని సమస్యలపై చర్చించామని, ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన కొన్ని సమస్యలపై చాలా మంది ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని, ఈ సమస్యలను, ఎజెండాను తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా నాయకుల ఆమోదంతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సదుద్దేశంతో కార్యవర్గ సమావేశంలో మొదలవడం జరిగిందని ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్యలతోపాటు సీపీఎస్ ను రద్దు చేసి 2024 జులై 1 నుంచి పీఆర్సీని అమలు చేయాలని టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిఎన్జివో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చాలా కాలంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సరెండర్ లీవ్, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, పిల్లల పెళ్లిలకని విత్ డ్రా చేసుకున్న జీపీఎఫ్ ఖాతాలోని డబ్బులు, ఇలా అనేక సమస్యలతో తమ డబ్బులు తమకు రాక నా నా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్య పరిష్కార నిమిత్తం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వం అడుగులేయాలన్నారు. పంచాయతీలకు సంబంధించి సమస్యలను, హెచ్డబ్ల్యులకు సంబంధించిన సమస్యలను, అగ్రికల్చర్ ఆఫీసర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. జిల్లాలోని అన్ని యూనిట్లు, డిపార్ట్మెంట్ ఫోరం సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్వసభ్య సమావేశాలు చేపట్టి ఎన్నికలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం కు కృషి చేయాలని సూచించారు. పై సమస్యలపై జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిచో కేంద్ర సంఘం ఇచ్చే పిలుపు మేరకు ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు చేపట్టి సమస్యలు పరిష్కరించుకునే దిశగా ఉద్యోగులందరం ఐక్యత చాటుతామన్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రవీందర్ రెడ్డికి కేంద్ర సంఘం నాయకులుగా భాద్యతలు స్వీకరించిన రాగి శ్రీనివాస్ కి ప్రభాకర్ రెడ్డికి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కోట రామస్వామి కి శంకర్ కి విరమణ పొందిన రాజ నరేందర్ రావు కి కిషన్ పటేల్ లకు ఘనంగా సన్మానం చేశారు. జగిత్యాల జిల్లా మామిడి రమేష్ కూతురు, గుడిసెల శ్రీనివాస్ కూతురు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా నూతనంగా రిక్రూట్మెంట్ అయిన సందర్భంగా వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు, టిఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమళ్ళ శారద, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మీంధర్ సింగ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి అంబటి నాగరాజు, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ , కార్యదర్శి లవ్ కుమార్, హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్, జమ్మికుంట అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పవన్ కుమార్, ఎల్. సబిత ఎం.సునీత శంకర్ యాదవ్, మనమీత్ సింగ్, మల్కా రాజేశ్వరరావు, జలాలుద్దీన్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీలు కులగణన కోసం ఉద్యమించాలి

- బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించి స్వతంత్రానికి పూర్వమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ పోరాటాలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు కుల గణన కోసం, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కొరకు ఉద్యమించాలని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే సమగ్ర కులగనన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని పెద్దలు బీసీల విషయం పట్ల చిత్తశుద్ధితో పనిచేయటం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో భూస్వామ్య, ఫ్యూడల్, పటేల్, విధానాలతో ఆలోచించే పార్టీ బీసీలను వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, మండల, జిల్లా పరిషత్ చైర్మన్లు కాకుండా గత పది నెలల నుండి అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచే వచ్చే నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా బీసీలకు అన్యాయం చేయాలని ఉద్దేశంతోనే కులగనన చేయట్లేదని అన్నారుకాంగ్రెస్ పార్టీకి నిజంగా వెనుకబడిన వర్గాల ప్రజలను గౌరవించాలని ఉంటే ఆ పార్టీలోని బడా బీసీ నేతలు వెంటనే రాహుల్ గాంధీ గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయి సత్వరమే రాష్ట్రంలో కులగనన జరిపి 42 శాతం లోకల్ బాడీలో మరియు చట్టసభలలో రిజర్వేషన్లు ఇచ్చే విధంగా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు లేదంటే రాబోయే రోజులలో తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి పార్టీకి సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య



**కురవి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** రాజోలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ శాఖ మహాసభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో, పేదరికం పెరిగిపోయిందని, అటెండర్ స్థాయి ఉద్యోగాలకు పీజీ చదువుకున్న నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకుంటున్నారని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం బాగా పెరిగిందని, నిత్యవసర సరుకుల ధరలు బాగా పెంచారన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు, సిపిఎం కురవి మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, షేక్ మల్సూర్,పిట్టల వెంకన్న, నల్లపు సుధాకర్, గొల్లపల్లి కృష్ణ, రాయాల మనోహర్, నాలం వెంకన్న, పోతిగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, కడియం సత్యం, మాలోత్ కిషన్ నాయక్, పార్టీ సభ్యులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎంపీ
- హాజరైన మేయర్, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు



**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం హనుమకొండ న్యూ శాయంపేట ఫంక్షన్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, ఇతర అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలుగు మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టారని పేర్కొన్నారు. మహనీయులను భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చేలా పరిచయం చేస్తూ కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, ధైర్య సాహసాలు ఎప్పటికి స్ఫూర్తిగా నిలిచిపోతాయని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు సాయుధ పోరాటం చేశారని, ఒక మహిళ అయినప్పటికీ వీరనారీగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకు వస్తున్నారని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రఖ్యాతలు పెట్టిన చరిత్ర వారిది అని అన్నారు. భూమికోసం, పేదల విముక్తి కోసం పోరాటం చేసి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని, వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని స్మరించుకోవడం, ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వారి కుటుంబానికి ఇవ్వాల్సిన గౌరవం, మహిళా విశ్వవిద్యాలయానికి పేరును పెట్టడం అభినందనీయమన్నారు.

# గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల పోలీస్ స్టేషన్లో గురువారం గంజాయి కేసులో ఎనిమిది మంది యువకులను అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం నెన్నెల మండల కేంద్రంలోని చెరువు వద్ద కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు ఎస్సై కే ప్రసాద్ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నాడని వివరించారు. వారి వద్ద తనిఖీ చేయగా 169 గ్రాముల గంజాయి లభించిందని, దాని విలువ 3750 ఉటుందన్నారు. పట్టుబడిన వారిలో బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాలకు చెందిన మహ్మద్ ముస్తఫా, నెన్నెల మండలం ఘన్పూర్ గ్రామానికి పోతరాజుల ఆకాష్, కన్నెపల్లి మండలం చర్లపల్లికి చెందిన శనిగరాపు వినోద్, బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లికి చెందిన జాడి సుందర్ ఏ నాని, సల్లూరి రమాకాంత్, నెన్నెల మండల కేంద్రానికి చెందిన దుర్గం స్వామి, పిట్ట శేఖర్, నెన్నెల మండల గుండ్ల సోమారంకు చెందిన రత్నం దేవేందర్, బెల్లంపల్లి పట్టణానికి చెందిన జమీల్ ఉన్నారని వివరించారు. వీరిలో జమీల్ పరారీలో ఉండగా మిగతా ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. వారి వద్ద నుంచి ఆరు సెల్ ఫోన్లు, మూడు స్కూటీలు, ఒక బజాజ్ సీటీ 100 బైక్ స్వాధీనం చేసుకున్నమన్నారు. గంజాయి రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి నిషేధిత మాదక ద్రవ్యాలు వాడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్, నెన్నెల ఎస్సై కే ప్రసాద్, కానిస్టేబుళ్లు చిలుక కృష్ణ, భాగాల సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గండంగా 'గాదె'వాగు

- వాగులో గూడ్స్ ఆటో బోల్తా....
- ఏజెన్సీ లో గుంతల రోడ్లు...
- మానవత్వంతో గుంతలు పూడిచిన మహిళ



**కొత్తగూడ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో కురిసిన వర్షానికి గాదె వాగు కల్వర్ట్ పై నుండి ప్రవహిస్తుండడంగా గుంత కనపడకపోవడంతో ఐరన్ లోడ్ తో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరికి స్వల్ప గాయాలు కావడంజరిగింది.నర్సంపేట పట్టణానికి ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది.మండల కేంద్రం చెందిన ఎస్.కె కాశీం మాలి ఆటోలో ఐరన్ పైపులు తీసుకొని వస్తుండగా గాదె వాగు వద్ద నీరు ప్రవహించడంతో గుంత ఏర్పడకపోవడంతో ఆటో బోల్తా పడిందని తెలిపారు.ఇలాంటి సంఘటన ఎవరికైనా రాత్రిపూట జరుగుతే ఇబ్బందిగా ఉంటుందని మానవత్వంతో భార్యభర్తలు గుంతను పూడ్చడం జరిగింది. ఈ కల్వర్టు చాలా ప్రమాదకరంగా ఉందని అధికారులు స్పందించి నిర్మించాలని కోరారు.



# కలల సాకారం కోసం డబ్బు యావలో..






**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

భారతదేశంలో పేదరికం,డబ్బు అవసరం 90 శాతం జనాభాలో తాము డబ్బున్న గొప్పోళ్ళం కాకుంటే జీవితమే వ్యర్థం, జీవితానికి అసలు అర్థమే లేదు, ఉండదు అనే విధంగా జనంలో ఒక ఆలోచన ఫిక్స్ అయిపోయేవిధంగా చేస్తున్నది.నీతి మాటలు మాట్లాడే వారిలో 99 శాతం మంది లో అయితే ఈ యావ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.నైతికత, అనైతికత, లాంటి చర్చలు అనవసరం, డబ్బు సంపాదించాలి, అంతే! అనే వాదనలో దేశంలోని 75 శాతం యువత ఉన్నారు.ఉద్యోగులు, డాక్టర్లు, న్యాయవాదులు, కార్మికులు, చిన్నోళ్లు, పెద్దోళ్ళు ఇక్కడ నో బార్, అందరి లక్ష్యం డబ్బు సంపాదించుడే! తాను బాద్షా కావాల్సిందే.

**డబ్బు సంపాదన యావలో పడి..**

ఇదే యావ!అది జూదం అయితే నేమి సట్టా అయితే నేమి సట్టా..ఇది చాలా కాలంగా కొనసాగుతున్న ఒకరకం, జూదం. దీనికి నంబర్ గేమ్ అని కూడ అనేవారు, దాదాపు 40 ఏండ్ల క్రితం నా కు సీనియర్ ఉద్యోగి ఒకరు దీని లో మొత్తం జీవితం ను నాశనం చేసుకున్నాడు. ఇప్పుడు షేర్ లు, దీనికి ప్రత్యేక యాప్ లు! మధ్యవర్థులు! ఇప్పుడు మొబైల్స్ ఉన్నాయి.డాటా తో అందులో ఒక యాప్ డౌన్ లోడ్ చేసుకుంటారు.ఫ్యూచర్ అండ్ ఆప్షన్ ట్రేడింగ్ లోకి వెళ్లి పోతారు. దీని కోసం ప్రత్యేకంగా ఇన్ఫ్లుయెన్సర్లు ఉంటారు. ఇందులో మిమ్మల్ని దింపుతారు. ఈజీ మనీ సంపాదన ఆశలు కల్పిస్తారు. తాజా సెబీ రిపోర్ట్ ప్రకారం 75 శాతం దీని వల్ల జనం మునిగారు. దివాలా తీశారు. కేవలం 30,35 వేల జీతగాండ్లే ఇందులో పాల్గొంటున్నారు. షేర్స్ కొనే వాళ్ళు ఉన్నారు. మన టైం ఎప్పటికైనా రాకపోతదా అనుకుంటూ, నష్టపోతూనే, ఇందులో ఉన్న పైసలు పెడుతూనే ఉంటారు. 2022-2024 సెబీ రిపోర్ట్ ప్రకారం ట్రేడింగ్ లో 91 శాతం,ఒక విధంగా చెప్పాలంటే పదిలో తొమ్మిది మంది నష్టంనే చవిచూసారు.

**నష్టపోయిన 73 లక్షల మంది**

73 లక్షల మంది 1,20,000 రూపాయలు ఎవరేజ్ గా నష్టపోయారు. ఏడాది కి ఐదు లక్షల ఆదాయం ఉన్నవారే ట్రేడింగ్ లో ఉన్నారు. షేర్ వంద ఉంటే 200 కు కొనడం, ఒక కాంట్రాక్టు కుదుర్చుకుని వందకు 120 ఇవ్వడం, షేర్




విలువ పెరుగక ముందే 20 రూపాయలు, ఆ మధ్యలో ఉన్న వాడికి ఫ్రీ గా వచ్చేయడం ఇదంతా ఒక జూదం మాదిరి అయిపోయింది. షేర్ ధర పెరిగే నమ్మకం తక్కువే! నిజానికి ఇందులో పెట్టుబడులు పెట్టే వారు 43 శాతం 30 సంవత్సరాల వయసు ఉన్నవారే ఉండడం విశేషం! గత 2022 నుంచి 2024 వరకు 93 శాతం నష్టమే జరిగింది. నాలుగు లక్షల మంది ఒక్కక్కరికి 28 లక్షల దాకా నష్టం వచ్చింది.

ఇండియా లోని 30 పెద్ద పట్టణాల నుంచి ఫ్యూచర్ అండ్ ఆప్షన్ లో ట్రేడింగ్ కొనసాగుతున్నది.

**ఫైనాన్షియల్ లిటరసీ లేక..**

మన దేశంలో ఫైనాన్షియల్ లిటరసీ తక్కువ, సామాన్యునికి ఇందులో నాలెడ్జి ఉండదు, ఒకటే యావ డబ్బు సంపాదించాలి! మన దేశంలో కేవలం ఒక్క శాతం కార్పొరేట్ ల వద్ద 40 శాతం ఆదాయం, సంపద ఉన్నది.అసమానతల దేశంలో 12000, నుంచి 13,000 రూపాయల ఆదాయం మాత్రమే 90 శాతం మంది కి ఉన్నది. 5 శాతం దోపిడీ దారులు, నీతి లేని వ్యక్తుల వద్దకు మొత్తం ఆదాయం పోతున్నది.ట్రేడింగ్ లో 93 శాతం మంది నష్టపోతున్న పరిస్థితి ఉంది. లక్షల కోట్లు ఇలా కోల్పోతున్నారు. నిజానికి ఆర్థిక వ్యవస్థ అంతా దేశంలో అస్తవ్యస్తంగా ఉన్నది.

**సామాన్యుని బలహీనతలను వాడుకుని..**

సామాన్యుడి హక్కులన్నింటిని, మొత్తంనీ బలహీనతలను వాడుకుని అన్నీ రంగాల్లో, వ్యవస్థల్లో నిర్వీర్యం చేస్తున్నారు.ఆప్షన్ ట్రేడింగ్ స్టాక్ ముందే కొనే వారున్నారు. ఫ్యూచర్ స్టాక్ దందా తక్కువ, సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్లు, సినిమా, హీరో, హీరోయిన్‌ల ప్రకటనలతో ప్రచారం, బిజినెస్ టీవీ యాంకర్స్ ప్రచారం తో ఆకర్షణ ఉంటుంది. అలా ఈ బొందలో పడే వారు ఉన్నారు. అందులో,ఇందులో ఇన్వెస్ట్మెంట్ చేయండి అంటూ చెబుతుంటారు. స్మాల్ ఇన్వెస్టర్స్ భారీగా దెబ్బ తింటున్నారు.అమెరికాలో ఇటీవల మన పీఎం నరేంద్ర మోడీ వెళ్లి, 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసాము అన్నారు. కోట్ల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మరి ఈ పేదరికం, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇచ్చే విషయం చెప్పరు. ఆయనను మీడియా అడుగదు!ఒకరకంగా చెప్పాలంటే అనవసరంగా సట్టా, జూదం లాంటి ఈ ఫ్యూచర్ అండ్ ఆప్షన్ ట్రేడింగ్ యావ లో పడి జీవితాలను, మన అసలే బోటా బొటిగా ఉండే కుటుంబ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి.

# జమిలి కాదు, దేశానికి చెలిమి కావాలి

భారతదేశంలో ఎల్లప్పుడూ ఎన్నికల వాతావరణం కనిపిస్తుంది. రాబోయే రోజులలో కూడా జమ్మూ అండ్ కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర ,ఝార్ఖండ్, ఢిల్లీ అలాగే బీహార్ రాష్ట్రాలలో ఎన్నికలను చూడబోతున్నాం.ఇలా దేశంలో ఎన్నికల వేడి వాతావరణంను తలపిస్తుంది. అలాగే మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కమిటీ సూచనతో కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు అంటే ఒకే దేశం-ఒకే ఎన్నికలు అంటూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకుంది.భారతదేశంలో సాధారణంగా మూడు రకాలైన ప్రభుత్వాలను మనం చూడవచ్చు అవి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం.భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను మనం చూడవచ్చు, అలాగే ఆర్టికల్ 40 ప్రకారం స్థానిక ప్రభుత్వంను నామమాత్రంగానే పరిగణిస్తాము. నిజానికి జమిలి ఎన్నికలు దేశానికి కొత్త కాదు 1952- 1967 అంటే మూడుసార్లు ఒకేసారి రాష్ట్రాల అసెంబ్లీకి,అలాగే దేశ పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. కానీ 1968లో అసెంబ్లీకి,అలాగే 1970లో పార్లమెంటుకు ఎన్నికలు ఎన్నికల వరుస క్రమం తప్పింది అని చెప్పుకోవచ్చు. ఒకే దేశం-ఒకే ఎన్నికలు అనే బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి.ఒక రాష్ట్రంలో ఒకసారి అసెంబ్లీ,అలాగే అదే రాష్ట్రంలో ఇంకోసారి పార్లమెంట్ ఎన్నికలు ,అంటే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ లో జరిగితే,పార్లమెంట్ ఎన్నికలు మేలో జరిగాయి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు 2023లో జరగాల్సి ఉన్న ఇప్పటివరకు జరగలేదు .పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ,అలాగే పార్లమెంట్ కు ఒకేసారి అంటే మే నెలలో ఎన్నికలు జరిగాయి .ఇలా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధి అనేది సాగడం లేదు, అలాగే సమయం, డబ్బు వృధా అవుతుందని కేంద్ర ప్రభుత్వం వివరిస్తోంది.కానీ ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి ఒకే దేశం-ఒకే ఎన్నికలకు చోటు లేదు, ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలి పెట్టు లాంటిదని, అలాగే ఇది రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు అంటున్నాయి. అలాగే ప్రజలలో నుంచి కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని గర్వంగా చెప్పే నాయకులు ప్రజలకు సామాజిక న్యాయంలో ఎందుకని ఏకత్వం చూపిస్తున్నారని వారు అడుగుతున్నారు. పేరు ,ప్రఖ్యాతలు పలుకుబడి ఉన్న వారికే న్యాయం జరుగుతుంది. పేదవాడికి కూడా న్యాయం దొరుకుతుంది అనేలా ఒకే దేశం -ఒకే న్యాయం కల్పించాలని కోరుతున్నారు. అలాగే వైద్యరంగంలోనూ పేద ,ధనిక తారతమ్యాలు చూడకుండా అందరికీ ఒకే రకమైన వైద్యం అందించాలని వారు కోరుతున్నారు. దేశంలో ప్రతి పేదవాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టి ,అదే ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోతున్నాడు. అరకొర వైద్య సేవలే అందుకు ఒక కారణంగా విశ్లేషించవచ్చు.కానీ దేశ ప్రముఖుల విషయంలో అలా ఎందుకు జరగడం లేదు,ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ దేశంలో ధనికుడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక చనిపోవడం చూసామా?లేదు. మరి ఎందుకని ప్రైవేట్ ఆసుపత్రి ,ప్రభుత్వ ఆసుపత్రి అంటూ ప్రభుత్వం వైద్యరంగంలో ప్రజలను విడదీసింది.ప్రైవేటు ఆసుపత్రులను గవర్నమెంట్ లో విలీనం చేసి ఒకే దేశం -ఒకే వైద్యం అని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలు తెలుసుకోవాలి .అలాగే విద్యారంగం అనేది దేశానికి ఎంతో అవసరం, విద్యతోనే దేశాభివృద్ధి అని మనం మర్చిపోకూడదు ,రాబోయే రోజులలో ఎన్నికలు జరిగే రాష్ట్రాలైనా ఢిల్లీలో 81.82% ,బీహార్ 70.9% ,ఝార్ఖండ్ 66.% ,మహారాష్ట్ర 82.34%, హర్యానా 75% అక్షరాస్యత రేటును చూసినట్లయితే విద్యావ్యవస్థలో ఒక రాష్ట్రం కు మరొక రాష్ట్రం కు ఎంత వ్యత్యాసం ఉందో తెలుస్తుంది. రాష్ట్రాల అభివృద్ధే, దేశాభివృద్ధి అని చెప్పే నాయకులు,రాష్ట్ర అభివృద్ధికి ముఖ్య కారణం విద్యా రంగం అనే విషయాన్ని మర్చిపోకూడదు. ఎన్నికల మీద పెట్టిన శ్రద్ధ ఎడ్యుకేషన్ మీద కూడా పెడితే మార్పులు తప్పకుండా వస్తు వస్తుంది అనేది మనం గుర్తుంచుకోవాలి.కాబట్టి ఒకే దేశం- ఒకే విద్య అనే విషయం కూడా పరిగణించాల్సిన అవసరం దేశానికి ఎంతో ఉంది. సామాజిక అభివృద్ధిలో కూడా సమానమైన అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని మనం గ్రహించిన రోజే అభివృద్ధిలో మనం కూడా భాగస్వామ్యం అవుతారని ఎవరు మర్చిపోకూడదు.



**దూడపాక నరేందర్**
**యువ కవి,రచయిత**
**కాకతీయ విశ్వవిద్యాలయం**
**8374235645**

## నవ్వుల పువ్వులు పూస్తాయి

పలికే చిలుకలు
మౌనం పాటిస్తే
తీగన ఉండే మల్లెలు
తీయని శబ్దాలు చేస్తే!

సెలయేరులోని నీరు
జల జల పారే
జల పుష్పాలయితే
అన్నీ పూల వర్షాలే!

మాటలు మూగపోయి
మౌనం భాషిస్తే
కొండల్లోని బండలకు
గుండెలు మొలుస్తాయి

కోనలోని కొమ్మలు
కొమ్మలపై కోయిలలు
కమ్మని రాగాలు తీస్తే
ఆమని ఏమని అడుగుతుంది!

మొగ్గలు సిగ్గులు వొదిలి
నవ్వుల పువ్వులు పూస్తాయి!

**జగ్గయ్య.జి**
**9849525802**

## విభిన్న సంస్కృతుల
# నాగరికతల మధ్య అవగాహన సారధి పర్యాటక రంగం

మానవుడు ఉరుకుల పరుగుల జీవితంలో సతమౌతున్న హైటెక్ యుగంలో తీరిక లేక పోటీ పోలికల చక్రభంథములో (ఒత్తిడి విషవలయంలో) చిక్కుకున్న ఆధునిక మానవునికి మానసిక ఉల్లాసం కలిగించి విశ్రాంతిగా జీవితం హుషారుగా ఆనందంగా గడుపడానికి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించు కోవడానికి పర్యాటక రంగం దోహధపడుతుది. పర్యాటక రంగం ప్రపంచ వ్యాప్తంగా శీఘ్రంగా విస్తరిస్తుంది. ప్రపంచీకరణ 'కార్పొరేటీకరణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృధి చెందడం వల్ల టూరిజం బహుముఖంగా విస్తరిస్తుంది. సమకాలీన సమాజంలో చోటు చేసుకుంటున్న పలు మార్పులు పరిస్థితులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి,' విముక్తి కోసం ఆనందం కోసం కుటుంబ సభ్యులతో స్నేహితులతో ప్రకృతి సందర్శన నూతన ప్రదేశాలను చారిత్రిక కట్టడాలను సందర్శించడం అత్యంత ఆదరణ పొందింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు చారిత్రిక కట్టడాలు ప్రకృతి అందాలు చూడడానికి నూతన ప్రదేశాలకు విజ్ఞాన విహార యాత్రలకు వెళుతుంటారు.

**పర్యాటక రంగం- ప్రాధాన్యత**

ప్రపంచాన్ని ఒకచోట చేర్చే సామర్థ్యం పర్యాటక రంగానికి వుంది. అంతర్జాతీయ రంగములో ఈ రంగం ప్రమేయం అనేక అంశాలలో సానుకూల వృధిని పెంపొందిస్తుంది. దేశ ఆర్థికాభివృద్ధి' ఉపాధి కల్పనలో టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచ శాంతి పర్యాటకం ప్రపంచ దేశాల మధ్య శాంతి 'సామరస్యం' భౌగోళిక సమగ్రత ' సౌభ్రాతత్వాన్ని 'మెరుగైన దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి పర్యాటక రంగం బహుముఖ పాత్ర పోషిస్తుంది. సంస్కృతి చరిత్ర విషయములో పర్యాటకరంగాన్ని ప్రోత్సహించడం కంటె సంరక్షణ చర్యల మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.

**పర్యాటక రంగం - ఆర్థికాభివృధి**

అభివృధి చెందిన' అభివృధి చెందుతున్న దేశాలలో పర్యాటక రంగం శీఘ్రంగా విస్తరిస్తుంది. మంచి రాబడులతో పర్యటక రంగం రోజు రోజుకు అభివృధి చెందుతూ "పరిశ్రమగా "వర్ధిల్లుతుంది.మన దేశంలో పర్యాటక రంగం గణనీయమైన ప్రగతిని సాధించింది . స్వదేశీ' విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో పర్యాటక రంగం బహుముఖ పాత్ర పోషిస్తుంది. దేశంలో శీఘ్రంగా విస్తరిస్తున్న సేవా రంగములో పర్యాటక రంగం ప్రథమ స్థానం దక్కించుకోవడం గమనార్హం. పర్యాటకరంగం వివిధ దేశాల సంస్కృతులు 'నాగరికతలు ఆచారాలు 'సంప్రదాయాలు 'శీతోష్ణ స్థితుల మధ్య అవగాహన కు సయోధ్యకు పర్యాటక సౌభ్రాతృత్వ సారథిగా పనిచేస్తూంది. ఆర్థిక వ్యవస్థలో ఆదాయాన్ని సమకూరుస్తూ దేశ ఆర్థికాభివృద్ధి సాధనలో టూరిజం కీలక పాత్రను పోషిస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పర్యాటకరంగం సుస్థిరాభివృద్ధి సాధనలో చోదక శక్తిగా పనిచేస్తుంది. (కీలక పాత్ర పోషిస్తుంది.) కరోనా వల్ల ఆర్థిక వ్యవస్థ కొంత తిరోగమించినప్పటికి టూరిజం ప్రపంచదేశాల " జిడిపికి" ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. ఎంతో మందికి ప్రత్యక్షంగా 'పరోక్షంగా ఉపాధి కల్పిస్తుంది .పట్టణ 'గ్రామీణ ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించడానికి గ్రామీణ ప్రాంతాలలో టూరిజం దోహదపడుతుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు ఉపాధి కల్పనకు గ్రామీణ పర్యాటక రంగం తొడుపడుతుంది. ప్రభుత్వం పర్యాటక రంగానికి "ఎగుమతుల పరిశ్రమ ప్రతిపత్తి " స్థాయిని కలిపించింది. మౌలిక వసతులు పెద్ద స్థాయిలో సమకూర్చడం వల్ల 2020 లో వార్షిక దేశస్థూల జాతీయ ఉత్పత్తి లో పర్యాటక రంగం వాటా 7 శాతం పైగా పెరిగింది. 8.5 లక్షల కొట్ల వాట కలిగి ఉందని అంచనాలు తెలుపుతున్నాయి. భౌగోళిక పర్యాటక రంగం మనిషికి ప్రకృతికి మధ్య విభిన్న సంస్కృతులు విభిన్న సృజనాత్మకతకు మధ్య సమన్వయాన్ని సాదిస్తు మానవ జాతి ఔన్నత్యాన్ని చరిత్రను మానవుని శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని 'అవగాహన చేసుకోవడానికి పర్యాటక రంగం దోహదపడుతుంది. విభిన్న ప్రదేశాలు పర్యావరణం ప్రకృతి ప్రజల సంస్కృతి భాష ఆహారపు అలవాట్లు వస్త్రధారణ వంటి విషయాలలో ఉన్న వైవిధ్యాన్ని అవగాహన చేసుకోవడానికి ఆయా దేశాల సాంస్కృతిక 'నాగరికత 'చారిత్రిక విషయాలను అందరికీ తెలియచేయడానికి 1980 నుండి యునైటెడ్ నేషన్స్ వరల్డ్ పర్యాటకం ఆర్గనైజేషన్ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ప్రతి యేటా సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అన్ని దేశాలలో నిర్వహిస్తుంది.

**పర్యాటకం-సామాజిక ఆర్థిక ' సాంస్కృతిక ప్రభావాలు**

పర్యాటక రంగం వల్ల రాజకీయ 'సాంఘిక 'ఆర్థిక సాంస్కృతిక 'అంశాలపై పడే ప్రభావాల మీద సదస్సులు చర్చలు సమావేశాలు నిర్వహిస్తారు. ఈ రంగం ఆర్థిక వ్యవస్థ మీద చూపే ప్రభావం గురించి చర్చిస్తారు. ఈ సంవత్సరం 2024 థీమ్ టూరిజం శాంతి దేశాలు మరియు సంస్కృతుల మధ్య శాంతిని నెలకొల్పడంలో పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని ప్రపంచానికి అర్థమయ్యేలా చేయడం ఈ సం"ప్రధాన లక్ష్యం.

కోవిడ్ ప్రభావం పర్యాటక రంగం కోవిడ్-19 ప్రపంచ వ్యాప్తంగా ప్రతి వ్యవస్థ మీద ప్రభావం చూపింది. నిరుద్యోగం' పేదరికం రాజ్యమేలటం వల్ల అనేక కుటుంబాలు విచ్ఛిన్న మైనాయి.అసంఘటిత రంగం కుదేలై నిరుద్యోగం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గొడ్డలి పెట్టుగా పరిణమించింది. కోవిడ్ మహమ్మారి కారణంగా దేశాల మధ్య రాకపోకలు వర్తక 'వాణిజ్య వ్యాపార 'కార్యకలాపాలు నిలిచిపోయినాయి. పర్యాటక రంగం ఎక్కువగాదెబ్బతిన్నది. ప్రపంచ దేశాలు పర్యాటక రంగాన్ని పునరుద్ధరించి ప్రగతి పథంలో ముందుకు కొనసాగించడానికి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

**పెరిగిన విదేశీ పర్యాటకులు**


ఇటీవల భారతదేశ ప్రభుత్వం "ఇన్ క్రిటిబుల్ ఇండియా "ప్రచారములో మన దేశం పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి పెరిగింది.విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది.6 వేల సంవత్సరాల మనదేశ నాగరికత విభిన్న సంస్కృతులు 'ఆచారాలు సంప్రదాయాలు'కళారూపాలు' వైవిధ్య భరితమైన 'జీవనవిధానాలు' సహజ సంపదనదులు' జలపాతాలు ' సెలయేర్లు సహజ వనరులు మనదేశ ప్రజల ఆచార 'వ్యవహారాలు 'విశ్వాసాలు అలవాట్లు' పండుగలు 'కళలు సాహిత్యం 'సంగీతం 'నృత్యారీతులు 'ప్రాచీన శిల్ప సంపద ' విగ్రహాలు 'వీధులు నోరూరించే వంటకాలు' ప్రకృతి సౌందర్యాలు 'సాంస్కృతిక ఆస్తులు మన నాగరికత విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

**సాంస్కృతిక వికాసానికి వేదిక బిపర్యాటకం**

"శారీరక దారుడ్యానికి' మానసిక వికాసానికి 'సాంస్కృతిక రంగ వికాసానికి సాహితీ రంగ అభివృద్ధికి ఆధ్యాత్మిక' ధార్మిక భావనలు పెంపొందించడానికి పర్యాటక రంగం ఒక చక్కని వేదిక అని కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం పాలసీలో పేర్కొన్నది.

**టూరిస్టుల సంఖ్య పెరిగింది**

ఆధునిక కాలంలో పర్యాటక రంగం అభివృధి చెందడం వల్ల దేశాల మధ్య టూరిస్టులు సంఖ్య గణనీయంగా పెరిగింది. మనదేశంలో 'యోగ 'ప్రకృతి వైద్యం 'ఆయుర్వేదిక్ 'హోమియోపతి 'యూనాని మొన్నగు ప్రత్యామ్నాయ వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి . ప్రపంచ వ్యాప్తంగా టూరిస్టులు వైద్య చికిత్స కోసంమన దేశానికి రావడం వల్ల వైద్య టూరిజం గణనీయంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుండి పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు మెరుగుపడడంవల్ల గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక




ప్రదేశాల సందర్శనకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరిగింది. గ్రామీణ పర్యాటక రంగానికి జాతీయంగ' అంతర్జాతీయంగ గుర్తింపు వల్ల స్వదేశీ పర్యాటకులు సంవత్సరానికి 10 శాతం చొప్పున విదేశీ పర్యాటకులు 8 శాతం చొప్పున పెరుగుతున్నారు.

**పర్యాటక రంగంలో భారత్ వెనకబాటు**

అధిక జనాభా కలిగిన దేశాలలో మనదేశం రెండో స్థానం. ప్రపంచ ఆర్థిక శక్తిలో మన దేశంది ఐదో స్థానం . పర్యాటకరంగంలో మాత్రం మొదటి 10 స్థానాలలో ఎక్కడ చోటు సంపాదించు కోలేదు. ప్రతి యేటా వచ్చిపోయే సందర్శకుల సంఖ్య ప్రాతిపదికన చూస్తే 2018 నాటికి మనదేశం 34 వ స్థానములో వుంది. 2017 లో ఏడాది 40 వ స్థానములో ఉండేది. పర్యాటక రంగం భారత్ లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

పర్యాటక రంగంలో మొదటి 10 స్థానాల్లో వున్న దేశాలు ఆదేశాలను సందర్శించిన పర్యాటకుల సంఖ్య వివరాలు ఇలా వున్నాయి.

**పర్యాటకంలో టాప్ 10 దేశాలు**

ఫ్రాన్స్ మొదటి స్థానం పర్యాటకుల సంఖ్య (8.9 కోట్లు)
స్పెయిన్ రెండవ స్థానం ( 8.3 కోట్లు పర్యాటకులు)
అమెరికా మూడవ స్థానం (8.0 కోట్లు)
చైనా నాల్గవ స్థానం(6.3 కోట్లు)
ఇటలీ 5. వ స్థానం (6.2 కోట్లు)
టర్కీ 6 వ స్థానం (4.6 కోట్లు)
మెక్సికో 7 వ స్థానం (4.1 కోట్లు)
జర్మనీ 8 వ స్థానం (3.9 కోట్లు)
థాయిలాండ్ 9 వ స్థానం (3.8 కోట్లు)
యునైటెడ్ కింగ్డమ్ 10 వ స్థానం (3.6కోట్లు) పర్యాటకుల సంఖ్య నమోదు అయింది.

**(వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ - 2018 నివేదిక)**

**ఉపాధికి ఊతం ఇస్తున్న పర్యాటక రంగం :** పర్యాటక రంగం ఆర్థికవ్యవస్థ పరిపుష్టికి తోడుపడుతుంది. చాలామంది ఉపాధికి ఊతమిస్తుంది. . భారత్ లోగత ఏడాది లెక్కల ప్రకారం పర్యాటక రంగం 4.26 కోట్ల మందికి ఉపాధి కల్పించింది.

**స్థూల జాతీయ ఉత్పత్తి**

దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 9.2 శాతం మొత్తం పర్యాటక రంగం ద్వారానే సమకూరింది. గత ఏడాది పర్యాటకరంగం ద్వారా రూ.16 లక్షల కోట్ల ఆదాయం లభించింది. 2029 నాటికి ఈరంగం ఆదాయం రూ.35 లక్షల కోట్లకు చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్వదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వదేశీ విమానాల ప్రయాణాన్ని కొనసాగించడానికి " ఉదే దేశ్ కా ఆమ్ నాగరిక్( ఉఢాన్) పథకాన్నిప్రారంభించింది.మనదేశ పర్యాటక రంగం ప్రస్తుతం 6.9 వార్షిక వృద్ధి రేటు నమోదు చేసుకున్నది.గత ఏడాది దాదాపు కోటి మంది విదేశీ పర్యాటకులు మనదేశాన్ని సందర్శించారు.

**పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలి**

1 ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి.

2) పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రత్యేక రాయితీలు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాలి.

3) ప్రభుత్వ 'ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆహ్వానిస్తూ పలు రాయితీలు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాలి.

4)గ్రామీణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచాలి. ప్రాచీన దేవాలయాలు 'ప్రాచీన శిల్ప కళా సంపద గల చారిత్రిక కట్టడాలను పునరుద్దరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలి.దేవాదాయ శాఖ గ్రామదేవతల ఆలయాలను రక్షించాలి. దేవాదాయ' ధర్మాదాయ శాఖ ఆధీనములో వున్న మాన్యాలు భూములను అన్యాక్రాంతం కాకుండా చట్ట పరమైన రక్షణ చర్యలు చేపట్టాలి.

5) గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల సంస్కృతిని చేతివృతులను రక్షించాలి. వారి జీవనవిధానం హస్త కళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

6)గ్రామీణ ప్రాంతాల ప్రజలను వ్యవసాయ టూరిజం 'కల్చరల్ టూరిజం' పర్యావరణ టూరిజం' వన్యప్రాణి టూరిజం 'సాహస టూరిజం' జియోటూరిజం హెరిటేజ్ టూరిజం .వైద్య టూరిజం మతపరమైన టూరిజంలో భాగస్వాములను చెయ్యాలి. జియోపార్కులను జలపాతాలు సరస్సులు అభివృధి పరచాలి.

7) వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు దేవాలయాలను కలుపుతూ టూరులు ఏర్పాటు చెయ్యాలి.

8)టూరిస్టులకు వసతి భోజన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలి.

9) పర్యావరణానికి హాని కలగకుండా సామాజిక వాతావరణం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

10)పర్యాటక రంగంతో ప్రత్యక్షంగా' పరోక్షంగా అనుబంధం కలిగిన వారందరిలోను సాంఘిక సామాజిక చైతన్యం కలిగించాలి. 11)పర్యాటక రంగం అనేది ఉపాధి కల్పనకుసాంఘిక ,'సామరస్యానికి 'దారిద్ర్య నిర్మూలనకు దోహదపడుతుంది . పర్యాటకం దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరుస్తుంది. పర్యావరణాన్ని మెరుగుపరుస్తుంది.

12) రోడ్లు 'రవాణా 'హోటల్స్ 'క్యాటరింగ్ 'హస్తకళల రంగాలలో నాణ్యతను వ్యాపార స్థాయిని పెంచుతుంది.

13)దేశ ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన లో మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పర్యాటక రంగం చోదక శక్తిగా పనిచేస్తుంది.

14)సమాజంలో పర్యావరణ పరిరక్షణ కొరకు పౌరసమాజం' ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు 'సామాజిక సాంస్కృతిక సంస్థలు ఉమ్మడిగా ఉద్యమించాలి.

15)స్వచభారత్..పచ్చదనం,' పరిశుభ్రత పాటించడం ద్వార పర్యాటక రంగం లో ప్రగతి సాధ్యమౌతుంది.

16)దేశంలో పర్యాటక ప్రదేశాలలో మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

17) కళాశాలవిశ్వవిద్యాలయాల స్థాయిలో పర్యాటక శాస్త్రాన్ని పాఠ్యాంశంగా చేర్చి యువతకు ఉపాధి అవకాశాలు కలిగించాలి

**ఆధునిక టెక్నాలజీ'**

డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి స్వదేశీ 'విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షించడానికి పర్యాటకరంగ అభివృద్ధికి సమగ్రమైన అభివృధి వ్యూహాన్ని రూపొందించిమానవాళి సమగ్ర వృధి కోసం పర్యాటకం ప్రపంచ శాంతి దేశాలు మరియు సంస్కృతు లమధ్య శాంతిని నెలకొల్పడంలో పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుంధన్న అన్న థీమ్ కుతగిన కార్యాచరణ ప్రణాళికలతో ప్రభుత్వాలు ముందుకు రావాలి.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక**
**కరీంనగర్9440245771**



## కాపురమవుతుందా?

మనసులో ఒకరిని పెట్టుకొని
మండపంలో మరొకరితో
తాళి కట్టించుకుంటే
అది కయ్యాలకు దారితీయక
కాపురమవుతుందా?

సంసారం..
సమస్యల సముద్రమవుతుంది!
జీవితం..
చిరిగిన విస్తరి అవుతుంది!!

జగ్గయ్య.జి
9849525802

# రైతు రుణమాఫీ చేయని రేవంత్ రాజీనామా చేయాలి

- హరీష్ రావు రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు
- రుణమాఫీ చేయాలని అడిగితే రైతులను అరెస్టు చేస్తారా..
- భీమా సొమ్ము అందక రైతుల ఇక్కట్లు
- స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేవరకు రుణమాఫీ పూర్తికాదు
- మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి




**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ఒట్టేసి సంపూర్ణ రుణమాఫీ చేయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మర్పల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి పై విధంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని మాటకు కట్టుబడి ఎమ్మెల్యే మాజీమంత్రి హరీష్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు . కానీ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా రుణమాఫీ చేయని కారణంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు ఆమె విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ఒట్టేశారని ఆ ఒట్టును గట్టున పెట్టి సంపూర్ణ రుణమాఫీ చేయని ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ జరగలేదని ప్రజాభవన్ లో దరఖాస్తు చేయడానికి వెళ్ళిన నవాబ్ పేట మండలం నరే గూడెంకు చెందిన వృద్ధ రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన చర్య అని అన్నారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ కోసం 41 వేల కోట్ల రూపాయల అవసరం ఉంటుందని ముందుగా చెప్పారని తర్వాత క్యాబినెట్ సమావేశంలో 31 వేల కోట్ల అవసరం ఉందని అన్నారు. కానీ అసెంబ్లీ సమావేశాలు వచ్చేసరికి 26 వేల కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేశారు తీరా రుణమాఫీకి వచ్చేసరికి 17 వేల కోట్లకు తగ్గించి రుణమాఫీ చేశారని చెప్పుకొచ్చారు. రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ దేవుడెరుగు కానీ సన్న చిన్న కారు రైతులకు సంబంధించిన ఎనిమిది వేల తొమ్మిది వేల రూపాయల రుణమాఫీ కూడా ఇప్పటికి సరిగ్గా జరగలేదని అన్నారు. రైతు రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న వారి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. రేషన్ కార్డ్ బ్యాంకు అకౌంట్ ఆధార్ కార్డు లింక్ డేటా సరిగ్గా లేదని అధికారులు ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా దాటా వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సకాలంలో పంట రుణాలు రైతుల ఖాతాలో జమ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో పథకం తెచ్చారని ఎకరానికి 15వేల రూపాయలు కౌలు రైతుకు 12 వేల రూపాయలు పంట రుణం కింద రైతులకు అందజేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు నిధుల విడుదల చేయలేదని విమర్శించారు. కౌలు రైతుకు 12 వేల పంట రుణం చెల్లిస్తే పట్టేదారు కౌలు రైతు రాజి చేసుకొని పంట రుణం పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని ఇది సాధ్యమయ్యే పనేనా సీఎం గారు అంటూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రైతు బీమా పథకం దేవుడు ఎరుగని ప్రభుత్వం రైతు బీమా పాలసీ సొమ్ము చెల్లించకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబానికి రైతు భీమా సొమ్ము అందడం లేదని విమర్శించారు. తమ ప్రభుత్వం హాయంలో రైతు బీమా సొమ్ము కోసం 204 కోట్ల భీమా సొమ్ము కింద అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జమ చేశారని రైతు చనిపోగానే వారి కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా సొమ్ము అందిందని అన్నారు. రైతుల పండించిన పంటకు బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేని అసమర్థత ప్రభుత్వం అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రజల సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారిని కొట్టండి తిట్టండి అనే సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు చేస్తున్నారని విమర్శించారు



## సాయుధ పోరాట స్ఫూర్తి ఐలమ్మ
### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి ఎస్పీ యోగేష్ గౌతం పూలమాల వేసి ఘనంగానివాళులుర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో, కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది అనితెలంగాణస్వాతంత్రోద్యమంలో మరియు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. నరసింహ, సూపరింటెంట్ శంకర్ లాల్, ఆర్ ఎస్సై శివశంకర్, సిబంది, ఆర్ముడు పోలీసులు పాల్గొన్నారు.



## హడలెత్తించిన హైడ్రా.!

**సంగారెడ్డి, సెప్టెంబర్ 24, (జనం సాక్షి):**
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్‌షాయిపేట మల్కాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై విషయం తెలిసిందే. చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన బహుళ అంతస్తుల భవనం నేలమట్టమైంది. అధికార యంత్రాంగం ఆ నిర్మాణాన్ని డిటోనేటర్లతో జలసమాధి చేశారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్పందించి చర్యలు తీసుకొన్నారు. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో కొండాపూర్ మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించి నిర్మాణం ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని గుర్తించి కలెక్టర్‌కు తెలిపారు. ఆమె ఆదేశాల మేరకు గురువారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య బహుళ అంతస్తుల భవనాన్ని తహసీల్దార్ అనిత, ఇతర అధికారులు నేలమట్టం చేయించారు. కాగా, భారీ నిర్మాణం కావడంతో కూలుతున్న సమయంలో వచ్చిన రాయి తగిలి అక్కడే ఉన్న హోంగార్డు గోపాల్ తలకు గాయాలయ్యాయి. అక్కడే ఉన్న అధికారులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు వెల్లడించారు.



## జిహెచ్‌ఎంసి పార్క్ స్థలంపై కన్ను
### పార్కు స్థలం కబ్జా కాకుండా కాపాడుకుంటాం

**కూకట్ పల్లి సెప్టెంబర్ 26(జనంసాక్షి):**
కాలనీ వాసుల ఆరోగ్యం దృష్ట్యా కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వ స్థలాన్ని పార్కుగా ఏర్పాటు చేస్తే దానిని కబ్జా కు గురి కాకుండా కాపాడుకుంటాం అని నవజీవన రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. గురువారం కాలనీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రెసిడెండ్ అరుణ్ కుమార్,జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బాలనగర్ మండలం నవజీవన కాలనీలో నాళాని అనుకోని సర్వే నంబర్ 69లో 11 గుంతల ప్రభుత్వ భూమిని పార్కుగా చేశారు. నిత్యం పిల్లలు, వృద్ధులు మహిళను నిత్యం పార్కును వినియోగిస్తూ,విద్యార్థులు వాలీబాల్ ల్లాంటి క్రీడలు ఆడుతూ ప్రావీణ్యం పొందుతున్నారు. అట్టి స్తలం దాదాపు విలువ దాదాపు 7కోట్లు ఒక కబ్జా కోరు కన్నేసి కాజేసే ప్రయత్నం చేస్తూన్నారని తెలిపారు. పార్క్ స్థలాన్ని తనది అంటూ అధికారులను తప్పదోవ పట్టిస్తు నకిలీ పత్రాలను సృష్టించి అధికారులతో ఎవరూ లేని సమయాలలో సర్వే చేపిస్తున్నారు ఆరోపించారు. కాలనీ ఏర్పడినప్పటి నుండి సర్వేలు జరిగాయని వాటిలో ప్రభుత్వం తరపున ఏ.డి సర్వే కూడా జరిగింది అని దానిలో ప్రభుత్వ స్థలమే అని అధికారులు తేల్చారు అని వివరించారు. ప్రభుత్వ స్థలం ఇప్పటికైనా ఎమ్మార్వో తో పాటు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టి పార్కు స్థలాలను కాపాడి కాలనీ వాసులకు ఉపయోగపడేలా పార్కును పునరుద్ధరించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి సైతం తీసుకొని వెళ్తామని కాలనీవాసులు వెల్లడించారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి
### మంత్రి కొండా సురేఖ

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**



వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ ,ధర్మాదాయ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు.పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారని తెలిపారు మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం అనుకోకండి బాధ్యతగా భావించండి



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మీరు చేస్తున్నది ఉద్యోగం అని భావించకుండా మానవాళిని రక్షించే బాధ్యత అని భావించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న "రీజినల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ 2024" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్లోబల్ వార్మింగ్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం , ఏదో నష్టం జరుగుతుంది అనుకున్నాం, కానీ ప్రతి సంవత్సరం మన కళ్ళ ముందు జరుగుతుందని, మొన్న కురిసిన భారీ వర్షాలకు గ్లోబల్ వార్మింగ్ కారణమైందని ఆయన చెప్పారు. దానివలన ప్రజాజీవనం అస్తవ్యస్తం అయ్యిందని, భారీగా కురిసిన వర్షాలకు ఇండ్ల లోకి నీరు వచ్చిందని , వీటన్నింటికి ప్రధాన కారణం ఒకటే చెట్లు లేకపోవడమే అని ఆయన అన్నారు. విపరీతంగా అటవీ సంపద అంతరించి పోవడం, అడవుల విస్తీర్ణత తగ్గడం వలన నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మా, మీ అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అడవినే జీవనాధారంగా చేసుకుని బ్రతికే ఎన్నో తెగలు అడవిలోనే బతుకుతావున్నాయని, వాళ్ళకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఇలాంటి వాళ్ళ వల్ల నష్టం లేదని, కేవలం స్మగ్లర్ల వల్ల మాత్రమే నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను పరిరక్షించే క్రమంలో ఎందరో అటవీశాఖ అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను సైతం కోల్పోతారని, మీ రక్షణ కోసం ప్రభుత్వాలు కూడా ఇప్పుడు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అడవులకు నష్టం చేసే వారిపైన కఠినంగా వ్యవహరించాలని, మీరు చిత్తశుద్ధితో, బాధ్యత తో మీయొక్క డ్యూటీ చేయాలని, భవిష్యత్తు తరాలకు మన సంపద అందించే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఫారెస్ట్ సిబ్బంది అందరూ చాలా చక్కగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. అందరూ ఫిట్ నెస్ సాధించాలని అందుకు పరిశ్రమ అవసరమని అన్నారు. మీ సమస్యలను అన్నివిధాలా పరిష్కారించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన, జెండా ఆవిష్కరణ చేసి క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు. జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఎఫ్ఓ సత్యనారాయణ, డిఎస్ఓ శ్రీనివాస్, ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, శివప్రసాద్ రెడ్డి, ఏర్పుల నాగరాజు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి
### పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్26(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్, కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాలను జోగులాంబ గద్వాల్ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ గురువారం తనిఖీ చేసి రికార్డ్స్ అన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ అన్ని పోలీస్ స్టేషన్లలో మరియు జిల్లా లెవల్ లో పోలీస్ అధికారులందరు మంచిగా పని చేస్తున్నారని ఇలాగే పని చేస్తూ మన రాష్ట్ర పోలీసులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా పని చేయాలని పోలీస్ అధికారులకు అందరికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో పాటు అడిషనల్ ఎస్పీ లు సిహెచ్ రామేశ్వర్ , టిపి భరత్ మరియు నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్ఐలు అందరూ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26(జనం సాక్షి)
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గురుకుల విద్యాపీట్లో జోనల్ సెక్రెటరీ సుశీల, గురు కుల విద్యాపీట్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అధ్యర్యంలో నిర్వహిస్తున్న జోనల్ అండర్ 17 బాలురు బాలికలు, అండర్ 14 బాలురు బాలికలు యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కబడ్డీ, కోకో, వాలీబాల్ టోర్నమెంట్ మరియు జిల్లా స్థాయి సెలక్షన్ క్రీడలకు సంబంధించి గత పది సంవత్సరాలుగా గెలుపొందిన క్రీడాకారులకు క్రీడాభిమానిగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీర దారుఢ్యానికి మానసిక ఊల్లాసానికి దోహదపడతాయన్నారు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు, జోనల్ స్థాయి క్రీడోత్సవాలను ఒక తొలిమెట్టుగా వినియోగించుకొని క్రీడలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు ఆట,పాటలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి సమాజంలో మంచి పేరు తీసుకురావాలని కోరారు. అంది వచ్చిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు, గ్రామీణ స్థాయి క్రీడాకారుల లో దాగిన ప్రతిభను వెలికితీయడానికి జోనల్ స్థాయి క్రీడోత్సవాలు ఉపయోగపడతాయన్నారు, తన సొంత నిధుల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు (క్రీడాకారులకు) త్వరలో స్పోర్ట్స్ కిట్స్ (ఆట వస్తువులను) అందజేస్తానని తెలిపారు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేస్తామన్నారు. విద్యార్థులకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి, పేట రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చిన్న కేశవరెడ్డి, యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం జోనల్ సెక్రటరీలు, పీడీ, పి టీలు, నాయకులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఉత్తీర్ణశతాన్ని పెంచాలి
### జిల్లా విద్యాధికారి రాధా కిషన్

**వెల్దుర్తి సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు రావాలని జిల్లా విద్యాధి కారి రాధా కిషన్ అన్నారు. గురువారం వెల్దుర్తి ప్రభ ుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ..పాఠశాలపనితీరు మెరుగుపడాలని, నిత్యం విద్యార్థుల కోసం, వారి గుణాత్మక విద్య అభివృద్ధి కోసంభోధనలో ఉపాధ్యాయులుమెలకువలు పాటిం చాలని అప్పుడే పాఠశాలలు ఉత్తీర్ణత శాతంలో ముం దు ఉంటాయని అందుకు ఉపాధ్యాయుల నిరంతర శ్రమించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల సముదాయ ప్రధానోపా ధ్యాయులు బి. సాంబయ్య, రిసోర్స్ పర్సన్ యన్. రమేష్, వి.కామేశ్వర రావు, యాదగిరి, కే. చిరంజీవి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వేహద్దుల తొలగింపుపై చర్యలు తీసుకోండి

**శివ్వంపేట సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**
మండల మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామ శివారులో ఉన్న కరీంకుంట, మాసాని కుంటల యొక్క శిఖలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించడమే కాకుండా కుంటలకు వెళ్లే దారిని కూడా దర్జాగా ఫెన్సింగ్ వేసి కబ్జా చేశారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు గురువారం మండల కేంద్రమైన శివంపేట లోని తహసిల్దార్ కార్యాలయం చేరుకొని కార్యాల యంలో తాసిల్దార్ కమలాద్రికి వినతిపత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బెస్త కులస్తులమైన మేము చేపలు పట్టడానికి కుంటలకు వెళ్లకుండా రియల్ ఎస్టేట్ గాండ్లు అడ్డుకుంటు న్నారని దీనిపై గతంలోనే శివంపేట తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా స్పందించి రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్, ప్రభుత్వ సర్వేయర్‌లు వచ్చి భూ కొలతలు చేపట్టి, హద్దులు ఏర్పాటు చేశారు. అట్టి హద్దులను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇటీవల తొలగించారని, అదేవిధంగా కుంటలకు వెళ్లడానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన రోడ్డు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్డును ఆక్రమించి, పూర్తిగా ధ్వంసం చేశాడని రైతులు తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై పరిశీలన జరిపి మీకు న్యాయం చేస్తానని తహసి ల్దార్ కమలాద్రి రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమయంలో అక్కడ ఉప తాసిల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐలు కిషన్, సునీల్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## వారసత్వ సంపదలో మీ పెద్దనం మేంటి..!



### పంచ భూతాలను నాశనం చేసే ఫార్మాసిటీ మాకొద్దు..!

**న్యాల్ కల్, సెప్టెంబర్ 26, (జనం సాక్షి) :**
తరతరాలుగా వారసత్వంగా వస్తున్న భూసంపదే మాకు ప్రధాన జీవనాధారం.. మా సంపదపై మీ పెద్దనమేంటి..? పంచభూతాల నాశనం, ప్రజా ఆరోగ్యాన్ని కీడు చేసే ఫార్మాసిటీ ఏర్పాటుకు రైతుల అవిష్టానికి విరుద్ధంగా ఓవైపు ప్రభుత్వం మరోవైపు అధికార యంత్రాంగం బలవంతంగా భూములను స్వాధీనం చేసుకుంటే చూస్తూ ఊరుకోమని, ఇంతకైనా తెగించి తమ వారసత్వ సంపదను కాపాడుకుంటామని ఫార్మాసిటీ భూనిర్వాసిత రైతులు స్పష్టం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, డప్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన "ఫార్మాసిటీ భూనిర్వాసితుల సమితి" ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు, మద్దతుదారులు రవీందర్, వెంకటమ్మ, రాజు, శివరాజ్, రవి, మారుతి యాదవ్, ఓంకార్, శ్రీకాంత్, తదితరులు సమావేశానికి స్వచ్ఛందంగా హాజరైన పర్యావరణ పరిరక్షణ ప్రొఫెసర్లకు విన్నవించారు. పచ్చని పంట పొలాలతో షోబిల్లుతున్న ఈ ప్రాంతంలో మెరుగైన ఆర్టీసీ, విద్య, వైద్య సేవలు అందించాలి తప్ప ప్రకృతిని పాడు చేసే కర్మాగారాలను ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సరికాదని పలువురు రైతులు, మహిళా రైతులు స్పష్టం చేశారు.

### ప్రజా సంక్షేమం కోసమే చట్టాలు..!
### ప్రొఫెసర్లు పురుషోత్తం, నరసింహారెడ్డి..!

ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సంక్షేమం కోసం చట్టాలు ఉన్నాయని, చట్టాలకు అనుగుణంగానే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకొని రైతులను ఆదుకోవాలని, రైతుల అభీష్టం మేరకే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని పర్యావరణ సంరక్షణ ప్రొఫెసర్లు పురుషోత్తం, నర్సింహారెడ్డిలు స్పష్టం చేశారు. గ్రామంలో నిర్వహించిన ఫార్మాసిటీ భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొని రైతులకు భూ చట్టాలు, ఫార్మాసిటీ లాంటి కర్మకారాలు ఏర్పాటు చేస్తే ఉత్పన్నమయ్యే పలు సమస్యలపై రైతులకు వివరించారు. కాలుష్య కర్మాకారాలను ఏర్పాటు చేస్తే వ్యవసాయం, ప్రకృతి, జీవన విధానంపై పెను ప్రభావం పడే ఆస్కారం అధికంగా ఉంటుందని, క్యాన్సర్, శ్వాసకోస, గుండె, లివర్, తదితర రోగాల బారిన పడే ఆస్కారం అధికంగా ఉంటుందని వారు వివరించారు. భూ సేకరణ చట్టాలకు అనుగుణంగా, రైతులు శాంతియుతంగా, సమిష్టిగా పోరాటపటిమను కొనసాగించాలని సూచించారు. అందుకు రైతులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భూనిర్వాసిత రైతులు, వివిధ పార్టీలకు చెందిన శ్రేణులు, యువకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024

## విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తా



### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ టౌన్,సెప్టెంబర్26(జనంసాక్షి):**
విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పనిసరిగా తీరుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని వాటిలో నెలకొని ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. అనేక గ్రామాలలో పాఠశాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని నూతన భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రితో మరియు జిల్లా కలెక్టర్ మంత్రుల సహకారంతో అత్యధికంగా నిధులను తీసుకువచ్చి తన హయాంలోనే పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు. విద్యార్థులు కూడా విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఓ గోవింద రాజులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు విద్యా అధికారులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంటేనే త్యాగ ధనుల చరిత్ర

### అటవీదేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**
జాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం లో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్పూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్పూర్తినిస్తూ


నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని

అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్పూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధన్నారు. ఆమె స్పూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్పూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి రంగంపై చిత్తశుద్ధి లేని మంత్రులు

- **ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను సందర్శించడం హాస్యాస్పదం**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి,సప్టెంబర్26(జనంసాక్షి):
పాలమూరు కరువుకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులకు సాగు నీటి రంగం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దెప్పి పొడిచారు. గురువారం వనపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొద్దిపాటి పనులు చేస్తే రైతాంగానికి అందుబాటులోకి వచ్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును అవగాహన లేకనే ఎండబెట్టారని దుయ్యబట్టారు. పాడిపంటల పాలమూరును పడావుపెట్టి 14 లక్షల మంది ప్రజలను వలసల పాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అంటూ ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి ఆంధ్రా, రాయలసీమ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల కింద కనీసం 4 టీఎంసీల రిజర్వాయర్లను కూడా నిర్మించకుండా ఆంధ్రాలో మాత్రం 400 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మించింది నిజం కాదా అన్నారు. ముందుచూపుతో పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించిన ఘనత కేసీఆర్‌కే



దక్కిందని నిరంజన్ రెడ్డి కొనియాడారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అన్న ఊహ అయినా కాంగ్రెస్ నేతల మదిలో ఉందో, లేదన్న అనుమానం వ్యక్తం అవుతున్నదని అన్నారు. కేసీఆర్ తలపెట్టిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పనులను ఆపడానికి కాంగ్రెస్ నేతలు వందల కొద్దీ కేసులు వేశారని గుర్తు చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల కోసం 57 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మించ తల పెట్టి 10 నెలలుగా పనులను నిలిపివేసి, టెండర్లు రద్దు చేసిన పాపం ఎవరిదో కాంగ్రెస్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కృష్ణా నది నుండి ప్రతి రోజూ 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలవుతున్నా, రిజర్వాయర్లు నింపుకోలేకపో వడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. పర్యవేక్షణ లేక వట్టెం పంప్ హౌస్ మునిగి నెల కావస్తున్నా కనీసం నీళ్లు తోడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. పది నెలల నుండి నల్లమలకు చెందిన సీఎం గానీ, నీటిపారుదల శాఖ మంత్రి గానీ పాలమూరు వైపు కన్నెత్తి చూడలేదన్నారు

### భేషజాలకే ప్రజాధనం దుర్వినియోగం

ఉద్దండాపూర్ నుండి గ్రావిటీ ద్వారా కొడంగల్, నారాయణపేటకు సాగునీరు తరలించే అవకాశం ఉన్నా, కేవలం సీఎం రేవంత్ భేషజాలకు పోయి కొత్త ఎత్తిపోతల పథకం మొదలుపెట్టారని ,అవసరం లేకున్నా కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి ప్రజా ధనాన్ని ముఖ్యమంత్రి దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 6 టీఎంసీల సామర్థ్యం ఉన్న జూరాల మీద అదనపు భారం మోపుతున్నారని ,అందుకే శ్రీశైలం బ్యాక్ వాటర్ కింద కేసీఆర్ పాలమూరు రంగారెడ్డిని మొదలుపెట్టారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రశ్నలకు భయపడి హడావిడిగా పర్యటన పెట్టుకున్నారని,మంత్రుల పర్యటనతో పాలమూరుకు ఒరిగేది శూన్యమని విమర్శించారు. వట్టెం పంప్ హౌస్ నుండి నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని, ట్రయల్ రన్ పూర్తయిన పంపుల ద్వారా నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్లను నీటితో నింపాలని,విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన క్లియరెన్స్‌లు, చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

## చాకలి ఐలమ్మ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం



### నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్26(జనంసాక్షి):**
వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకమని, సామాజిక న్యాయం ఆత్మగౌరవం కొరకు ఆమె పోరాటం చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి ఊపిరిపోసిన యోధురాలని గుర్తు చేశారు. ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

### ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ



### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26( జనం సాక్షి)**
ఉద్యమ స్పూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్పూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోదించారు.కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.60 కోట్ల పాల బిల్లుల విడుదల

### 'జనంసాక్షి' కథనానికి స్పందన

**వనపర్తి,సెప్టెంబర్26(జనంసాక్షి):**
సామాన్యుని స్వరమైన తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక "జనంసాక్షి" మెయిన్ పేజీలో 'పాడి రైతుకు కరువైన ప్రోత్సాహం' 'పాల బిల్లుల కోసం ఎదురు చూపులు""' అనే శీర్షికతో ఈ నెల 11న వచ్చిన కథనం ప్రభుత్వాన్ని కదిలించింది .అందుకు స్పందించిన విజయ డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి పాల బిల్లుల బకాయిల చెల్లింపు కోసం బుధవారం రూ.60 కోట్లు విడుదల చేశారు. ఈ చెల్లింపులతో ఆగష్టు15 వరకు ఉన్న బకాయిలు పాడి రైతులకు అందుతాయని, మిగతా డబ్బులు కూడా క్రమం తప్పకుండాఅందించే ఏర్పాట్లు చేస్తామని విజయ డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొనడంతో పాడి రైతులు ఆనందపడుతున్నారు.

### జనం సాక్షికి అభినందనల వెల్లువ

పెండింగ్ పాల బిల్లుల కథనాన్ని పత్రికాముఖంగా ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు "జనంసాక్షి" యాజమాన్యానికి పాడి రైతులు అభినందనలు తెలుపుతున్నారు. పాల ఉత్పత్తికోసం తెచ్చిన అప్పుల ఊబిలో


పాడి రైతులకు కరువైన ప్రోత్సా
- పాల బిల్లుల కోసం ఎదురు చూపులు
- పాలకు అందని రూ.4 ఇన్సెంటివ్

కూరుకు పోయిన తమ దీన స్థితిని పూసగుచ్చినట్లు వార్త రూపంలో పేర్కొన్నారని పాడి రైతులు చేస్తున్న ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. "జనంసాక్షి"లో వచ్చిన కథనానికి సంబంధించిన పేపర్ కటింగును ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ), విజయ డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డికి పంపించామని, అందుకే పాల బిల్లుల విడుదలకు ప్రభుత్వ పరంగా స్పందన త్వరితగతిన వచ్చిందని పర్వతరెడ్డి వెంకట్రామా రెడ్డి వడ్లకొండ అలివేలు కొమారి ధర్మయ్య నాయుడు తదితరులు తెలిపారు.

### పాల ధరను తగ్గించొద్దు..

ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డైరీకి పోసే పాల ధరను లీటరుకు రూ.5 చొప్పున తగ్గిస్తారని ప్రచార మాధ్యమాల్లో సమాచారం వస్తున్నదని పాడి రైతులు అంటున్నారు .విజయ డైరీ నష్టాల్లో కొనసాగుతున్నందున ధరను తగ్గించే ప్రతిపాదన ఉందని తెలుస్తున్నదని, ఆ ప్రయత్నాన్ని విరమించు కోవాలని పాడి రైతులు కోరుతున్నారు .ప్రైవేటు డైరీలు ఇటీవల పాల సేకరణ ధరలను పెంచాయని, ఆ మేరకు అమ్మకం రేట్లను పెంచారని పలువురు పాడి రైతులు తెలిపారు .లీటరు పాలకు రూ.4 చొప్పున ఇవ్వాల్సిన ప్రభుత్వ ప్రోత్సహకాన్ని కూడా చెల్లించకపోగా పాల సేకరణ ధరను తగ్గించాలని చూడడం తగదని అంటున్నారు .పాడి పరిశ్రమను ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి గ్రాంట్లు పొంది నష్టాలను పూడ్చుకోవాలని, అలా కాకుండా పాల సేకరణ రేట్లను తగ్గిస్తే మాత్రం పాడి పరిశ్రమ నిర్వహణను మానుకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
స్పెషల్ సమ్మరీ రివిజన్, ఆదాయ,కుల ధ్రువపత్రాలు జారీ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, లోకల్ ప్రజావాణి అంశాలపై గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. నూతన ఓటర్ నమోదుపై చేపట్టిన ఇంటింటి సర్వే ఎంతవరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు నాటికి వంద శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఓటరు నమోదు కు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలను నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిడ్యూర్ ఫాలో అయిన తరవాత తొలగించాలని తెలిపారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని చెప్పారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలన్నారు. బిఎల్ఓ యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ మూడో వారానికి ముందే పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇక పదవ తరగతి విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జారీ చేసే విషయంలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. వీటితో పాటు లోకల్ ప్రజావాణి, సీఎం రేవంత్ రెడ్డి (హైదరాబాద్) ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణి దరఖాస్తులలో ఎక్కువగా కోస్గి, మక్తల్ మండలాలకు సంబంధించి ఉన్నాయని, వెంటనే వాటిని క్లియర్ చేయాలన్నారు. లోకల్ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ఈ రెండు మూడు రోజులలో క్లియర్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దారులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు అభివృద్ధి చెందాలి

### పేట శాసన సభ్యురాలు చిట్టెంపర్ణిక రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీతో మంజూరైన ఇందిరా మహిళా శక్తి వ్యాపారాన్ని స్థానిక శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. కోటకొండ గ్రామానికి చెందిన మహిళ సంఘ సభ్యురాలు,కోలుకుంది రాధిక కు మంజూరైన గానుగ నూనె తయారీ కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు చిట్టెం పరిణిక రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆమే మాట్లాడుతూ సమాజంలో మహిళలు అభివృద్ధి చెందాలని దానికి ప్రభుత్వంతో పాటు కుటుంబ సభ్యులు కూడా సహకరించి సమాజంలో ఉన్నత స్థానంలో మహిళలు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి చెందడానికి అన్ని విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. కోరుకుంది రాధిక వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని,మహిళలు ముందడుగు వేసి ఇలాంటి వ్యాపార రంగంలో అడుగుపెట్టాలని మహిళలను ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కోటకొండ మాజీ సర్పంచ్లు జయలక్ష్మి వెంకట్రాములు గౌడ్ ప్రభంజన్ రావు బొల్లు రాములు. కోట. కొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి స్పెషల్ ఆఫీసర్ రాములు. ఎంపీడీవో సుదర్శన్ .మహిళా సంఘాలకు సంబంధించిన ఆఫీసర్లు ఆపిడీ అంజయ్య. సిపిఎం జయన్న. ఆపియం గోపాల్. సీసీలు విజయ్ కుమార్ నరసింహులు కథల్ అమ్మద్ .ఐ బి శీను. వివో ఏ లు కోటకొండ కృష్ణ. మంగలి భీమేష్. బాలప్ప. గ్రామ బిల్ కీపర్ నరసింహులు. మహిళా సంఘ సభ్యులు . చంద్రకళ కృష్ణవేణి తిరుపతమ్మ లక్ష్మి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దిక్కర స్వరానికి నిలువుటద్దం చాకలి ఐలమ్మ

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 26(జనంసాక్షి)**
తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కొనియాడారు. ఆమె జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమన్నారు. ఆమె పోరాటం



కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, శ్రీనివాస్, రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, శ్రవణ్ రెడ్డి, ప్రేమనందం, చింటూ, పరుశురాం, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ ఆరోగ్యానికి హానికరం



ఆహారమే ఔషధం అన్నారు మన పూర్వికులు ప్రతి ఒక్కరు తినే ఆహారాన్ని ఔషధంగా భావిస్తారు అలాంటి ఔషధ గుణాలున్న ఆహారాన్ని ప్రతిరోజు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటాము.

మంచి ఆరోగ్యం అనేది మనలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం అవసరం, ఇది జీవితాంతం ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాల్సిన అవసరం ఉంది. అయినప్పటికీ, చాలా మందిలో జంక్ ఫుడ్ తినే ఆచారం రోజురోజుకు పెరుగుతోంది మరియు మన భవిష్యత్తును ముఖ్యంగా మన భవిష్యత్ తరాలను విచారంగా మరియు వ్యాధిగ్రస్తులుగా మారుస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు మరియు పిల్లల ఆహారపు అలవాట్ల పట్ల చాలా స్పృహతో ఉండాలి, ఎందుకంటే బాల్యంలో వారు వారి మంచి లేదా చెడులను ఎప్పటికీ తెలుసుకోలేరు మరియు నిర్ణయించుకుంటారు కాబట్టి వారి పిల్లలలో మంచి లేదా చెడు ఆహారపు అలవాట్లకు పూర్తిగా బాధ్యత వహించేది తల్లిదండ్రులే. వారు తమ పిల్లలకు చిన్నతనం నుండే ఆహారపు అలవాట్ల గురించి శిక్షణ ఇవ్వాలి మరియు ఆరోగ్యకరమైన మరియు జంక్ ఫుడ్స్ మధ్య తేడాల గురించి వారికి స్పష్టం చేయాలి.




శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం, జంక్ ఫుడ్స్ ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రతికూల ప్రభావాలను చూపుతాయని కనుగొనబడింది. అవి సాధారణంగా ప్యాకెట్లలో మార్కెట్లో లభించే వేయించిన ఆహారాలు. అవి అధిక కేలరీలు, అధిక కొలెస్ట్రాల్, ఆరోగ్యకరమైన పోషకాలు తక్కువగా, సోడియం మినరల్, చక్కెర, స్టార్చ్, అనారోగ్య కొవ్వు, ప్రోటీన్ లేకపోవడం మరియు డైటరీ ఫైబర్స్ లేకపోవడం.

ప్రాసెస్ చేయబడిన మరియు జంక్ ఫుడ్‌లు వేగవంతమైన మరియు అనారోగ్యకరమైన బరువు పెరుగుట మరియు జీవితాంతం మొత్తం శరీరాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. ఇది ఒక వ్యక్తి అధిక బరువు పెరిగేలా చేస్తుంది, దీనిని ఊబకాయం అంటారు. జంక్ ఫుడ్స్ మంచి రుచిని కలిగి ఉంటాయి.

ప్రపంచవ్యాప్తంగా జంక్ ఫుడ్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది ఇది భవిష్యత్తుకు మంచిది కాదు. అన్ని వయసుల వారు జంక్ ఫుడ్ తినడానికి ఇష్టపడతారు మరియు వారు సాధారణంగా పుట్టినరోజు పార్టీ, వివాహ వార్షికోత్సవం వంటి ప్రత్యేక సమయాన్ని కుటుంబంతో ఆనందించినప్పుడల్లా తినడానికి ఎంచుకుంటారు. వారు శీతల పానీయాలు, వేఫర్లు, చిప్స్, నూడుల్స్, బర్గర్‌లు, వంటి వాటిని సులభంగా తీసుకోవడం అలవాటు చేసుకుంటారు. పిజ్జా, ఫ్రెంచ్ ఫ్రైస్, చైనీస్ వంటకాలు మరియు ఇతర రకాల ఫాస్ట్ ఫుడ్‌లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

సాధారణంగా, జంక్ ఫుడ్స్ అన్ని వయసుల వారికి చాలా ఆకర్షణీయంగా మరియు రుచికరమైనవిగా కనిపిస్తాయి. అవి అన్ని విధాలుగా అనారోగ్యకరమైనవిగా నిరూపించబడ్డాయి. జంక్ ఫుడ్స్ ఆరోగ్యానికి పనికిరానివి మరియు జంక్ ఫుడ్స్ తినడం సాధన చేసే మనిషి యొక్క ఆరోగ్యానికి చాలా రుగ్మతలను పిలుస్తాడు. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్, వృద్ధాప్యం, అధిక రక్తపోటు, ఎముక సమస్యలు, మధుమేహం, మానసిక రుగ్మతలు, కాలేయ రుగ్మతలు, జీర్ణవ్యవస్థ సమస్యలు, మలబద్ధకం, అతిసారం, గుండెపోటు, ప్రోస్టేట్ మరియు రొమ్ము క్యాన్సర్, బోలు ఎముకల వ్యాధి మరియు అనేక ఆరోగ్య రుగ్మతలకు కారణం కావచ్చు.

జంక్ ఫుడ్స్ ఎల్లప్పుడూ హానికరం మరియు ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలను అందించకుండా రోజూ తీసుకుంటే ఆరోగ్య పరిస్థితిని క్షీణింపజేస్తుంది. జీవితాంతం మంచి ఆరోగ్యం మరియు సంతోషకరమైన జీవితాన్ని ఆస్వాదించడానికి మనం జంక్ ఫుడ్స్ తినడం మానుకోవాలి.



**వీరవెల్లి శ్రీలత**
ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్
నేరడుచర్ల.

# డైనమిక్ స్కూల్ 2024 అవార్డు పొందిన అల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్






- విద్యార్థుల ఫలితాలు ,స్పోర్ట్స్ రంగంలో ప్రతిభ
- అల్మాస్ ఇంటర్నేషనల్ పాఠశాల నిర్వాహకులు

**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** స్కూల్ అకాడమిక్ లో తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలకు గాను సేవలను అందిస్తున్న వారికి ఈ న్యూస్ ప్రవేట్ నెట్వర్క్ సంస్థ ప్రతి సంవత్సరం స్కూళ్లకు అవార్డులను అందిస్తుంది. ఇందులో భాగంగా నే 2024 సంవత్సరానికి అవార్డులను హైదరాబాదులోని ట్రిడెంట్ హోటల్ హైటెక్ సిటీ నందు వేదిక ఏర్పాటు చేసి అవార్డులను పంపిణీ చేశారు. ఈ అవార్డులలో 2024 డైనమిక్ స్కూల్ అవార్డు తాండూరు పట్టణ సమీపంలో ఉన్న అల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్ కు వరించింది. వికారాబాద్ జిల్లాలోని తాండూరు సమీపంలో ఉన్న అల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్ అల్లాపూర్ నకు పదవ తరగతిలో అద్భుత ఫలితాలు అలాగే డైనమిక్ ఫీల్డ్ మరియు స్పోర్ట్స్ మొదలైన వాటిలలో విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి ఈ న్యూస్ నెట్వర్క్ సంస్థ డైనమిక్ స్కూల్ 2024 అవార్డుకు ఎంపిక చేసి అవార్డును అందజేసింది. ఈ అవార్డును స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు అబ్దుల్ గఫార్ బుధవారం రాత్రి అందుకున్నారు. ఈ సందర్భంగా అల్మాస్ గ్రూప్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు ప్యాట్రన్ అల్హాజ్ తాహిర్ ఖురేషి, డైరెక్టర్లు మౌలానా,అబ్దుల్లాహ్ అజ్హర్ ఖాస్మీ, మౌలానా అబ్దుల్ రెహ్మాన్ అథ్హర్ ఖాస్మీలు లు స్కూల్ నిర్వహణ పట్ల అభినందించారు. స్కూల్లో టీచింగ్,నాన్ టీచింగ్ చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం అల్మాస్ స్కూల్ అన్ని సౌకర్యాలు అందించడంలో ముందుంటుందని అన్నారు. తల్లిదండ్రుల నమ్మకంతో విద్యార్థుల కృషితో ఇంత ఘనవిజయం సాధించడం జరిగిందని ఈ సందర్భంగా స్కూల్ నిర్వహకులు పేర్కొన్నారు. అల్మాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ మూడు ఇంగ్లీష్ మీడియం తో పాటు ఒక జూనియర్ కళాశాలను కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.

# తమ నాయకున్ని విమర్శిస్తే సహించేది లేదు

- అభివృద్ధి మరిచి విమర్శలు చేస్తారా
- స్థాయి మరిచి మాట్లాడితే కబార్దార్
- వికారాబాద్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** కొందరు నాయకులు తమ స్థాయిని మరిచిపోయి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ను విమర్శిస్తే సహించేది లేదని వికారాబాద్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వికారాబాద్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి మంజూరు చేయలేదని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో మంజూరైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం 60 కోట్లతో మున్సిపల్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నాలుక చీరేస్తామని పట్టణ వీధుల్లో తిరగనివ్వమని కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారని తాము వీధుల్లో తిరగడానికి రెడీగా ఉన్నామని దమ్ముంటే మాజీ ఎమ్మెల్యే నాలుక చీరాలని బి ఆర్ ఎస్ నాయకులు అశోక్ దేవదాస్ గోపాల్ చంద్రశేఖర్ రెడ్డి పెద్దింటి అంజయ్య సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై తమకు వ్యక్తిగత మంచి అభిప్రాయం ఉందని దళితులపై దాడి చేసిన కేసులో ఏమి జరిగిందో తెలుసుకోవడానికి మాజీ ఎమ్మెల్యే వెతుకు ఆనంద్ మర్పల్లి వస్తే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొట్టే విధంగా తమ నాయకుని బూతులు తిట్టారని అన్నారు. తాము కూడా కాంగ్రెస్ పార్టీపై నాయకులపై విమర్శలు చేయవలసి వచ్చిందని అన్నారు. సంస్కారం లేకుండా సంస్కారహీనలుగా దిగజారి స్థాయికి తగ్గట్లు కొందరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడడం విచారకరమైన అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఎవరిపై అక్రమ కేసులు వేయలేదని అన్నారు మర్పల్లి కి చెందిన కొందరు గ్రామాల్లో వాతావరణాన్ని చెడగొట్టి దాడి చేయించారని అలాగే వారు చేసిన భూదందల్లో కేసులు నమోదయ్యాయని వాటిని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చేయించారని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్ పంచన చేరిన కొందరు మాజీ ఎమ్మెల్యే పై విమర్శ చేస్తున్నారని పరిస్థితి ఇలాగే ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు




# బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ

**మర్పల్లి సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఆడపిల్లలకు 18, మగ పిల్లలు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని బాల్య వివాహాలు లేని భారతదేశ ప్రతిజ్ఞ కార్యక్రమం సాధన సంస్థ ఇంచార్జ్ యాదయ్య అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం మర్పల్లి మండల కేంద్రంలోని బిజెఆర్ పారామెడికల్ కళాశాలలో బాల్య వివాహ రహిత భారత దేశ స్థాపనకు సహకరిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 కాల్ చేసి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, యజమాని సిరియాలు, సంధ్య, స్వర్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ

- జయంతి సందర్భంగా ఘన నివాళి
- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఆధిపత్య వర్గాల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు,గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ అనీ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, రంగారెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అసెంబ్లీ, గాంధీ భవన్, శాసన మండలి కార్యక్రమాలలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్ ర, మాజీ మంత్రి బసవరాజు సారయ్యలతో కలిసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ భవన్ వద్ద రాష్ట్రస్థాయి మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆమెకు యావత్తు జాతి నివాళులర్పించారని పేర్కొన్నారు. గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు. చాకలి ఐలమ్మ కు తగిన గుర్తింపు లభించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా ఐలమ్మ మనవరాలు శ్వేతకు కూడా ప్రభుత్వ గుర్తింపు పదవిలో నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు.

# సస్పెండ్ చేసిన ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శులను విదుల్లోకి తీసుకోవాలి



**మొయినాబాద్,26జనం సాక్షి):** నల్గొండ జిల్లాలోని ఒక ఎంపిడివో, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ను నిలిపి వేసి విధుల్లోకి తీసుకోవాలని మొయినాబాద్ మండల పంచాయతీ అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు మండల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన అనంతరం మండల అభివృద్ధి అధికారి సంధ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని గుర్రంపోడు ఎంపిడివో మంజుల, పెద్దపురం మండలం పుంచర్ల పంచాయతీ కార్యదర్శి నాగరాజు, దామరచెర్ల మండలం వాక్యా తండా జూనియర్ పంచాయతీ కార్యదర్శి స్వప్నను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో కార్మికులకు వేతనాలు ఇవ్వడానికే ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల్లో పంచాయతీలకు సంబంధించిన పరికరాలు, శానిటేషన్, కంపోస్టు, షెడ్డు నిర్వాహన సరిగ్గా లేకపోవడం వంటి కారణాలతో సస్పెండ్ చేయడం సరికాదన్నారు. వీరిని వెంటనే విధుల్లోకి తీసుకోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తమవంతు కృషిలో తమతో పాటు అధికారులు కృషి చేయాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో మండల ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, మండల సూపరెండెంట్ రెహమాన్, సీనియర్ అసిస్టెంట్ కులశేఖర్, పంచాయతీ కార్యదర్శులు రంజిత్ కుమార్, సురేందర్, సుదర్శన్, నరేష్, యాదగిరి, రజిత, తారాబాయి, వెంకటయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ధ్వంసం.. రాకపోకలు ప్రమాదకరం



**చంపాపేట్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు ప్రధాన రహదా రులు ధ్వంసమయ్యాయి. సాగర్ రింగ్ రోడ్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ చౌరస్తా వద్ద రహదారితో సహా కాలనీల ప్రధాన రహదారులకు తూట్లు పడి రాకపోకలకు పలు కాలనీ డివిజన్ పరిధిలోని ప్రవేశంలో.. చంపాపేట్ డి మార్ట్ ఎదురుగా అధికారులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. రోడ్డు వాహనదారులకు రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. వీటికి మరమ్మతులు నిర్వ దీంతో వాహన దారులు ఆయా రోడ్లలో రాకపోకలకు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. జాతీయ రహదారిపై చంపాపేట్ కర్మన్ ఘాట్ సాగర్ రింగ్ రోడ్ ఐ ఎస్ సదన్, ధోబిఘాట్, మాదన్నపేట్, సైదాబాద్, చంచలగూడ చంద్రయనగుట్ట రాజనర్సింహారెడ్డి కాలనీ ఈదీ బజార్, మారుతి నగర్ వద్ద రోడ్డు కొట్టుకుపోగా.. పలు డివిజన్ పలు కాలనీ ప్రవేశంలో కోసుకుపోయాయి. దేవరకొండ బస్ స్టాప్ నుండి నైటీగల ఆసుపత్రి ఎదురుగా ప్రధాన రహదారిలో వరకు పలుచోట్ల గుంతలు తేలిజనం ఇబ్బంది పడుతున్నారు. మరమ్మతులు నిర్వహించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.



# ఫారెస్ట్ అడవీ భూమి సాగు చేస్తే చర్యలు తప్పవు

**తెలంగాణ,కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల భూభాగం పాత్రలు పరిశీలన**

**బషీరాబాద్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** తెలంగాణ,కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ల భూభాగం పాత్రలు తహాశీల్దార్ వై.వెంకటేశం,ఆర్ఐ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ కలిసి పరిశీలన చేశారు. బషీరాబాద్ మండల పరిధిలో మైల్వార్ తండాకు చెందిన కొంత మంది రైతులు ఫారెస్ట్ అటవీ భూమిలో అక్కడక్కడ చెట్లను నరుకుతూ సాగు చేస్తున్నారని సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, సెక్షన్ ఆఫీసర్ స్నేహ,పీర్య నాయక్, మమత వెళ్ళగా ఫారెస్ట్ అడవిలో సుమారు 5 ఎకరాల వరకు అక్కడక్కడ చెట్లను నరికి సాగు చేయటానికి ప్రయత్నిస్తున్నారని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ తెలిపారు.ఈ సంఘటన పైన తహాశీల్దార్ వై.వెంకటేశం తో తెలంగాణ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం సరిహద్దు భూభాగానికి సంబంధించిన పత్రాలను పరిశీలిస్తూ త్వరలో ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని చెప్పారు.ఈ సందర్భంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ ఫారెస్ట్ అటవీ భూములను లోలోపల చెట్లు నరికి వ్యవసాయం చేసే వారిపై బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని,ఎవరైనా ఫారెస్ట్ అడవి భూమిని సాగు చేయటానికి ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అవసరమైతే జైలుకు పంపిస్తామని తెలిపారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నుండి బెస్ట్ పెర్ఫార్మన్స్

# అవార్డు అందుకున్న కొల్లు అశోక్ రెడ్డి



**శేటిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ప్రముఖ మోటివేటర్ గంప గోవర్ధన్ నేతృత్వంలో స్థాపించబడిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ నుండి హాలియా మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కొల్లు కొండల్ రెడ్డి తనయుడు కొల్లు అశోక్ రెడ్డి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును గురువారం అందుకున్నాడు. మాస్టర్ మోటివేటర్ అండ్ ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్ రావు ఫౌండేషన్ లో నిర్వహించిన ట్రెయిన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 170 బ్యాచ్ లో కొల్లు అశోక్ రెడ్డి ఆన్లైన్ ద్వారా శిక్షణ తీసుకొని 30 రోజులు, ఆఫ్ లైన్ లో రెండు రోజులు ( సెప్టెంబర్ 21, 22న) శిక్షణను స్వీకరించడం ద్వారా కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకొని సర్టిఫికెట్‌తో పాటు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డును మూవీ ఫేమ్ ప్రదీప్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. భవిష్యత్తులో హాలియా మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస తరగతులు బోధిస్తానని ఈ సందర్భంగా అశోక రెడ్డి మాటిచ్చారు. ఈ అవార్డు అందుకోవడానికి సహకరించిన ఇంపాక్ట్ స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్ కు, మెంటార్స్ అయిన వెంకటేష్ ప్రసాద్ (హెడ్ కానిస్టేబుల్ ఎల్బి నగర్), హైమావతి మేడం, ఇతర మెంటర్స్, ఇంచార్జ్ లకు, ప్రత్యేకించి సంస్థ ఫౌండర్ గంప నాగేశ్వరరావుకు అశోక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ‘అస్సాం’ పద్ధతులు అవగతం చేసుకుంటున్నాం

- అస్సాం సీఎంను కలిసిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి



-గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో కలిసి అస్సాం సచివాలయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, మునిసిపల్ పరిపాలనలో బలమైన సంస్కరణలు, నగరాభివృద్ధి కార్యక్రమాలపై చర్చల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలోని సమగ్ర శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థ, నీటిపారుదల వంటి అంశాలపై అస్సాం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను అవగాహన చేసుకోవడంపై దృష్టి సారించామని డిప్యూటీ మేయర్ తెలిపారు. అలాగే, మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఇనిషియేటివ్‌లు, స్మార్ట్ సిటీ పరిణామాలపై కూడా వివరణాత్మక చర్చలు జరిపారు. పర్యావరణ అనుకూలత, సుస్థిరతకు సంబంధించిన విధానాలు, శాశ్వతమైన మునిసిపల్ మౌలిక వసతుల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నగర పరిపాలనలో సమర్థత పెంపు అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, అస్సాం మునిసిపల్ అధికారులతో పాటు జిహెచ్ఎంసి ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాలు పరస్పరం తమ అనుభవాలను పంచుకునే దిశగా ఒప్పందాలు చేసుకుని, ఒకరిపై ఒకరు ఆధారపడే విధానాలను అన్వేషించుకోవడం చర్చల ప్రధాన లక్ష్యంగా ఉంచామని, ఈ మార్పులు భవిష్యత్తులో మునిసిపల్ పరిపాలనలో సుస్థిరమైన అభివృద్ధికి దోహదం చేస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# రోడ్డు భద్రత చర్యల పురోగతి పై ప్రతినెల సమీక్ష

- ప్రమాదాల నివారణకు పటిష్టమైన భద్రతా చర్యలు
- ప్రమాదాల కేంద్రాలలో అండర్ పాస్ నిర్మాణాలు
- ఎయిమ్స్ వద్ద అండర్ పాస్ కొరకు డిపిఆర్ వెంటనే రూపొందించాలి
- రోడ్ల అభివృద్ధికి సూచికలు : కలెక్టర్ హనుమంత్ కే జెండగే




**భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**
ప్రతినెల రోడ్డు భద్రతా ఏర్పాట్లు పై తీసుకున్న చర్యలు జరిగిన పురోగతిని సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతుకే జండేగా తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్ల అభివృద్ధికి సూచికలని, అలాంటి రోడ్ల మీద ప్రమాదాల నివారణ, ప్రమాదాల తగ్గింపుకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని, కమిటీలో వున్న శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడడం, ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద స్పీడ్ లిమిట్స్ సూచికలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పాఠశాలల వద్ద ప్రత్యేకమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎయిమ్స్ వద్ద వెహికల్ అండర్ పాస్ కొరకు డిపిఆర్ వెంటనే రూపొందించాలని, అనంతరం టెండర్ దశకు వెళ్లాలని తెలిపారు. కొండమడుగు దగ్గర అండర్ పాస్ రోడ్ శాంక్షన్ అయిందని, ఒక నెలలో పనులు ప్రారంభం కావాలని, సింగన్నగూడెం అండర్ పాస్ పనులకు టెండర్లు పిలవాలని, రద్దీ ఎక్కువ ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.కమిటీ సమావేశంలో మెంబర్ కమ్ సెక్రటరీ, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.బాల ప్రసాద్, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు ఎం.ప్రభాకరరెడ్డి, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ అహ్మద్, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లు, నేషనల్ హైవే అథారిటీ, పంతంగి, గూడూరు టోల్ ప్లాజాల అధికారులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు

- ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ
- అనాథలైన వారిని గుర్తించి వసతి సౌకర్యాలు
- కలెక్టర్ హనుమంత్ కే.జెండగ

**భువనగిరి కలెక్టరేట్ ,సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**
వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండేగా అధికారుల ఆదేశించారు.గురువారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్ ను విడుదల చేశారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాలలో వయోవృద్ధుల రక్షణ, వారి హక్కుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనాథలైన వయోవృద్ధులను గుర్తించి వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి కే.నరసింహారావు, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సభ్యులు . రిటైర్డ్ ఎంప్లాయిస్ బాలేశ్వర్, చంద్రశేఖర్, సోమన్న, రమేష్, జ్ఞానేశ్వర్, బిక్షపతి, సిడిపిఓలు శ్రీమతి శైలజ, జ్యోత్స్న, స్వరాజ్యం, రమ, సమీరా మీర్జా, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

- చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి
- ఆమె నాడు భూమి కోసం ఆత్మగౌరవం కోసం పోరాటం చేసింది
- మీరు మీ కుటుంబం కోసం తాగుడు అనే మహమ్మారిని నిర్మూలించడానికి ప్రయత్నించాలి



**మర్రిగూడ, సెప్టెంబర్ 26,( జనంసాక్షి ) :**
చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద దివంగత వెంకటంపేట ఎల్లయ్య కుమారులు వెంకటంపేట బాలయ్య ,చంద్రయ్య తమ సొంత ఖర్చులతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కులంలో పుట్టి నాటి నిరంకుశ నిజాం రాచరిక పాలనకు, జమీందారుల అణచివేతకు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం భూమికోసం పోరాడిన చాకలి ఐలమ్మ నేటి మహిళలందరికీ స్ఫూర్తి అని అన్నారు, గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.... ఆమె స్ఫూర్తితో కుటుంబాలలో చిచ్చు పెడుతున్న తాగుడు మహమ్మారిని నిర్మూలించాలని మహిళలకు పిలుపునిచ్చారు... మనకోసం మన గడ్డ కోసం పేదల కోసం పోరాటం చేసిన వ్యక్తులను మనం గుర్తుంచుకోవాలన్నారు... ఇంత గొప్ప వ్యక్తిత్వం ఇంత గొప్ప తెగువ ఉన్న ఐలమ్మ విగ్రహ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు...ఆత్మగౌరవానికి తెగువకు ప్రతీకైనా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటుచేసిన మర్రిగూడెం మండల కేంద్రానికి చెందిన వెంకటంపేట బాలయ్య సోదరులను అభినందించారు.. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విన్నమనేని రవీందర్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శీను, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస చంద్రశేఖర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలుకులపల్లి యాదయ్య, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య రజక సంఘం నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# నాయకపోడు గిరిజన సంస్కృతిని భావితరాలకు అందించాలి..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ములకలపల్లి, సెప్టెంబరు 26 జనంసాక్షి :**
నాయకపోడు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను బావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధారంలో పసుల బుచ్చయ్య ప్రోత్సాహంతో నాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ సంస్థ కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. నాయకపోడు గిరిజన ఆచార వ్యవహారాలు, సంస్కృతికి తిరిగి ప్రాణం పోయాలన్నదే వారి ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నాయకపోడుల ఆరాధ్య దేవతల తొడుగులను ప్రదర్శనలో ఉంచారన్నారు. ప్రధానంగా లక్ష్మీదేవర, కిట్టసామి, పోతురాజు, పంచపాండవుల తొడుగులతో పాటు గుర్రపోతు, లేడి, అశ్వం, పందిరాజు, ఎర్రగొండ రాకాసి, నల్లగొండ రాకాసి, రేఖపల్లి నాయక రాజ్యాన్ని ఏర్పాటు చేసిన ప్రోలయనాయకుడి ముఖతొడుగు, రాచకొండ పద్మనాయక రాజ్యాన్ని పాలించిన సింగబోయుడి ముఖతొడుగు, అనపోత నాయకుడు తొడుగులను ప్రదర్శించగా వాటిని కలెక్టర్ పరిశీలించారు. కుర్రాజులు, పందిరాజు, భీమన్న, గజాలు, గాంధారి, మైసమ్మపట్నం నాయకుడు కేవ్ పెయింటింగ్లను ప్రదర్శించగా వాటిని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకపోడు ఆచార వ్యవహారాలపై కలెక్టర్ మాట్లాడుతూ వీటితో పాటు ఇతర గృహోపకరణాల తయారీతో సంస్థ అభివృద్ధిని ఆర్థిక పురోగతిని పెంచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, జేడీఎం హరికృష్ణ,



ఎంపీడీవో, తహశీల్దార్ పుల్లారావు, నాయకపోడు ఆదివాసీ సేవాసంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పసుల బుచ్చయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు పూచి గోవర్ధన్, బోగి వీరాస్వామి, మాధారం కార్యదర్శి, గ్రామనాయకపోడు కులపెద్ద గణప సత్యనారాయణ, ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రెసిడెంట్ పసుల అంజన్ కుమార్, మట్ల రాంబాబు, కాసిని రాజయ్య, కుర్గా రాము తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ప్రతి ఒక్కరూ అమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన మహా నాయకురాలని అన్నారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వెట్టిచాకిరిని చూసి చలించిపోయారని, ప్రజలందరికి స్వేచ్ఛ కోసం, భూమి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి రాబోవు తరానికి గొప్ప అభివృద్ధిని అందించి వారు అసువులు బాసరని తెలిపారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని త్యాగాలు చేసిన త్యాగమూర్తులను, అసువులు బాపిన యోధులను స్మరిస్తూ జయంతి, వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత పాలకులు అందరినీ కట్టడి చేసి పాలించారని,ఇప్పుడు ప్రజారాజ్యం వచ్చిందని అందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టీఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సట్టు నాగయ్య, బి.ఉపేందర్, గుండారపు శ్రీను, మాచర్ల అచ్చయ్య, నిమ్మల శ్రీనివాస్,రావుల కోటయ్య చంద్రయ్య, పద్మ, కోడూరు నిర్మల, శైలజ,శివ, సైదులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణవీరనారిఐలమ్మస్ఫూర్తితో ప్రజాపాలన

**ఐలమ్మ 129 వ జయంతి వేడుకలో ఎమ్మెల్యేలు బిఎల్ఆర్,వేముల వీరేశం**


**మిర్యాలగూడ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :**
తెలంగాణలోభూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్ ముఖ్లు, రజాకార్లను గడగడ లాడించిన ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి



నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వం ప్రజాపాలనఅంది స్తుందని మిర్యాలగూడ,నకిరే కల్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,వేముల వీరేశంలు అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసిచాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూఆనాటి నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగు బలహీనవర్గాలపై దాడులుచేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని గుర్తుచేశారు.ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూ నిస్టులతో కలిసి ఐలమ్మ తిరుగులేని సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయానికి వీరవనితచాకలిఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని అదే విధంగా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి గౌరవించడం జరిగిందన్నారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తి తోరాష్ట్రంలోప్రజాపాలన కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీసభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుతమ్ముడ బోయిన అర్జున్, పొదిళ్ళ శ్రీనివాస్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ : కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనం సాక్షి ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జూలై (26)**
బయో మైనింగ్ విధానం ద్వారా చెత్త నియంత్రణ, శుద్ధి సాధ్యమని జిల్లా కలెక్టరు జితేష్ పటేల్ అన్నారు. గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం అన్న అంశం పై ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డుల్లో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు



పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్థాలు ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు,ప్లాస్టిక్ మెటీరియల్,రీసైక్లింగ్ చేయగలిగినవి, చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయని వివరించారు. గ్లాస్ ను కూడా ఫర్నేస్ లో వేసి రీసైకిల్ చేసి, అన్ని వేరు వేరు చేయగా వచ్చిన మెటీరియల్ ను వర్మీ కంపోస్ట్ గా మార్చగలిగే మ్యాన్యుర్ ను పార్కుల్లో మొక్కలకు, డివైడర్ లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందని చెప్పారు మిగిలిన రాళ్లను లో లెవెల్ ఏరియాను కప్పి పెట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తశుద్ధి అనంతరం డంపింగ్ యార్డ్ లోని కాళీ ప్రదేశాలలో సుబాబులు, జామాయిల్ సాగు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో ఆదాయ వనరులుగా బాంబో మొక్కలు మరియు బాదం మొక్కలు సాగు చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్ మరియు నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

- వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం
- వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 26, (జనం సాక్షి):**
విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు. మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, లివిద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందనిలి కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ కేజీ ఉల్లి ధర కేవలం రూ.35

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ప్రస్తుతం దేశవ్యాప్తంగా నాఫెడ్ ఉల్లిని ఆటోల ద్వారా కేజీని ప్రభుత్వం నిర్ధేశించిన ధర కేజీకి రూ.35 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. హొల్ సేల్ మార్కెట్లకు సైతం ఉల్లి రాక తగ్గిపోయిందని బ్రోకర్లు చెబుతున్నారు. రాజస్థాన్ జోధ్‌పూర్‌కు చెందిన మథానియా నుండి ఉల్లి రాక తగ్గటంతో నాశిక్ నుంచి వచ్చే ఉల్లిపై ఆధారపడినట్లు ఉల్లిపాయ బ్రోకర్ల సంఘం అధ్యక్షుడు మదన్ శర్మ వెల్లడిం చారు. దీంతో హైదరాబాదు మహా నగరంలో ఉల్లి వినియోగదారులకు పెరిగిన ధరల నుంచి ఉపశమనం కల్పించటంతో పాటు ధరల భారం నుంచి రక్షించేందుకు రైతు బజార్లు, కూరగాయల మార్కెట్ల వద్ద నాఫెడ్ ఉల్లి వ్యాన్లను ప్రజలకు అందుబాటులో ఉంచిందని తెలంగాణ, ఏపీ నాఫేడ్ హెడ్ జ్యోతి పాటిల్ అన్నారు.

## సరికొత్త గరిష్ఠాలకు సెన్సెక్స్-నిఫ్టీ..

- ఆ డేటా కోసం మార్కెట్ల ఎదురుచూపు..!!



**ముంబై, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈవారం భారీ బుల్ మ్నెమెంటంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బెంచ్ మార్క్ సూచీలు తమ సరికొత్త జీవితకాల గరిష్ఠాల గత రికార్డులను వరుసగా బద్ధలకొడుతూ ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఎఫ్ఎంసీజీ, ఐటీ, రియల్టీ రంగాలకు చెందిన షేర్లు భారీ ర్యాలీలో లాభాలను చూస్తున్నాయి. ఉదయం 9.35 గంటల సమయంలో బెంచ్ మార్క్ సూచీల రికార్డులను పరిశీలిస్తే.. సెన్సెక్స్ సూచీ 85372 పాయింట్ల మార్కును చేరుకోగా, మరో కీలక సూచీ నిఫ్టీ 26056 వద్ద తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఇదే క్రమంలో మిగిలిన బెంచ్ మార్క్ సూచీలు మాత్రం ఫ్లాట్ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ భారీగా 210 పాయింట్లకు పైగా నష్టంతో ఉండగా, నిఫ్టీ బ్యాంక్ సూచీ 3 పాయింట్ల స్వల్ప లాభంతో ముందుకు సాగుతోంది. నేడు ప్రధానంగా దేశీయ స్టాక్ మార్కెట్లు అమెరికా ప్రకటించనున్న ద్రవ్యోల్బణం డేటా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

ఎన్ఎస్ఈలో మారుతీ, టాటా కన్జూమర్, ఎస్బీఐలైఫ్, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, ఐటీసీ, నెస్లే, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఇన్ఫోసిస్, ఎయిర్ టెల్, టీసీఎస్, విప్రో, హెచ్సీఎల్ టెక్నాలజీస్, శ్రీరామ్ ఫైనాన్స్, బ్రిటానియా, బజాజ్ ఫిన్ సర్వ్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, సన్ ఫార్మా, యాక్సిస్ బ్యాంక్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా నేడు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో హీరో మోటార్స్, ఓఎన్జీసీ, పవర్ గ్రిడ్, హిందాల్కో, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, బీపీసీఎల్, అదానీ ఎంటర్ ప్రైజెస్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టైటాన్, ఎల్ టి, దివీస్ ల్యాబ్, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్బీఐ, కోటక్ బ్యాంక్ కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా నేడు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి.

# విపణి

## పడిలేచిన అనిల్ అంబానీ స్టాక్



**ముంబై, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** స్టాక్ మార్కెట్లు గడచిన రెండు రోజులుగా సరికొత్త రికార్డు గరిష్ఠాలకు చేరుకుని ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నింపుతున్నాయి. ఈ కోలాహలంలో అనిల్ అంబానీ కంపెనీలు సైతం పండుగ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అంబానీకి చెందిన లిస్టెడ్ కంపెనీల షేర్లు భారీగా లాభాలను చూస్తున్నాయి. ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలుకు ఉత్సాహం చూపటంతో వరుసగా అప్పర్ సర్క్యూట్ తాకుతూ పోతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్ల గురించే. కొన్ని వారాల కిందట ఈ కంపెనీ వ్యవహారంలో సెబీ సంచలన నిజాలను బయటపెట్టింది. దర్యాప్తులో భాగంగా కంపెనీ మాజీ అధికారులు, అనిల్ అంబానీతో పాటు ఇటీవల అతని తనయుడు అన్మోల్ అంబానీపై కూడా చర్యలు చేపట్టింది. ఈ షాక్ కారణంగా కంపెనీ షేర్లలో కొంత అమ్మకాలు నమోదైనప్పటికీ మళ్లీ కొనుగోళ్లు తిరిగి పుంజుకున్నాయి. గడచిన వారం రోజులుగా రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లు నిరంతరం అప్పర్ సర్క్యూట్ తాకుతున్నాయి.

నేడు ఇంట్రాడేలో కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకిన తర్వాత రూ.5.27 ధరకు చేరుకున్నాయి. ఐదు రోజుల ట్రేడింగ్ సమయంలో కంపెనీ షేర్లు ఏకంగా 22 శాతం పెరుగుదలను చూశాయి. రెండు రోజుల కిందట అనిల్ అంబానీ కుమారుడు అన్మోల్ పై సెబీ రూ.కోటి జరిమానా విధించిన సంగతి తెలిసిందే. దీనికి ముందు ఆగస్టులో రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో రుణాల పేరుతో జరిగిన నిధుల దుర్వినియోగం వ్యవహారంలో అనిల్ అంబానీపై రూ.25 కోట్లు జరిమానాను మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ విధించింది. అనిల్ అంబానీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటూ దివాలా తీసిన సమయంలో రియన్స్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్లు కుప్పకూలాయి. కంపెనీ షేర్ ధర ఏకంగా 95 శాతం పడిపోయింది. సెప్టెంబర్ 22, 2017న షేర్ ధర రూ.107 వద్ద ఉండగా.. ప్రస్తుతం అది తిరిగి పుంజుకుంటోంది. ప్రస్తుతం ఈ కంపెనీలో ప్రభుత్వ యాజమాన్యంలోని ఇన్సూరెన్స్ దిగ్గజం ఎల్ఐసికి 1.54% వాటాలు కూడా ఉన్నాయి. అనిల్ అంబానీ చాలా కాలం తర్వాత తిరిగి వ్యాపారవేత్తగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నంలో భాగంగా రుణాలను చెల్లిస్తూ అప్పుల ఊబిలో ఉన్న కంపెనీలను రివైవ్ చేస్తోంది. ఇది ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపటంతో పాటు కంపెనీల భవిష్యత్ కార్యాచరణపై సానుకూల ధృక్పదాన్ని కలిగిస్తోంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు) |
| చెన్నై | ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

## పండక్కి ఓలా ఈవీ సంసిద్ధం..

- కొత్త నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్..!!




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** భారతదేశంలో ఎలక్ట్రిక్ టూవీలర్ల వినియోగం వైపు ప్రజలు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో లక్షల మంది కొత్తగా పండక్కి ఈవీలను కొనుగోలు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా పుట్టుకొస్తున్న అనేక కంపెనీలతో పోటీ పడేందుకు ప్రముఖ ఆటగాళ్లు తమనుతాము సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో దేశంలో స్వీకరణను వేగవంతం చేయడానికి ఓలా ఎలక్ట్రిక్ కృషి చేస్తోంది. నేడు తన 'నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈవీల వ్యాప్తి తక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాలతో సహా టైర్-2, టైర్-3 నగరాల్లో కొనుగోళ్లను పెంచటం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. దీని కింద కంపెనీ దేశం అంతటా తన విక్రయాలను విస్తరించేందుకు 625 మంది భాగస్వాములను చేర్చుకుంది. పండుగ సీజన్‌కు ముందు 1,000 మంది భాగస్వాములను కలిగి ఉండాలని ప్లాన్ చేస్తోంది. కంపెనీ 2025 చివరి నాటికి సేల్స్ అండ్ సర్వీస్‌లలో 10,000 మంది భాగస్వాములను ఆన్-బోర్డింగ్ చేయడం ద్వారా తన నెట్‌వర్క్‌ను దూకుడుగా విస్తరించాలని నిర్ణయించింది. 'నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్' ఓలా ఎలక్ట్రిక్‌కి దాని పోటీదారులపై ఒక అంచుని ఇస్తుంది. ఎందుకంటే ప్రోగ్రామ్‌కు భాగస్వాముల నుంచి పరిమిత పెట్టుబడి అవసరం. ఆటోమోటివ్ పరిశ్రమలోని సాంప్రదాయ డీలర్‌షిప్ మోడల్‌తో పోలిస్తే వేగంగా స్కేల్ చేయవచ్చని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా దాదాపు 800 కంపెనీ స్టోర్లను నిర్వహిస్తోంది. అయితే కొత్తగా లాంచ్ చేసిన నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్ ద్వారా రాబోయే పండుగ సీజన్‌లో దాదాపు 1,800 సేల్స్ అండ్ సర్వీస్ టచ్ పాయింట్లను కలిగి ఉంటుంది. ఇది కంపెనీకి బలమైన నెట్‌వర్క్ అందించనుందని ఆటో నిపుణులు చెబుతున్నారు. డీ2సీ మోడల్ స్థిరమైన వ్యాపార వృద్ధిని నడపడంలో చాలా విజయవంతమైందని ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్, ఎండీ భవిష్ అగర్వాల్ వెల్లడించారు. ఎందుకంటే దీనికి భాగస్వాముల నుండి పరిమిత మూలధన పెట్టుబడి అవసరమని అన్నారు. తాజా కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా అతుకులు లేని సేల్స్ అండ్ ఆఫ్టర్ సేల్స్ అనుభవాన్ని అందించడానికి ఆన్‌బోర్డ్ భాగస్వాములను కొనసాగిస్తుంది. కంపెనీ తన రాబోయే రోడ్‌స్టర్ పోర్ట్‌ఫోలియో విక్రయాలు, సేవల కోసం ఈ ప్రోగ్రామ్‌ను మరింతగా ప్రభావితం చేస్తుంది. భారతదేశం అంతటా మోటార్‌సైకిల్ విభాగంలో ఈవీ వ్యాప్తిని మరింతగా పెంచుతుందని ఓలా వెల్లడించింది. కంపెనీ ఆకర్షణీయమైన ధరల పాయింట్‌లలో ఆరు ఆఫర్‌లతో విస్తృతమైన ఎస్1 పోర్ట్‌ఫోలియోను అందిస్తుంది. ప్రీమియం ఆఫర్‌లు ఎస్1 ప్రో రూ.1,34,999, ఎస్1 ఎయిర్ రూ.1,07,499 ధరలో ఉండగా.. మాస్ మార్కెట్ ఆఫర్‌లలో ఎస్1 ఎక్స్‌ం రూ.89,999, ఎస్1 ఎక్స్- 2 కేడబ్ల్యూహెచ్ రూ.74,999, 3 కేడబ్ల్యూహెచ్ రూ.87,999, 4 కేడబ్ల్యూహెచ్ రూ.101,999గా ఉన్నాయి. ఇదే క్రమంలో వివిధ కెపాసిటీలలో ధరల పాయింట్ల వద్ద రోడ్‌స్టర్ ఎక్స్, రోడ్‌స్టర్ మోడళ్లను మార్కెట్లో విక్రయిస్తోంది.

# జాతీయం అంతర్జాతీయం

## బెంగళూరు యవతి హత్య కేసులో నిందితుడు ముక్తిరంజన్ రాయ్ ఆత్మహత్య

**భువనేశ్వర్, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** బెంగళూరులో మహాలక్ష్మి(29) అనే యువతిని కిరాతకంగా హత్య చేసి ముక్కలుగా నరికి, ఫ్రిజ్‌లో ఉంచిన ఘటనలో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ హత్య తీవ్ర కలకలం రేపిన క్రమంలో నిందితుడి కోసం పోలీస్ బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ కేసులో నిందితుడి కోసం ఒడిశా, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో పోలీసు బృందాలు గాలిస్తున్న వేళ అతను ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిసింది. బెంగళూరును షాక్‌కు గురిచేసిన ఈ వ్యవహారంలో నిందితుడు ముక్తిరంజన్ రాయ్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అతడు ఒడిశాలోని భద్రక్ జిల్లాలో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. బెంగళూరులోని బాధితురాలకి ఉన్న ముగ్గురు ముఖ్యమైన స్నేహితుల్లో ఒకడైన ముక్తి రంజన్ రాయ్.. ఈ కేసులో ప్రధాన అనుమానితుడిగా ఉన్నాడు. బెంగళూరులోని నెలమంగల సమీపంలో యువతిని ముక్కలుగా నరికి, రిఫ్రిజిరేటర్‌లో కుక్కి.. 'సడోమా సూకిస్ట్‌క్' అనే నేరస్వభావంతో నిందితుడు రగిలిపోయినట్లు వైద్య నిపుణులు గుర్తించారు.

## బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లు వాడితే..

## ఆ దేశాలపై అణుదాడి చేస్తాం



- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

**మాస్కో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** అణ్వాయుధాల వాడకం విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొత్త సిద్ధాంతాన్ని ప్రకటించారు. ఏ సమయంలో ఎప్పుడు, ఎందుకు అణ్వాయుధం వాడుతామో ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ అణ్వాయుధ రహిత దేశం నుంచి తమపై దాడి జరిగితే, ఆ దాడికి అణ్వాయుధ దేశం మద్దతు ఇస్తే, దాన్ని సంయుక్త దాడిగా పరిగణిస్తామని, ఆ సందర్భంలో తాము అణ్వాయుధాన్ని వాడనున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశమని, ఒకవేళ ఆ దేశం కనుక అణు దాడిలో పాల్గొంటే, దానిపై న్యూక్లియర్ వెపన్ ప్రయోగించే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. పశ్చిమ దేశాలు అందిస్తున్న లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఒకవేళ ఉక్రెయిన్ వాడితే, అప్పుడు ఆ దేశంపై అణు బాంబుతో దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. బుధవారం నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ ఉన్నతాధికారులతో చర్చించిన ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఒకవేళ రష్యాపై భారీ స్థాయిలో మిస్సైల్ లేదా వైమానిక దాడి జరిగితే, దాని గురించి సమగ్రమైన సమాచారం అందితే, అప్పుడు అణ్వాయుధాన్ని వాడుతామని అన్నారు. రష్యాతో పాటు మిత్రదేశమైన బెలారస్‌పై కూడా దాడి జరిగితే తిప్పికొడుతామన్నారు. శత్రు దేశాలు ఒకవేళ బాలిస్టిక్ లేదా క్రూయిజ్ మిస్సైళ్ల, లేదా వ్యూహాత్మక వైమానిక దాడి, డ్రోన్లను వినియోగించినా.. ఆ దేశాలపై అణ్వాయుధాలతో అటాక్ చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే తాము ప్రకటించిన కొత్త అణు సిద్ధాంతం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని మాత్రం పుతిన్ స్పష్టం చేయలేదు.

## కాల్పుల విరమణ అవసరం లేదు

- ఇజ్రాయిల్ ప్రధాని



**గాజా, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** లెబానన్‌పై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. 21 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని అగ్రదేశాలు అమెరికా, బ్రిటన్ కోరినా.. వెనక్కి తగ్గేది లేదని ఇజ్రాయిల్ పేర్కొన్నది. అన్ని దళాలు పూర్తి స్థాయిలో ఫైటింగ్ చేస్తున్నాయని ఇజ్రాయిల్ మిలిటరీ తెలిపింది. పోరాటాన్ని ఆపవద్దు అని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యూ ఆదేశించారు. ఇజ్రాయిల్ మిలిటరీ దళాలు దక్షిణ లెబనాన్‌లో సుమారు 75 హిజ్‌బొల్లా టార్గెట్లను పేల్చివేసినట్లు తెలుస్తోంది. తాజా దాడుల్లో సుమారు 13 మంది మరణించినట్లు లెబనీస్ ఆరోగ్యశాఖ తెలిపింది. ఇజ్రాయిల్, హిజ్‌బొల్లా మధ్య గత కొన్ని రోజుల నుంచి రోజూ సరిహద్దు కాల్పులు జరుగుతున్న విషయం తెలిసిందే.

## పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణపై ఆగ్రహం

- టెండర్లను వెంటనే రద్దు చేయాల్సిందే
- ప్రతులను దగ్గం చేసి సిఐటియు ఆందోళన

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణకు ఇచ్చిన టెండర్స్ ను రద్దు చేయాలని హాస్పిటల్ వద్ద గురువారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టెండర్స్ ప్రతులను దగ్ధం చేశారు. సిఐటియు ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ పోర్టు ఏర్పడి 50సంవత్సరాల తరువాత వచ్చిన లాభాలతో పోర్టు గో÷-డలెన్ జూబ్లీ హాస్పిటల్ 150 పడకల సామర్థ్యంతో సమర్ధవంతంగా పోర్టు డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్చి క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 35వేల కుటుంబాలకు సేవలందిస్తున్నదని తెలిపారు. పోర్టు ఈ సంవత్సరం రూ.386 కోట్లు లాభం వచ్చిందని, అలాగే రూ.171 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కట్టామని చెప్పారు. రిజర్వ్ ఫండ్ కూడా ఉన్నాయి కాబట్టి పోర్టు సోంత నిధులతో అభివఅద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## రిజర్వేషన్ల రద్దు బిజెపి లక్ష్యం

- మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్య




**న్యూఢిల్లీ, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసేందుకు కాషాయ పార్టీ వెనకాడదని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్యానించారు. ఎప్పటికైనా బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, కేంద్రంలో భాజపా సర్కార్‌పై .చిందంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని.. భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై అడిగిన ప్రశ్నకు చిదంబరం స్పందించారు. రాజ్యాంగాన్ని భాజపా కచ్చితంగా సవరిస్తుంది. అందుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించారు. డిజిటల్ లావాదేవీలు భారత్ సాధించిన పురోగతిని ఉద్దేశిస్తూ మోదీ సర్కార్‌ను చిదంబరం అభినందించారు. నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయి. ఇది అభినందించదగిన విషయం. అయితే.. జర్మనీ, యూరప్‌లలో పూర్తిగా నగదురహిత సమాజం ఏర్పడలేదు. ఇక్కడ కూడా అంతే. పెద్దనోట్ల రద్దు ప్రకటన నాటికి చెలామణిలో ఉన్న నగదు రూ.16-17 లక్షల కోట్లు. నేడు అది రూ. 34 లక్షల కోట్లకు చేరింది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో డిజిటల్ పేమెంట్‌కు బదులు.. ప్రజలు నగదు కోరుకుంటున్నారు. దాన్ని వారినుంచి దూరం చేయలేం అని పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో భారీ వర్షాలు

- ప్రధాని పుణె పర్యటన రద్దు

**ముంబై, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** మహారాష్ట్రలో వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ముంబయి సహా పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైన వేళ శుక్రవారం వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో ప్రధాని మోడి పుణె పర్యటన రద్దయింది. ఇప్పటికే మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ఇచ్చింది. ప్రధాని ఈ రోజు పూణెలికు చేరుకుని అక్కడ రూ. 22 వేల 900 కోట్ల విలువైన పథకాలను ప్రారంభించి, శంకుస్థాపన చేయాల్సింది. దీంతో పాటు పుణె వాసులకు మెట్రో సర్వీస్ ప్రారంభం కావల్సి ఉంది. స్వర్‌గేట్‌ను డిస్ట్రిక్ట్ కోర్టును కలిపే భూగర్భ మెట్రోను ప్రధాని మోడి ప్రారంభించాలని ప్లాన్ చేసుకున్నారు. దీంతో పాటు భిడే వాడాలో మరిన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించాల్సి ఉంది. పీఎం మోడీ పర్యటన కోసం, పూణెళి పరిపాలన నుండి ఒక ఉత్తర్వు జారీ చేయబడింది. నది వైపు ప్రాంతం, భిడే వంతెనను పార్కింగ్ కోసం సేకరించారు. దీని కారణంగా ప్రజలు భారీ ట్రాఫిక్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పుణెలో ప్రధానమంత్రి మోడీ పర్యటన రద్దయింది. ఇకపోతే ముంబైలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వానతో ముంబై అతలాకుతలం అయ్యింది. బుధవారం నుంచి గురువారం తెల్లవారుజాము వరకు వర్షం దంచికొట్టింది. ఈ నేపథ్యంలో గురువారం పుణె, ముంబైలోని విద్యాసంస్థలకు సెలవు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ముంబైలోని పలు లోతట్టు ప్రాంతాలను భారీ వరదలు ముంచెత్తాయి. రోడ్లు రహదారులు జలయమయ్యాయి. దీంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా ముంబ్రా బైపాస్ వద్ద రాత్రి 11.30 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్‌కు జామ్ అయ్యింది. అగ్నిమాపక అధికారి స్వప్నిల్ సర్నోబత్ మాట్లాడుతూ.. దాదాపు 3 గంటలపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని, ఈ సమయంలో ట్రాఫిక్ విభాగం కూడా ట్రాఫిక్‌ను ఒకవైపు నుంచి నియంత్రించిందని, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని.. రోడ్డుపై రాళ్లను జేసీబీతో తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేసినట్లు తెలిపారు. ఇక, పలు చోట్ల రైలు పట్టాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో సబర్బన్ రైళ్లను నిలిపివేశారు. అలాగే, పలు విమానాల దారి మళ్లించారు. రానున్న మరికొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముంబైకి ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

## విమానాల పొగతో భూమిపై పెరుగుతున్న ఉష్ణోగ్రతలు!



**లండన్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** విమానాల నుంచి వెలువడే పొగ మేఘాలు ఆకాశంలో దుప్పటి మాదిరిగా పని చేస్తాయని, ఫలితంగా భూమిపై ఉష్ణోగ్రతలు పెరుగుతాయని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు హెచ్చరించారు. ఈ మేఘాలను తగ్గిస్తే, భూమి వేడెక్కడంలో వైమానిక రంగం చూపే ప్రభావం 40 శాతం తగ్గుతుందని చెప్పారు. చల్లని, తేమ గల గగనతలంలో విమానాలు ప్రయాణిం చినపుడు నిరంతరాయమైన మేఘం కమ్ముకుం టుందన్నారు. దీనిని నివారించడం కోసం విమానాలు తమ మార్గాలను మార్చుకోవాలని సలహా ఇచ్చారు. ఐదేండ్లలో చేపట్టాల్సిన చర్యలను తాము సిఫారసు చేశామని, వీటి ప్రభావాన్ని పరీక్షించడం కోసం వైమానిక పరిశ్రమ కృషి చేయాలనిపరిశోధకుల సంయుక్త నివేదిక కోరింది.

# కోపం ఉంటే మాపై చూపండి.. ప్రజలపై వద్దు

- సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు
- కాంగ్రెస్ సర్కార్ తీరుపై ఆగ్రహం.. ఉప ఎన్నికలొస్తాయని జోస్యం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** కోపం ఉంటే మాపై చూపండి ప్రజలపై కాదు అంటూ సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆవేద వ్యక్తం చేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాలో పాల్గొన్నారు. తిరిగి వెళుతూ ప్రగతిభవన్ లో మీడియాతో మాట్లాడారు. సిరిసిల్ల నియోజకవర్గంలో గతంలో పలు మహిళ స్వశక్తి సంఘాలకు రేషన్ షాపులు అలాట్మెంట్ ఇవ్వడం జరిగింది అన్నారు. కుట్రపూరితంగా తొలగించారని ఆరోపించారు. అధికారులు ఏకపక్షంగా మాట్లాడుతున్నారంటూ ఆరోపించారు. బతుకమ్మ చీర విషయంలో ప్రభుత్వ వ్యవహారంపై మండిపడ్డారు. ఎవరికిచ్చిన సిరిసిల్ల నేతన్నల ఉపాధిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గతంలో తాము లక్ష 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చేసిన పనులు చెప్పుకోకపోవడంలో తమ నాయకులు విఫలమైనట్లు తెలిపారు. హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. సొంత సోదరునికి 30 రోజుల ముందు నోటీసులు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రజల విషయంలో వివక్షపూరితంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ప్రశ్నకు సమాధానం గా ఫార్మసిటి విషయంలో సేకరించిన 14వేల ఎకరాల భూమి విషయంలో రద్దు చేస్తామంటూ గతంలో కాంగ్రెస్ నాయకులు వివిధ వేదిక ద్వారా తెలిపారని అన్నారు. ఈ విషయంలో కోర్టును కూడా తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమ ప్రభుత్వం హైదరాబాదులో నిర్మించిన 40 వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందుబాటులో ఉన్నాయని తక్షణం నిరాశ్రయులు అయిన పేదలకు అక్కడ వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు వెనక్కి చేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ వైపు దారిమళ్లిస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తమ లీగల్ సెల్ టీం అండగా నిలబడుతుంది అన్నారు. త్వరలో జరగనున్న పార్టీ సమావేశంలో కూడా ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించడం తెలిపారు. ప్రజల తరపున పోరాడడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా కార్యదర్శి తోట ఆగయ్య పలువు నాయకులు పాల్గొన్నారు.



# కేటీఆర్ మాట్లాడే ముందు నేతన్నలకు క్షమాపణ చెప్పాలి

**నేతన్నలను ఆదుకున్న ది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**జిల్లాలో జరిగిన అవినీతి మొత్తం బయటప పెడుతాం**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ మాట్లాడే ముందు సిరిసిల్ల నేతలకు క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల విషయంలో మాట్లాడే ముందు 190 కోట్ల బకాయిలు పెట్టి పోయినందుకు నేతన్నలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నేతన్నలను ఆదుకుందని గుర్తు చేశారు. కోటి 30 లక్షల ఆర్డర్ ఇస్తోందని అన్నారు. కేటీఆర్ మరోసారి మభ్య పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను నమ్మబోరని అన్నారు. కేటీఆర్ ఇకనైనా అహంకారాన్ని వీడి బుద్ధి మార్చుకోవాలని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ స్కీములు స్కాములే నని హైడ్రాతో ప్రజల సంపాదన కాపాడే ప్రయత్నం చేస్తుంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈర్ష ద్వేషాలతో ఉన్న కేటీఆర్ తండ్రి కేసిఆర్ మూడుసార్లు సమావేశం జరిగిన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కక్ష సాధింపు అని ప్రచారం చేస్తున్న కేటీఆర్ రేషన్ డీలర్ల నియామకాల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోకపోవడం వల్లే తాము పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు తమ నిర్వహిస్తుంటే ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన వాస్తవాలను త్వరలోనే బయటకు తీస్తామని కేటీఆర్ వారికి సమాధానం చెప్పవలసి ఉంటుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, సంగీత శ్రీనివాస్, వెలుముల స్వరూప, వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, కత్తెర దేవదాస్, హాలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఔషధ ఉత్పత్తులకు గమ్యస్థానంగా ఎదిగిన తెలంగాణా



## ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** ఔషధ ఉత్పత్తులు, ఎగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉండగా తెలంగాణా రాష్ట్రం ఫార్మా మ్యాన్యుఫక్చరింగ్ హబ్ గా ఎదుగుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం ఆయన హైటెక్స్ లో 'ఇండియా ల్యాబ్ ఎక్స్ పో-2024' ను ప్రారంభించిన అనంతరం ఔషధ పరిశ్రమ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా సమయంలో నాలుగు వ్యాక్సిన్లు దేశంలో తయారు కాగా మూడు హైదరాబాద్ లోనే ఉత్పత్తి అయ్యాయని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గుర్తు చేసారు.అన్ని రకాల వ్యాక్సిన్లలో దేశంలో మూడో వంతు ఇక్కడి నుంచే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. ఔషధ ఉత్పత్తుల్లో 30 శాతం ఇక్కడే తయారవుతున్నాయని వివరించారు. విదేశాలకు ఎగుమతి అయ్యే మందులలో 40 శాతం వాటా రాష్ట్రానిదేనని ఆయన పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఎగుమతుల్లో 50 శాతం తెలంగాణా నుంచే వెళ్లడం గర్వకారణమని శ్రీధర్ బాబు తెలిపారు. లైఫ్ సైన్సెస్, మెడ్ టెక్ అంకుర సంస్థల్లో తెలంగాణా వాటా 19 శాతంగా నమోదైందని చెప్పారు. గడచిన నాలుగేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇక్కడి పారిశ్రామిక అనుకూల వాతావరణం కారణంగా ఫార్మా, లైఫ్ సైన్స్ స్ సంస్థలు తెలంగాణాను ముఖ్యమైన గమ్యస్థానంగా భావిస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్ ఎస్ ఈ రంగంలో పరిశ్రమల స్థాపనకు తెలంగాణా రాష్ట్రం అత్యంత అనుకూలంగా ఉందని, మానవ వనరులకు కొదవే లేదని వెల్లడించారు. జినోమ్ వ్యాలీ నాలుగో దశ విస్తరణకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, పారిశ్రామిక వేత్తలు లైఫ్ సైన్సెస్ లో పెట్టుబడులు పెట్టడం ద్వారా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ల్యాబ్ ఎక్స్ పోలో 25 దేశాల నుంచి 25 వేల ఉత్పత్తులు ప్రదర్శనకు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఫార్మా రంగ ప్రముఖులు భూపిందర్ సింగ్, హర్షిత్ షా, డా. ఎస్వీ వీరమణి తదిరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి చేపట్టాలి..

**సిపిఎం జిలా కార్యదర్శి ముషం రమేష్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వేములవాడలోని ప్రధాన రోడ్ల వెడల్పు పనులు వెంటనే ప్రారంభించాలని,ఆగిన.బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. గురువారం వేములవాడ సిపిఎం పట్టణ శాఖ మహాసభలలో ఆయన పాల్గొన్నారు.ఈ మహాసభలలో వేములవాడ పట్టణ సిపిఎం కార్యదర్శిగా ముక్తికాంత అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషము రమేష్ మాట్లాడుతూ వేములవాడలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా దక్షిణ కాశీగా పేరందిన వేములవాడలో ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండడం వలన భక్తులకు రాకపోగలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక దఫాలుగా రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపడతామని దానికి అవసరమైన అన్ని నిధులు కేటాయిస్తామని గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలతో మభ్యపెడుతూ రావడం జరుగుతుందన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమాలు మాత్రం యుద్ధ ప్రాతిపదికంగా తీసుకోవడం లేదని వెంటనే రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. మూలవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి మూడు సంవత్సరాలైనా పూర్తి కావడం లేదన్నారు. వేములవాడలో ఎంతోమంది నిరుపేదలు ఇల్లు లేక ఇప్పటికే అనేక దఫాలుగా ప్రభుత్వానికి అధికారులకు ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందనీ గత పది సంవత్సరాల నుండి ఒకరికి కూడా ఇల్లు ఇచ్చిన పాపాన ప్రభుత్వం పోలేదన్నారు. వేములవాడలోనీ నంది కామన్ వద్ద నిర్మాణాన్ని తలపెట్టిన డబల్ బెడ్ రూంలు స్లాబ్ వరకు పోసి వదిలి వేశారని, అవి శిథిల అవస్థకు చేరుకున్నాయన్నారు. వాటిని వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని దేవస్థానం ఆధీనంలో ఉన్న భక్తులకు ఇచ్చే గదులు పరిశుభ్రత లేక సరియైన వసతులు లేక చెత్తా చెదారములతో గదులు అద్దెకు తీసుకొని ఉండే భక్తులు ఉండడానికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయని ఈ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కరించాలని అయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగుమంటి ఎల్లారెడ్డి, మల్లారం ప్రశాంత్, గుర్రం అశోక్, చిలుక బాబు, పరుశరాములు నగేష్ సిరిమల్ల సత్యం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక**
**పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**



**గోదావరిఖని (జనంసాక్షి) :** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా చేపట్టాలి

**మంథని ఆర్డీఓ హనుమాన్ నాయక్**



**ముత్తారం(జనంసాక్షి) :** ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలని మంథని ఆర్డీఓ హనుమాన్ నాయక్ అన్నారు. గురువారం రోజున ముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయానికి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలు ముత్తారం తహసీల్దార్ బి సుమన్ ను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు జాబితా సమగ్ర సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామలలోని ప్రత్యేక ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని బూత్ లెవల్ అధికారులకు తగు సూచనలు చేశారు.ఓటర్ జాబితా సర్వేపై బూత్ లెవల్ ఆఫీసర్లు అయిన అంగన్వాడీ టీచర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఉండాలని సూచించారు. అదే కాకుండా నేషనల్ హైవే నిర్మాణ పనుల్లో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలపై పరిష్కరించడం జరుగుతుందని. అందులోనే భాగంగా 76% మందికి నష్టపరిహారం డబ్బులు అందించడం జరిగిందని 24 శాతం మంది అనేక విధాములైన భూ సమస్యలతో డబ్బులు రాని రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా సమస్యల పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గంగాపురి సమీపంలో ఇసుక లారీ బోల్తా


**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని గంగపురి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. అడవి సోమన పల్లి నుండి కరీంనగర్ కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగపురి గ్రామ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది. డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న స్థానికులు,తోటి లారీ డ్రైవర్లు... క్యాబిన్?లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి ఊపిరి పీల్చుకు న్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మాత తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**ముస్తాబాద్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండలం పోతుగల్ ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తు తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా, వైద్యాధికారి వసంతరావు ప్రభుత్వ దవఖానను పరిశీలించి ప్రజలకు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోతుగల్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ గీతాంజలి పనితీరు బాగుంది ప్రజలకు అందుబాటులో ఉండిసేవలు అందిస్తున్నారు, సిబ్బంది కూడా చాలా బాగా పనిచేస్తున్నారు, రికార్డులను పరిశీలించారు స్టోర్ రూమ్ను పరికరాలను, చూడడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ గీతాంజలి జిల్లా వైద్యుత్కారిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాల్ , స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు

# ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలి




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ((జనంసాక్షి):** వేములవాడలోని తెలంగాణ చౌరస్తాలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలాన్నారు.ఆమె ఆశయ సాధన కోసం పాటుపడదమన్నారు.భూస్వాములకు పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు.భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ పోరాటం చేసిందని,తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తి ఇచ్చిన దీరవనిత ఐలమ్మ అన్నారు.ఈ తరంవారు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకు పోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవీంద్ర భారతిలో చాకలి ఐలమ్మ నాటక ప్రదర్శనలో పాల్గొని అదే రోజున కోఠిలోని ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఆమె మనుమరాలను బిసి కమిషన్ మెంబర్గా నియమించారని,ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు దక్కిన గౌరవమన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులను అమరుల కుటుంబాలకు వారు పట్టించుకోలేదని,ప్రజా ప్రభుత్వంలో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోతున్నమని,ఉద్యమకారులకు పెద్ద పీట వేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రజక సంఘం కుల సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకోసం.. వాటర్ ట్యాంకెక్కిన డీలర్లు


**అధికారులు న్యాయం చేయాలని నిరసన**




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** తమ రేషన్ షాపులు తమకే కేటాయించాలని కోరుతూ గతంలో పనిచేసిన తాత్కాలిక రేషన్ డీలర్లు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనకు దిగారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సాయి నగర్ వాటర్ ట్యాంక్ పై పెట్రోల్ బాటలతో నిరసనకు దిగారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో ని సాయి నగర్ వాటర్ ట్యాంకు వద్ద గతంలో స్వశక్తి సంఘాల దారం తాత్కాలిక రేషన్ డీలర్లుగా జిల్లాలో పనిచేసిన సిరిసిల్ల, తంగళ్ళపల్లి ,ముస్తాబాద్ మండలాలకు చెందిన పలువురు రేషన్ డీలర్ లు ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. గత కొన్ని రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేషన్ షాప్ డీలర్ల నియామకం వ్యవహారంపై వివాదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గతంలో రేషన్ నిర్వహణ కోసం రాత పరీక్షలు నిర్వహించారు. ఉదయం10 గంటల ప్రాంతంలో ప్రాంతంలో ప్రారంభమైన ఆందోళన సుమారు నాలుగు గంటల పాటు కొనసాగింది. చివరకు శాంతించిన ఆందోళనకారులు వాటర్ ట్యాంక్ దిగారు.

# స్థానికులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలి

## ఆర్ఎఫ్‌సిఎల్ జిఏంకు వినతి



**గోదావరిఖని (జనంసాక్షి) :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఆర్ ఎఫ్ సి ఎల్ సి.జి.ఎం.ఉదయ్ రాజ్ హంసన్ కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థానికేతరులను ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ నుండి తొలగించి వారి స్థానంలో స్థానిక యువతకు 80% ఉద్యోగాలు కల్పించాలని డిమాండు నోటీసు పత్రాన్ని అందజేశారు. అనంతరం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడుతూ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే ఆశతో స్థానిక యువత , ప్రజాప్రతినిధుల ఆందోళనల ఫలితంగా ఇంతకుముందు మూతపడిన ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆర్ ఎఫ్ సి ఎల్ పేరుతో పునఃప్రారంభించబడితే, స్థానిక కర్మాగారంలోని అన్ని చోట్లా స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పించి, ఈ ప్రాంత నిరుద్యోగ యువతను ఆగం చేశారని, రామగుండంలో ఫ్యాక్టరీ పునఃప్రారంభ నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్థానికేతరులకు యాజమాన్యం ఉద్యోగాలు కల్పించిందని, స్థానికుల నుండి భూములు తీసుకోవడమే కాక ఫ్యాక్టరీ నుండి వెలువడే కలుషితమైన నీరు, గాలి మరియు ఇతర ప్రమాదకరమైన వాయువులు పీలుస్తున్న స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ, ఈ సందర్భంలో స్థానికేతరులందరినీ కర్మాగారం నుండి తొలగించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన తదుపరి చర్యలు అక్టోబర్ 1, 2024 లోపు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆ తర్వాతి రోజు నుండి స్థానిక నిరుద్యోగ యువతకు ఆర్ఎఫ్ సి ఎల్ లో 80% ఉద్యోగాలు వచ్చేంత వరకు శాంతియుతంగా దశల వారిగా ఆందోళనలు చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించామని అన్నారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

శుక్రవారం
27 సెప్టెంబర్ 2024
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org
ఆట
JANAMSAKSHI DAILY

# రిటైర్మెంట్ ప్రకటించిన షకీబ్ అల్ హసన్



కాన్పూర్: బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్.. టీ20 క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. తక్షణమే తన నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. ఒకవేళ స్వదేశంలో ఫేర్‌మ్యాచ్ లేకుంటే, అప్పుడు కాన్పూర్‌లో భారత్‌తో జరిగే రెండో టెస్టు మ్యాచ్ తనకు చివరిది అవుతుందని పేర్కొన్నారు. 37 ఏళ్ల షకీబ్ 129 టీ20లు ఆడారు. టీ20 వరల్డ్‌కప్ సమయంలోనే చివరి టీ20 మ్యాచ్ ఆడేశానని, సెలెక్టర్లతో ఈ అంశాన్ని చర్చించానని, 2026 వరల్డ్‌కప్‌ను గమనిస్తే, ఇక జట్టు నుంచి తప్పుకోవడం సబబే అని అర్థమవుతోందన్నారు. షకీబ్ మొత్తం 69 టెస్టులు ఆడాడు. వాటిల్లో 4453 పరుగులు చేశాడు. 242 వికెట్లు కూడా తీశాడు. మీర్పూర్‌లో చివరి టెస్టు ఆడాలన్న కోరికను క్రికెట్ బోర్డుకు చెప్పానని, వాళ్లు అంగీకరించారని, బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఒకవేళ అలా జరగకుంటే, కాన్పూర్‌లో భారత్‌తో జరిగే టెస్టు తనకు చివరిదని తెలిపారు. ఇటీవల బంగ్లాదేశ్‌లో షకీబ్ హసన్‌పై మర్డర్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

# ప్రధాని సమక్షంలో చెస్ ఆడిన ప్రజ్ఞానంద్, అర్జున్

నాలుగు రోజుల క్రితం బుడాపెస్ట్ (హంగేరి) వేదికగా ముగిసిన ప్రతిష్టాత్మక 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్, మహిళల విభాగాల్లో భారత యువ చెస్ క్రీడాకారులు చారిత్రాత్మక విజయాలు అందుకున్న సంగతి తెలిసిందే. స్వర్ణాలు గెలిచిన భారత బృందం టోర్నమెంట్ అనంతరం స్వదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిశారు. వైశాలి, హారిక, తానియా, విదిత్, సచ్‌దేవ్, ప్రజ్ఞానంద, అర్జున్ ఇరిగేశి సహా స్వర్ణం గెలిచిన క్రీడాకారులతో మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గేమ్‌లో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారందరినీ పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు. ఇక ప్రధాని సమక్షంలో ప్రజ్ఞానంద్, అర్జున్ ఓ గేమ్ కూడా ఆడారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రధానికి చెస్ బోర్డును గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్‌గా మారింది.

మరోవైపు స్వర్ణాలు గెలిచిన భారత బృందానికి ఆలిండియా చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్) రూ.3.2 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. 97 ఏండ్ల చెస్ ఒలింపియాడ్ చరిత్రలో చారిత్రక విజయం సాధించిన భారత చదరంగ వీరులకు సన్మానం సందర్భంగా ఏఐసీఎఫ్ అధ్యక్షుడు నితిన్ నారంగ్ నగదు బహుమతి ప్రకటన చేశారు.





## ఇకనైనా ఆపేయండి

హంగేరిలో ముగిసిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన భారత బృందంపై ప్రశంసలు కురుస్తున్నాయి. 21 ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ పసిడి కొల్లగొట్టిన అబ్బాయిల, అమ్మాయిల జట్లను ప్రధాని నరేంద్ర మోడీ ఆకాశానికెత్తేశారు. చదరంగంలో మన ఆధిపత్యాన్ని మరోసారి చాటారంటూ వాళ్లను ప్రధాని పొగిడారు. ఈ సందర్భంగా యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫలానా ఆట గొప్పది అంటూ ఏది ఉండదని ప్రజ్ఞానంద అన్నాడు. అంతేకాదు తన దృష్టిలో క్రికెట్ కూడా కష్టమైనదేనని ఈ కుర్ర గ్రాండ్‌మాస్టర్ తెలిపాడు. 'మేము చరిత్రలో నిలిచిపోయేంతటి విజయం సాధించాం. ఏకంగా రెండు స్వర్ణ పతకాలు సాధించాం. ఇక చెస్ అనే కాదు క్రికెట్ కూడా చాలా కష్టమైన ఆటే. నా దృష్టిలో ఆటలను ఒకదానితో మరొకదాన్ని పోల్చడం మంచిది కాదు.

ఎందుకంటే.. ప్రతి ఆట కష్టమైనదే' అని ప్రజ్ఞానంద వెల్లడించాడు. 64 గడుల చదరంగం ఆటలో భారత యువకెరటాలు అద్భుతం చేశారు. హంగేరిలోని బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో పసిడి పతకాలతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు.

# బూమ్రాకు విశ్రాంతి

టీ20 వరల్డ్ కప్ తర్వాత సొంతగడ్డపై తొలి టెస్టు సిరీస్ విజయంపై కన్నేసింది భారత జట్టు. చెపాక్ స్టేడియంలో బంగ్లాదేశ్ భరతం పట్టిన టీమిండియా కాన్పూర్ టెస్టులోనూ విజయ గర్జనకు సిద్ధమవుతోంది. అయితే.. కాన్పూర్‌లో స్పిన్నర్లు కీలకం కానున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అందుకని ఈ మ్యాచ్‌లో మూడో స్పిన్నర్‌గా ఎవరిని ఆడించాలి?, ఏ పేసర్‌ను పక్కన పెట్టేయాలి? అనే విషయమై కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌లు సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఆటగాడు, కామెంటేటర్ అయిన సంజయ్ మంజ్రేకర్ తుది జట్టును ఎంపిక చేశాడు. లోకల్ బాయ్ అయిన కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఉండాలని సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. 'కాన్పూర్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి.. మూడో స్పిన్నర్‌గా కుల్దీప్‌ను ఆడించాలి. ఇక్కడి నల్ల మట్టి పిచ్‌పై కుల్దీప్ చాలా ప్రభావం చూపిస్తాడు. అందుకని అక్షర్ పటేల్ బదులు అతడినే ఆడించాలి అని' ఆయన అభిప్రాయ పడ్డాడు.

అయితే.. కోచ్, కెప్టెన్‌లు మాత్రం ఆకాశ్ దీప్‌ను పక్కన పెట్టేసి.. అశ్విన్, జడేజాకు తోడుగా కుల్దీప్ లేదా అక్షర్ పటేల్‌లలో ఒకరిని తీసుకోవాలని అనుకుంటున్నారు. సొంత గడ్డపై మెరుగైన రికార్డు.. ఈ మధ్య నిలకడగా రాణిస్తున్న చైనామన్ బౌలర్ కుల్దీప్ వైపే వీళ్లిద్దరూ మొగ్గే అవకాశం ఉంది. అదే జరిగితే.. అక్షర్‌కు మరసారి ఎదురుచూపు తప్పదు. న్యూజిలాండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌పై అతడు ఆశలు పెట్టుకోవాల్సి ఉంటుంది.

తొలి టెస్టులో బంగ్లాదేశ్‌ను 280 పరుగుల తేడాతో ఓడించిన భారత్ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానం పదిలం చేసుకుంది. ఇక కాన్పూర్‌లోనూ జయభేరి మోగిస్తే టీమిండియా ఫైనల్‌కు మరింత చేరువైంది. న్యూజిలాండ్, ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ రోహిత్ సేన గెలిచిందంటే లార్డ్స్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడడం పక్కా.



పొట్టి ఫార్మాట్‌కు పిచ్చి క్రేజ్ తెచ్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖగూ%) మ్యాచ్‌లే కాదు మెగా వేలంపై కూడా అభిమానుల్లో ఎనలేని ఆసక్తి ఉంటుంది. అందుకని ప్రతిమూడేండ్లకు ఓసారి జరిగే మెగా వేలం కోసం ఫ్రాంచైజీలే కాదు ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. సో.. ఇప్పుడు అందరి కళ్లన్నీ 18వ సీజన్‌కు ముందు నిర్వహించనున్న మెగా ఆక్షన్ మీదనే ఉన్నాయి.

**భారత స్క్వాడ్ :** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, బుమ్రా, ఆకాశ్ దీప్, యశ్ దయాల్.

# వినేశ్ ఫొగాట్‌కు షాక్

## నోటీసులిచ్చిన యాంటీ డోపింగ్ ఏజెన్సీ



రాజకీయాల్లో అడుగుపెట్టిన మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అసెంబ్లీ ఎన్నికల కసరత్తు మొదలెట్టింది. హర్యానాలోని జులనా నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న రోడ్‌షోలు నిర్వహిస్తూ.. ప్రత్యర్థులపై మాటల తూటాలు పేలుస్తోంది. అయితే.. రాజకీయాల్లో వడివడిగా అడుగులు వేస్తున్న వినేశ్‌కు పెద్ద షాక్ తగిలింది. యాంటీ డోపింగ్ ఏజెన్సీ ఆమెకు నోటీసులు పంపింది. 14 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నాడా వినేశ్‌ను కోరింది. అసలు ఏం జరిగిందంటే..?

ఈమధ్యే ముగిసిన పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్లో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైన విషయం తెలిసిందే. 100 కిలోల అదనపు బరువు కారణంగా ఆమె పసిడి పోరు నుంచి వైదొలగాల్సి వచ్చింది. అయితే.. సెప్టెంబర్‌లో నెలలో నాడా వినేశ్ శాంపిల్స్ తీసుకోవాలని భావించింది. కానీ, తమకు చెప్పిన ప్రాంతంలో వినేశ్ అక్కడ లేదని నాడా ఆరోపిస్తోంది. అందుకనే గురువారం నాడా ఆమెకు నోటీసులు పంపింది. 14 రోజుల లోపు వినేశ్ తమకు వివరణ ఇవ్వాలని నాడా ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది.

పారిస్ ఒలింపిక్స్‌లో 51 కిలోల విభాగంలో పోటీ పడిన వినేశ్ అనూహ్యంగా పతకం చేజార్చుకుంది. తొలి పోరులోనే జపాన్ రెజ్లర్‌కు షాకిచ్చిన వినేశ్ అలవోకగా ఫైనల్ చేరింది. కానీ, ఊహించని విధంగా 100 కిలోల అదనపు బరువు ఆమె పతకం ఆశల్ని కూల్చేసింది. దాంతో, క్రీడా కోర్టులో ఆమె తనకు జరిగిన అన్యాయాన్ని సవాల్ చేసింది. అక్కడా కూడా ఆమెకు న్యాయం దక్కలేదు. దాంతో, పుట్టెడు బాధలో మునిగిపోయిన వినేశ్ లండన్‌లో ఉండగానే రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికింది. ఆ తర్వాత స్వదేశం వచ్చిన ఆమెకు విమానాశ్రయంలో, సొంతగ్రామంలో జనం హారతి పట్టారు. వినేశ్‌ను ఓ యోధురాలిగా గుర్తిస్తూ ఆమెకు గోల్డ్ మెడల్ అందజేశారు కూడా. ఇక.. వీధి పోరాటాల ద్వారా రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను ఎదుర్కోలేమని గ్రహించిన ఆమె రాజకీయాలే అస్త్రమని నిర్ణయించుకుంది. అందుకనే కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగానే భూషణ్‌కు దడ పుట్టించేందుకు వినేశ్ పావులు కదుపుతోంది.

## ఒలింపిక్స్ పిస్టల్ ధర రూ.కోటి..?

క్రీడా సంచలనం మను బాకర్ పేరు ప్రస్తుతం మార్మోగిపోతోంది. ఈ స్టార్ షూటర్ ఇటీవలే జరిగిన పారిస్ ఒలింపిక్స్ 2024లో రెండు కాంస్య పతకాలతో మెరిసి చరిత్ర పుస్తకాల్లో తన పేరును లిఖించుకుంది. ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గానూ రికార్డు సృష్టించింది. ఇక అప్పటి నుంచి ఆమె క్రేజ్ పెరిగింది. సోషల్ మీడియాలో చర్చంతా ఆమె గురించే. ఆమె బ్రాండ్ వ్యాల్యూ కూడా ఒక్కసారిగా పెరిగిపోయింది. అదే సమయంలో ఆమెపై నెగెటివ్ కామెంట్స్, రూమర్స్ పెరిగిపోయాయి. భారత గోల్డెన్ బాయ్, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాతో మను ప్రేమలో ఉందంటూ గతంలో తెగ రూమర్స్ వచ్చాయి.

# వేధించడమే ఆ ఎస్ఐ నైజాం

- వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదుల వెల్లువ
- ఐజి ఎస్పీకి చరవాణిలో ఫిర్యాదు
- ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు చేయనున్న బాధితులు




**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబరు 26 (జనం సాక్షి):** అమాయకులను వేధించడం ఆ ఎస్ఐకి నైజంగా మారింది. ఫిర్యాదు దారునికి న్యాయం చేయడం పోయి వేధించడం బెదిరించడం వంటి చర్యలకు పాల్పడడం దినచర్య అయింది. ఈ విషయమై తమ గోడును వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ముందు వెళ్లబోసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి భుచన్ పల్లి గ్రామానికి చెందిన అయిదుగురు వ్యక్తులకు పై మర్పల్లి ఎస్సై సురేష్ అకారణంగా వేధింపులకు పాల్పడి కొట్టారని బి ఆర్ ఎస్ యువజన సంఘం నాయకులు మధు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు ఈ విషయమే తాము ప్రశ్నిస్తే ఎస్సై బెదిరిస్తున్నారని వివరించారు. దార్గుల పల్లి మాజీ సర్పంచ్ మల్లయ్య తమకు జరిగిన విషయమై ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ ముందు మాజీ సర్పంచ్ ని కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు బెదిరిస్తే పరోక్షంగా ఎస్సై వారికి మద్దతు ఇచ్చాడని తమ ఫిర్యాదును పరిగణలోకి తీసుకోలేదని తెలియజేశారు. కొంషేట్ పల్లి గ్రామానికి చెందిన కాశయ్య అనే వ్యక్తిపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నిస్తే ఆధారాలని ఎస్ఐ ముందు పెట్టి సిసి ఫుటేజీలు అందజేసిన తమ ఫిర్యాదు తీసుకోలేదని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయక్ గౌడ్ అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమను ఎస్సై బూతులు తిడుతూ బెదిరించారని ఆరోపించారు. మొగిలి గుండ్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకుని పై ఇంట్లోకి చొరబడి ఇతరులు దాడి చేస్తే వారు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని అసలు ఫిర్యాదు తీసుకోలేదని ఆరోపించారు. పట్లూరు గ్రామానికి చెందిన గజ్జల శంకర్ టిప్పర్లో గులకరాళ్లు తీసుకొని ఇతర చోట ఖాళీ చేస్తే టిప్పర్ పై ఫైన్ వేశారని ఎస్సై వేధింపులు తట్టుకోలేక ఒక జెసిపిని మూడు టిప్పర్లను అమ్ముకున్నట్లు ఆయన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు చేశారు తన పొలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోలేదని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని నిలదీస్తే తమ కుటుంబ సభ్యులను బైండ్ ఓవర్ చేశారని తెలియజేశారు ఇలా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కొందరు నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు ఈ విషయమై ఎస్సై పై ఎస్సీ ఎస్టీ. మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఐజి ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని అన్నారు. గ్రామాల వారీగా వివరాలు సేకరించి ఫిర్యాదు తయారు చేయాలని బాధితులతో రావాలని మాజీ మంత్రి సబితా రెడ్డి వారికి సూచించారు.

# తెగులు నివారణకు సూచనలు : శాస్త్రవేత్త యమున



**దోమ సెప్టెంబర్ 26(జనం సాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, తాండూర్ కో-ఆర్డినేటర్ టి. లక్ష్మణ్ గారు, శాస్త్రవేత్త సి. యమున మరియు వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సంయు క్తంగా పరిగి, దోమ మండలాలలో వివిధ పంటలలో క్షేత్ర సందర్శనలు చేపట్టడం జరిగింది. సందర్శించిన పత్తి పంటలో వడలు తెగులును గమనించి, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. పత్తి పంటలో నీరు నిల్వ ఉండే పొలాల్లో వడలు తెగులును గమనించవచ్చని, వ్యాధి సోకిన మొక్కల ఆకులు వాడిపోవడం, మొక్కలు ఎండిపోవడం మరియు మొక్కల యొక్క ఆకుల రంగు మారడం దీని లక్షణాలు అని రైతులకు తెలియజేశారు. లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బన్డాసిమ్ మిశ్రమాన్ని మొక్క మొదల వద్ద చుట్టూ నేలంతా తడిచే విధంగా పోయడం వలన వడలు తెగులను నివారించుకోవచ్చు అని తెలియజేశారు. వర్షపాతం తగ్గిన అనంతరం పొలంలో నీరు నిలువ ఉండకుండా మరుగు నీటిని తొలగించి, ఆ తర్వాత 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు సూచించారు. అదే విధంగా కందిలో ఎండు తెగులు అధికంగా గమనించడం జరిగింది . ప్రారంభ దశలోనే కొన్ని మొక్కలలో ఆకులు పసుపు రంగులోకి మారడం వాలిపోవడం దీని లక్షణాలు అని రైతులకు తెలియజేశారు. పగలు అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు లక్షణాలు అధికంగా కనబడతాయి అని వివరించారు. దీనిని నియంత్రించడానికి ట్రైకోడెర్మా విరిడే లేదా మెటలాక్సిల్ తో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎత్తు మడులను చేసుకోవడం ద్వారా ఈ తెగులును నివారించుకోవచ్చని తెలియజేశారు. ఈ అధిక వర్షాల కారణంగా ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఉధృతి అధికంగా ఉండే అవకాశం ఉంటుందని, కనుక నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం వలన తాత్కాలికంగా నిలిపివేయవచ్చన్నారు. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి రాగి ధాతు శిలీంధ్రనాశిని అనగా కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రా.ం స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైర్లలో పిచికారి చేయాలన్నారు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి, ఏ.డి.ఏ లక్ష్మీ కుమారి , పరిగి మండల వ్యవసాయ అధికారి రజిత, దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు విజయలక్ష్మి, బాబ్యానాయక్, శ్రవణ్ కుమార్ మరియు రైతులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# అక్టోబర్ 3 నుంచి ఓపెన్ ఇంటర్ ఎస్ఎస్‌సి పరీక్షలు

## పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** అక్టోబర్ నెల 3 వ తేది నుండి 9 తేది వరకు జిల్లా లో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అధికారులకు ఆదేశించారు.

గురువారము అదనపు కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి జడ్ పి ఎచ్ ఎస్ బాలుర స్కూల్ వికారాబాద్ సెంటర్ నందు 166 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి జడ్ పి ఎచ్ ఎస్ బాలికల స్కూల్ వికారాబాద్ సెంటర్ నందు 150 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు ,విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని , పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య ,వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ రేణుక దేవి, సంజీవ్ రెడ్డి ఎస్ఇ ఎలక్ట్రిసిటీ , ఆర్‌టిసి మేనేజర్ అరుణ, అబ్దుల్ అఫీజ్ ఎస్ఇ ,పద్మా రావు,రామ్ రెడ్డి, నాగ మల్లేశ్వర్ రావు, అధికారులు పాల్గొన్నారు



# వైద్యుల నిర్లక్ష్యం ఎంబిబిఎస్ విద్యార్థి మృతి

## అపెండెక్స్ నొప్పితో ఆసుపత్రిలో చేరితే గుండె సంభదిత నరం కోత

**కూకట్ పల్లి, సెప్టెంబర్26(జనంసాక్షి):** హెూలిస్టిక్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యానికి ఎంబిబిఎస్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరల్లోకి వెళితే కర్నూలు జిల్లా కు చెందిన రవీంద్ర చౌదరి (52) 9వ ఫెస్ లో నివాసం ఉంటూ వృత్తి రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారి తన కుమారుడు వరుణ్ తేజ్ చౌదరి(22) ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం కడుపు నోప్పోతో ఆసుపత్రికి రాగ అడ్మిట్ చేసుకొని సర్జరీ చేయాలని లక్ష రూపాయలు కట్టించుకొని బుధవారం ఆపరేషన్ మొదలు పెట్టి ఆపెండెక్స్ ఆపరేషన్ బదులు గుండె కి సంభదిత నరం కోసి తమ కొడుకుని చంపే శారు అని మృతుని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. హస్పిటల్ ముందు మృతుని బంధువులు ఆందోళనలు చేపట్టగా విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26( జనం సాక్షి ) :

చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు )సుదీర్ గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ (ఏ సి ఎల్ బి) సుదీర్, బిసి సంక్షేమ అధికారి ఉపేందర్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, సివిల్ సప్లయ్ అధికారి మోహన్ బాబు, ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్, కల్లెక్ట్రేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు కరీంనగర్ ముస్లిం జేపీసీ నేతల వినతి





**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** : గడిచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చి అమలు కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ ముస్లిం జేఏసీ అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ శివారులోని చింతకుంట వద్ద అసంపూర్తిగా ఉన్న మైనారిటీ కమ్యూనిటీ హాల్కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని, కరీంనగర్ లో మైనారిటీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని, వక్ఫ బోర్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మదీనా కాంప్లెక్స్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాంప్లెక్స్ ను ఆధునికరించాలని, ఉర్దూ మీడియం స్కూళ్లలో విద్యా వాలంటీర్లను నియమించాలని, ప్రస్తుత డీఎస్సీ లో ఉర్దూ మీడియం లో ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసి అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కరీంనగర్ ముస్లిం జేపీసీ నేతల వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ మూడు విభాగాలను కలిపి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, చేయాల్సిన పనులు, పెండింగ్లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి గల మార్గాలను అన్వేషించి అనంతరం ఈ మూడు విభాగాల రాష్ట్రస్థాయి చైర్మన్లను కరీంనగర్కు రప్పించి వారి ఎదుట ఈ సమస్యలన్నింటినీ ప్రస్తావించి పరిష్కారం చేసేందుకు తానే స్వయంగా తాను హాజరై, సమావేశంలోనే అప్పటికప్పుడే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి ప్రభాకర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తో ఫోన్లో మాట్లాడారు కరీంనగర్ మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి వాటి పరిష్కారానికి మార్గం చూపుదామని కోరారు. అనంతరం మంత్రి సూచనల మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయం చైర్మన్ అజమతుల్లా హుస్సేనీ తో కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలు భేటీ అయ్యారు. వాక్స్ బోర్డు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వక్ఫ్ ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు కరీంనగర్ నుంచి మొదలు పెడతామని, ఈ మూడు రోజుల్లో కరీంనగర్ జిల్లాలోని సమస్యలన్నింటిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలోని యావత్తు ఉద్యోగులు కరీంనగర్లో క్యాంపు ఏర్పాటు చేసి అప్పటికప్పుడే సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, మజర్ మొహియుద్దీన్ సాజిద్, ఫసియుద్దీన్ నవాబ్, జమిలోద్దీన్, సమద్ నవాబ్, ఎండి తాజుద్దీన్, అబ్బాస్ సమీ, ఎస్ఏ మొహసీన్, సదర్ ఖాజీ మంఖబత్ ఖాన్, హాఫిజ్ జియఉల్లాహ్ ఖాన్, ఎంఎ ఖాలీద్, జమీల్, జుబేర్ అహ్మద్, వసీముద్దీన్, షోయబ్ లతీఫీ, లయిక్ ఖాద్రి, నిహల్, అహ్మద్ అలీ, ఖాజాఖాన్, ఎంఎ మతిన్, చాన్, జాఫర్, సాధక్ అలీ తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యోగ కల్పనతోనే దేశాభివృద్ధి

**సామాజిక వేత్త, డాక్టర్ బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.బి.నరేందర్ రావు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** : శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ , సోషల్ సైన్సస్ సెమినార్ హాల్ లో గురువారం రోజు ప్రముఖ సామాజిక వేత్త , డాక్టర్ బి ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.నరేందర్ రావు పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ రకాల పుస్తకాలను విశ్వావిద్యాలయ గ్రంథాలయానికి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి ఎన్ రావు మాట్లాడుతూ...భారతదేశం అత్యంత ఎక్కువ మానవ వనరులు కలిగిన దేశమని, మిగితా దేశాలతో పోలిస్తే చదువుకున్న యువత భారతదేశంలోనే ఎక్కువ ఉన్నారని వారికి అవసరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే భారతదేశం ఆర్థిక వ్యవస్థ అమెరికాని మించి పోతుందని తెలిపారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని వారి గమ్యాన్ని చేరుకోవ టానికి ప్రణాళికలు వేసుకోవాలని సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుకొని వివిధ రంగాలలో రాణించా లని అందుకు అవసరమైన పోటీపరీక్షల పుస్తకాలను డాక్టర్ ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తు న్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విశ్వావిద్యాలయ ఉపకులపతి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... పుస్తకాలకు మించిన సంపద ఎంలేదని వాటిని మనలో ఒక భాగంగా చేసుకొని చదవాలని ఆర్థిక సమస్యలను అడ్డుగా చేసుకోకుండా అవసరమైన పుస్తకాలను గృంథాలయం నుండి పొంది అభ్యసించి మంచి ఉద్యోగాలను పొందాలని తెలిపారు. సమాజంలో ప్రస్తుతం డిమాండ్ లో ఉన్న కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని వాటిని ఉపయోగించి మంచి ఉద్యోగ ఉపాది అవకాశలను పొందాలని, మనం ఎంచుకున్న రంగాలలో మనకు అవకాశాలు లేకున్నా అవకాశలు ఉన్న రంగాలలో మనం రాణించేలా మన అభ్యాసన ఉండాలని కస్టపడి చదివితేనే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని ఈ సందర్భంగా తెలిపారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించి ఇప్పుడు విద్యారంగంలో తమ సేవలను అందిస్తూ.. విద్యార్థులకు అండగా ఉంటూ పోటీ పరీక్షల పుస్తకా లను అందించిన డాక్టర్ బి ఎన్ రావు ను ఉపకులపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వావిద్యాలయ రిజిస్ట్రార్ వరప్రసాద్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెం ట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాఫర్ జరి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి, సోషల్ సైన్సస్ డీన్ డాక్టర్ సుజాత, కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే

# కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్
- బీమదేవరపల్లి మండలం కొత్తపల్లి వద్ద సిపిఐ రాస్తారోకో



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26(జనం సాక్షి)** : నాసిరకం పనులు చేపడుతున్న ఎల్కతుర్తి– సిద్దిపేట హైవే నిర్మాణ కాంట్రాక్టర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం బీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల సిపిఐ నాయకులతో కలిసి హైవే నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం బీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిపై సిపిఐ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్కతుర్తి – సిద్దిపేట హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరకం కంకర, ఇతర సామాగ్రి వినియోగిస్తూ నాణ్యతను పాటించడం లేదని, తద్వారా రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే ధ్వంసం అవుతున్నదన్నారు. కాంట్రాక్టు పనులు దక్కించుకుని నెలలు గడుస్తున్నా పనులు సకాలంలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యము వహిస్తున్నాడని, తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు పై కంకర తేలి, దుమ్ము, దూళీతో సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ హైవే పై ఓవర్ లోడ్ వాహనాలు నియాంత్రిచాలని, రోడ్డు సకాలంలో పూర్తి కాకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నాసిరకం పనులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ ను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఊటుకూరి రాములు,కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిరబోయిన కరుణాకర్, మోతె లింగారెడ్డి, మునిగాల బిక్షపతి, మంచాల రమాదేవి, కె. వెంకటరమణ, కొట్టెపాక రవి,శంకర్ నాయక్, మంచాల తిరుపతి, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, మార్పు కృష్ణారెడ్డి, నిమ్మల మనోహర్,బత్తిని సదానందం, రావుల తిరుపతి, టేకుమట్ల కుమారస్వామి, శనిగరం రాజ్ కుమార్, పంతనం స్వామి, మార్పు సంజీవరెడ్డి, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### హూవర్ డ్యామ్ జలవిద్యుత్ స్ఫూర్తితో

# రాష్ట్రంలో మెరుగైన పద్ధతులు, రక్షణ చర్యలు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యాఖ్య

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల సరిహద్దులో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ఎంతో ఆదర్శవంతమైందని, ఇక్కడి నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో ఉన్న ఆయన బుధవారం నాడు రాష్ట్ర ప్రతినిధి బృందంలో గల ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులతో కలిసి హూవర్ డ్యామ్ ను సందర్శించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు వారికి ప్రాజెక్టు వివరాలను స్వయంగా వివరించారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో 1931–36 మధ్య నిర్మించిన ఈ ఆర్క్ గ్రావిటీ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతమని, ఇక్కడ గల 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచినీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందని వారు వివరించారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పడిందని, పూర్తి నీటి నిలువ సామర్థ్యం ఉన్నప్పుడు 185 కిలోమీటర్ల పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. ఏటా సుమారు 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న జల విద్యుత్తు ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, అడుగడుగునా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు, ఇంకా ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో గల జల విద్యుత్తు ప్రాజెక్టుల సమాచారంతో బేరీజు వేస్తూ హూవర్ డ్యామ్ జలవిద్యుత్తు ఉత్పాదకతను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుదలకు, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర అధికారులను కోరారు. ఈ సందర్భంగా 1931 నుండి 35 మధ్య జరిగిన డ్యామ్ నిర్మాణ దృశ్యాలను, ఫోటోలను డ్యామ్ అధికారులు ప్రదర్శించారు.

**వర్చువల్ రియాలిటీ సాయంతో బొగ్గు ఉత్పత్తి ఒక అద్భుతం : భట్టి విక్రమార్క మల్లు**

మైనెక్స్–2024 అంతర్జాతీయ ప్రదర్శనలో బుధవారం నాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రతినిధి బృందంతో కలిసి వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్ ను సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని స్వయంగా పరిశీలించారు. ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నందు వల్ల యంత్రాలను నడిపే ఆపరేటర్లు దీనితో మెరుగైన శిక్షణ పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ వర్చువల్ రియాలిటీతో గని యొక్క పని ప్రదేశానికి యంత్రాన్ని పంపించి అక్కడి పరిస్థితులను వెలుపల నుండే అంచనా వేస్తూ బొగ్గును త్రవ్వొచ్చని, ఇది అత్యాధునిక మైనింగ్ పద్ధతిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. భట్టి విక్రమార్క మల్లు స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతను హెడ్ గేర్ ధరించి పరిశీలించారు. ఈ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతం అని, ఈ ఆధునిక సాంకేతికత వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ తరహా సాంకేతికతను ప్రస్తుత గనుల్లో మరియు భవిష్యత్తు గనుల్లో ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని బృందంలో ఉన్న సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. ఈ ప్రదర్శనలో ఇంకా రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్26 (జనంసాక్షి)** : నిర్మల్ జిల్లాలో సంచలనం సృష్టించిన బిట్ కాయిన్/ క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఇద్దరు ఉపాధ్యాయు లను సస్పెండ్ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బిట్ కాయిన్/క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో ప్రమేయం ఉండి, బుధవారం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించిన ఇద్దరు ఉపాధ్యాయులు దాసరి రమేష్ , ఎస్జీటీ, ఎంపీపీఎస్ కన్నాపూర్, కడెం మండలం, కీరం వెంకటేష్ గౌడ్, ఎస్జిటి, ఎంపీపీఎస్ దౌజి నాయక్ తండా, కుబీర్ మండలం నకు చెందిన ఉపాధ్యాయులిద్దరినీ, పోలీసు వారి రిమాండ్ నివేదిక ఆధారంగా సస్పెండ్ చేశామని ఆయన తెలిపారు. ఉపాధ్యా యులు ఎవరు కూడా ఇలాంటి వ్యవహారాల జోలికి వెళ్లరాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పాఠ్యాంశాల్లో చాకలి ఐలమ్మ చరిత్ర

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** : చాకలి ఐలమ్మ చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపీ లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాకలి బండా నే స్ఫూర్తి గా చేసుకొని నిజాం కి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిందని తెలిపారు. నిజాం తొత్తులను గ్రామాల నుండి పారద్రోలిందన్నారు. బీజేపీ ఉద్యమం వల్లనే నిజాం వ్యతిరేకంగా పోరాడిన యోధుల ను అన్ని పార్టీ లు, వర్గాలు స్మరించుకుంటున్నాయి. వారికి గౌరవం తగ్గిందన్నారు. మహిళ విశ్వవిద్యాలయానికి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం స్వాగతిస్తున్నానని తెలిపారు. ఎందుకు విమోచన దినం జరపరని రేవంత్ రెడ్డి నీ ప్రశ్నిస్తున్నామన్నారు. రజాకార్ల వారసుల పార్టీ మజ్లిస్ కు ప్రభుత్వాలు తలొగ్గాయన్నారు. చాకలి ఐలమ్మ పై గౌరవం ఉంటే 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ లకి రిజర్వేషన్ లు కల్పించాలన్నారు. రేవంత్ రెడ్డి కి మనసు రావడం లేదన్నారు. కుల గణనతో దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చాకలి ఐలమ్మ చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. చాకలి కులాన్ని ఎస్సీ లలో చేర్చాలనే డిమాండ్ ఉందని తెలిపారు. కుల గణన పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ లు ఎత్తి వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు? దీని పై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

# పట్టణ సమీప గ్రామాల నివేదిక అందించాలి

- మ్యాపుల తయారీ, ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**: అర్బన్ డెవలపమెంట్ అధారిటీ సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలోమీటర్ల విస్తీర్ణంలో గల గ్రామాల సమగ్ర నివేదికను మూడు రోజులలో అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో భూపాలపల్లి పరిధిలోని సమీప గ్రామాల నివేదికల రూపకల్పనపై రెవెన్యూ, మున్సిపల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ సమగ్రాభివృద్ధిలో భాగంగా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలో మీటర్ల దూరం వరకు ఉన్న గ్రామాలతో కూడిన మ్యాపును తయారు చేసి సమగ్ర నివేదికను అందజేయాలని కోరారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుంది కాబట్టి, అధికారులు మూడు రోజులలో పూర్తి స్థాయి నివేదికలు తయారు చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఆర్డీవో మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, టిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# మేయర్ బీపీ చెక్ చేసిన కమిషనర్

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** : వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ సుధా రాణి బిపి చెక్ చేసిన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.. ఈ దృశ్యం ఓ వైద్య శిబిరం వద్ద చోటు చేసుకుంది. స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులకు ముఖ్య ఆరోగ్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ తానాజీ, మున్సిపల్ అధికారులు, ప్రతిమ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370